RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 28.02.2024 | సంపుటి : 10 సంచిక : 229 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం

అమల్లోకి వచ్చిన గృహజ్యోతి, సిలిండర్ పథకాలు

సచివాలయంలో లాంఛనంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సోనియా మాట ఇస్తే శిలాశాసనమన్న సీఎం

హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి): కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు మరో గ్యారెంటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మాటిస్తే కాంగ్రెస్ వెనకడుగు వేయబోదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక సోనియాగాంధీ మాటిస్తే అది శిలాశాసనమని చెప్పారు. సెక్రటేరియట్‌లో 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఇచ్చిన మాట ప్రకారం హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. పేదల ఇండ్లలో వెలుగులు నింపుతున్నా మన్నారు. చేవెళ్లలో లక్షమంది మహిళల ముందు రెండు గ్యారంటీలను

మిగతా 2లో..

దమ్ముంటే ఒక్క ఎంపీ సీటు గెలిచి చూపించాలి

కేటీఆర్‌కు రేవంత్ సవాల్ • రేవంత్ అంటే అల్లాటప్పా అనుకోవద్దు

కార్యకర్తల త్యాగాలను మరవను • ప్రభుత్వ ఏర్పాటులో ఎందరో కార్యకర్తల శ్రమ, రక్తం ఉంది

- వాళ్లను గెలిపించేవరకు నా బాధ్యత తీరదు
- అసెంబ్లీ ఎన్నికల ఊపు కాంగ్రెస్ శ్రేణుల్లో ఏమాత్రం తగ్గలేదు
- అదే ఉత్సాహాన్ని లోక్‌సభ ఎన్నికల్లోనూ చూపించాలి
- చేవెళ్లలో జన జాతరబహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్/చేవెళ్ల/మొయినాబాద్ (జనంసాక్షి): వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భారాస కనీసం ఒక్క ఎంపీ సీటైనా గెలిచి చూపించాలని కేటీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల విసిరారు. తాను అల్లాటప్పా వ్యక్తిని కానని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నాటి ఊపు కాంగ్రెస్ శ్రేణుల్లో ఏమాత్రం తగ్గలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఉత్సాహాన్ని లోక్‌సభ ఎన్నికల్లోనూ చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో అణచివేతకు గురికాని వర్గం ఒక్కటీ లేదన్న రేవంత్, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ఎందరో కార్యకర్తల శ్రమ, రక్తం ఉందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ శ్రేణుల త్యాగాన్ని ఎప్పటికీ మరిచిపోనని, వాళ్ల రుణం తీర్చుకుం టామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన జాతర బహిరంగ సభ లో సీఎం రేవంత్ సహా, మంత్రులు ప్రసంగిం చా రు.కే సీఆర్ తన కుటుంబీకుల

మిగతా 2లో..

> నేను అల్లాటప్పా వ్యక్తిని కాను.. ఈ విషయం కేటీఆర్ గ్రహించాలి అసెంబ్లీ ఎన్నికల నాటి ఊపు కాంగ్రెస్ శ్రేణుల్లో ఏమాత్రం తగ్గలేదు. అదే ఉత్సాహం లోక్‌సభ ఎన్నికల్లోనూ చూపించాలి. గత ప్రభుత్వంలో అణచివేతకు గురికాని వర్గం ఒక్కటీ లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో ఎందరో కార్యకర్తల శ్రమ, రక్తం ఉంది. కాంగ్రెస్ శ్రేణుల త్యాగాన్ని ఎప్పటికీ మరిచిపోరు. వాళ్ల రుణం తీర్చుకుంటాను
>
> – చేవెళ్లలో జన జాతరబహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

- దావోస్ పర్యటనతో రూ.40వేల కోట్ల పెట్టబడులు
- ఫార్మా కంపెనీలకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండ
- బయో ఏషియా సదస్సు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హెచ్ఐసీసీలో బయో ఆసియా -2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దావోస్ వేదికగా 40 వేల కోట్ల పెట్టుబడులు తెలంగాణకు తీసుకొచ్చామన్నారు. జినోమ్ వ్యాలీ ఫేజ్-2ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మీ కలలను సాకారం చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు.

మిగతా 2లో..

తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు

నిమిషం నిబంధన ఖచ్చితంగా అమలు • సెంటర్ల వద్ద 144 సెక్షన్

హైదరాబాద్(జనంసాక్షి): నేటినుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల

మిగతా 10లో..

రాష్ట్రంలో భానుడి భగభగలు

క్రమంగా పెరగనున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో బుధవారం నుంచి క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపింది.

మిగతా 2లో..

లోక్‌సభ ఎన్నికల వేళ..

భారాస చలో మేడిగడ్డ

మార్చి 1న నిర్వహణకు బీఆర్ఎస్ పిలుపు

మీరొస్తానంటే మేమొద్దంటామా! • కాంగ్రెస్ నేతలకు సైతం కేటీఆర్ పిలుపు

కాళేశ్వరంపై రేవంత్ కుట్రలు బహిర్గతం చేస్తాం • కాళేశ్వరం కొట్టుకుపోవాలన్నదే కాంగ్రెస్ నేతల ప్లాన్

మరమ్మత్తులు చేయాల్సింది పోయి విమర్శలతో కాలయాపన • మీడియా సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చే కుట్ర చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమపై తప్పులు తోసే ప్రయత్నంలో భాగంగా కాళేశ్వరాన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నాలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కాళేశ్వరంలో నిజానిజాలను తెలియచేసేందుకు మార్చి1న 'ఛలో మేడిగడ్డ'కు కెటిఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు మాజీమంత్రులతో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 3 బ్యారేజీలు కొట్టుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డకు తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక ప్రాజెక్టులకు ఇలాంటి దుస్థితి వచ్చిందని కొన్ని రుజువులు చూపారు. కాళేశ్వరం ప్రాజెక్టుల వల్లే పాతాళ గంగ పైకి వచ్చిందని.. భూగర్భజలమట్టం పెరిగిందని అన్నారు. తెలంగాణలో ఎత్తిపోతలకు తప్ప మరోమార్గం లేదని అన్నారు. ఇందుకోసం ఎంతడబ్బయినా ఖర్చుచేసి నీరు వాడుకో వాల్సిందే అన్నారు. ప్రజల అవసరాల ముందు డబ్బు ఖర్చు లెక్క కాదన్నారు. అయితే ఈ వాస్తవాలను వక్రీకరించి కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డా. తెలంగాణకు నీరు కావాలంటే ఎత్తి పోయాల్సిందేనని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్ర భౌగోళిక పరిస్థితి అలా ఉందని, మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఇంజినీర్స్ చెప్పారు కాబట్టే ఎత్తి పోతలకు డిజైన్ చేశామని వివరించారు.

మిగతా 2లో..

లోక్‌సభ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల జాబితా విడుదల

గోవా, దిల్లీ, గుజరాత్, హరియాణా నుంచి ప్రకటన

దిల్లీలోని నాలుగుచోట్ల ఆప్.. మూడింట కాంగ్రెస్ పోటీ

దిల్లీ(జనంసాక్షి): దేశ రాజధాని దిల్లీ హరియాణా నుంచి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ మంగళవారం విడుదల చేసింది. పార్టీ జాతీయ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం అనంతరం ఐదుగురి పేర్లను పార్టీ ప్రకటించింది. గోవా, దిల్లీ,

మిగతా 2లో..

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

నలుగురు మావోయిస్టుల మృతి

రాయ్‌పూర్(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి తుపాకుల మోత మోగింది. బీజాపూర్ జిల్లాలో జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు హతమయ్యారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దళాలకు,

మిగతా 2లో..

బండి రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నాడు

ఆయన వైఖరిపై బీజేపీ హైకమాండ్ ఆలోచించాలి : మంత్రి పొన్నం

హైదరాబాద్(జనంసాక్షి): అయోధ్య రాముడిపై బీజేపీ ఎంపీ బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అయోధ్య రాముడి విషయంపై కాంగ్రెస్ నేతలపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని బండి స్పష్టం చేయగా, దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా స్పందిస్తూ బీజేపీ ఎంపీపై విరుచుకుపడ్డారు. బండి సంజయ్ రాజకీయ డ్రామాకు తెర లేపారని మండిపడ్డారు. 5 సంవత్సరాల పదవి కాలంలో బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు ఏం చేశారని తాను ప్రశ్నించానని, శ్రీరాముని పేరు మీద ఓట్ల అడగటం కాదు, నిజంగా నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా డ్రామాలు చేస్తూ యాత్రను కొనసాగిస్తున్నాడని విమర్శించారు. అతని యాత్రకు ప్రచారం రావాలని అడ్డుకున్నట్టు కొత్త డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. యాత్రలు అడ్డుకోవడం లేదని, ప్రజాస్వామ్యంలో యాత్ర చేసే హక్కు అందరికీ ఉందని తెలిపారు."రాముడి పుట్టుక, అక్షింతల గురించి మాట్లాడి, నా తల్లి జన్మకు సంబంధించిన మాటలు బండి మాట్లాడుతున్నారు. రాముడి జన్మంపై నేను ఎన్నడూ మాట్లాడలేదు. నేను అనని మాటను నేను

మిగతా 10లో..

కౌంట్‌డౌన్ మనదే.. రాకెట్ మనదే

గగన్‌యాన్ యాత్ర వ్యోమగాముల పేర్లు ప్రకటించిన ప్రధాని మోదీ

తిరువనంతపురం(జనంసాక్షి): భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం ఎంపికైన వ్యోమగాముల పేర్లను ప్రధాని మోదీ ప్రకటించారు. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లనున్నారు. భారత నేల నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందంగా వీరు ఘనత దక్కించుకోను న్నారు. కేరళలోని తిరువనంతపురంలో జరి గిన కార్యక్రమంలో ప్రధాని వారిని పరిచ యం చేస్తూ.. స్టాండింగ్ ఒవేషన్‌తో సత్కరిం చారు. 'విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ నుంచి మరొక చరిత్రాత్మక ప్రయాణాన్ని వీక్షించనున్నాం. ఈ రోజు నలుగురు వ్యోమ గాములు భారత్‌కు పరిచయమయ్యారు. ఇవి నాలుగు పేర్లు కాదు. 140 కోట్ల మంది

మిగతా 2లో..

డ్రగ్స్ కేసులో డైరెక్టర్ క్రిష్..

రాడిసన్ వ్యవహారంలో తెరపైకి జాగర్లమూడి!

డ్రగ్స్ పార్టీలో ఆయన పాల్గొనడంపై ఇంకా నిర్ధారణ కాలేదు:మాదాపూర్ డీసీపీ

శేరిలింగంపల్లి(జనంసాక్షి): గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు

మిగతా 2లో..

పతంజలివి అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు

- ఇలాంటి ప్రకటనలు ఇవ్వొద్దంటూ యోగాగురు రాందేవ్ బాబా, పతంజలి ఎండీ బాలకృష్ణలకు సుప్రీం నోటీసులు
- పతంజలి ప్రకటనలపై ధర్మాసనం ఆగ్రహం

దిల్లీ(జనంసాక్షి): యోగా గురువు రామ్‌దేవ్ బాబాకు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థపై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేసింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టుకు ఇచ్చిన హామీని ఉల్లంఘించడంపై జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అమనుల్లాతో కూడిన ధర్మాసనం మండిపడింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలపాలంటూ రామ్‌దేవ్ బాబాకు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆచార్య బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది. ప్రకటనల విషయంలోనూ కొన్ని సూచనలు కూడా చేసింది. ఇతర వైద్య విధానాలపై ప్రభావం చూపేలా ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల్లో ఎలాంటి ప్రకటనలూ ఇవ్వొద్దని మరోసారి సూచించింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన

మిగతా 2లో..

JANAMSAKSHI DAILY

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28.02.2024

మార్చి 4న ఐవీఎఫ్ ఆధ్వర్యంలో ఉమెన్స్‌డే

కరపత్రం ఆవిష్కరించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త, పలువురు మహిళలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మహిళా విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల నాలుగో తేదీన జరిగే ఉమెన్స్ డే కరపత్రం ఆవిష్కరణ చేశారు. నాగోల్‌లోని ఉప్పల శ్రీనివాస్ నివాసంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవిఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలనే అంశంపై చర్చించారు. ఎన్నో గిఫ్ట్ ప్రైస్‌లు, లక్కిడ్రాలు పెట్టాలని నిర్ణయించారు. మంత్రి సీతక్క, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆహ్వానిస్తున్నట్టు, ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. నియామక పత్రాలు అందజేత ఐవీఎఫ్ వివిధ విభాగాల్లో ఐవిఎఫ్ డివిజన్స్‌లలో నూతనంగా ఎన్నికైన వారికి నియాకపత్రాలు అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలుగా జాహ్నవి, హైదరాబాద్ అధ్యక్షురాలుగా చంద్రకళ, కార్యదర్శిగా జ్యోతి, వనస్తలిపురం అధ్యక్షురాలుగా సవిత, సెక్రటరీగా భవాని, ఆర్కేపురం అధ్యక్షురాలుగా కె.అరుణ, కార్యదర్శిగా టి.గీత నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ పబ్బ చంద్రశేఖర్, మహిళా విభాగం జనరల్ సెక్రటరీ మంజుల, ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, నరేష్ గుప్తా, కటకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మూడు చోట్ల ఫార్మా విలేజెస్

హైదరాబాద్‌ను లైఫ్ సైన్సెస్‌కు రాజధానిగా మారుస్తామన్నారు. ఫార్మా ఉత్పత్తుల్లో 1/3 హైదరాబాద్ నుంచే వస్తున్నాయన్నారు. ఫార్మా రంగానికి హైదరాబాద్ ప్రపంచ వేదికగా ఉందని.. ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రేవంత్ తెలిపారు. ఫార్మా విలేజ్‌లకు రూపకల్పన చేశామన్నారు. కరోనా ఎన్నో ఇబ్బందులను సృష్టించిందన్నారు. ఆ సమయంలో హైదరాబాద్‌లో ఉత్పత్తి అయిన కరోనా టీకాలు ప్రపంచ వ్యాప్తంగా సరాఫరా అయ్యాయన్నారు. ఫార్మా రంగానికి చెందిన ప్రతిని ధులతో ఇటీవలే సమావేశమయ్యానన్నారు. ఎలాంటి సమయంలోనైనా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్న ఫార్మా రంగ ప్రతినిధులకు రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మక 21వ బయో ఆసియా సదస్సుకు హైదరాబాద్ వేదిక అయిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ఐ సీపీలో బయో ఆసియా-2024 సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు 40వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొత్త ప్రభుత్వంపై పెట్టుబ డిదారులకు ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. పారిశ్రామికవేతలకు ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకోస్తామని చెప్పారు. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తామన్నారు. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చేలా విధానం రూపొందిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్ర రాజధానిలో 21వ బయో ఆసియా - 2024 సదస్సు మంగళవారం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సదస్సులో పాల్గొన్నారు. జీవవైవిధ్య, సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులపై ఇందులో చర్చించనున్నారు. పరిశోధనలు చేస్తున్న అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, చేయూతపై నిర్ణయాలు తీసుకో నున్నారు.

దమ్ముంటే ఒక్క ఎంపీ సీటు గెలిచి చూపెట్టాలి

ఉద్యోగాల గురించి మాత్ర మే ఆలోచించారు. కేసీఆర్ తన కుమార్తె, కుమారుడు, అల్లుడు, బంధువుల పదవుల గురించే ఆలోచించారు. మేం అధికారంలోకి వచ్చిన 2నెల్లలోపే 25 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ వేసి భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తాం. తండ్రి పేరు చెప్పుకుని పదవుల్లో కూర్చున్న వ్యక్తిని కాదు నేను. దుర్మార్గులను, అవినీతిపరులను తొక్కుకుంటూ వచ్చిన వ్యక్తిని. తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. ఎంపీలను గెలిపించటంతోనే నా బాధ్యత తీరిపోదు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి న్యాయం చేస్తాం. కార్యకర్తలను సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా గెలిపించినప్పుడే నా బాధ్యత నెరవేరుతుంది అని అన్నారు. అంతకుముందు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణను కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. రాష్ట్ర ప్రజలపై కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు రాష్ట్రంలో కరెంట్ ఉందో లేదో ప్రజలు గమనించాలని పేర్కొన్నారు."గత ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి ఈ ప్రాంతానికి నీళ్లు రాకుండా చేసింది. తుమ్మిడిహట్టి వద్ద కట్టాల్సిన ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కట్టారు. నిపుణులు, ఇంజినీర్లు వద్దంటున్నా మేడిగడ్డ వద్ద కట్టారు. అద్భుతంగా కట్టామని కేసీఆర్ చెప్పిన ప్రాజెక్టులు ఇవాళ పగుళ్లు పట్టాయి. రూ.లక్ష కోట్ల నిధులు గోదావరిలో పోసి వృథా చేశారు. పాలమూరు ప్రాజెక్టు కడుతున్నామని చెప్పి ఆ జిల్లాకు ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు అని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాంగ్రెస్ వచ్చేది లేదు ఇచ్చేది లేదని వెటకారంగా మాట్లాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖజానాలో చిల్లిగవ్వ కూడా లేదని తెలిపారు. ఖాజానా ఖాళీ ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఆర్థిక క్రమశిక్షణతో పని చేస్తూ నిధులు సమకూర్చుకుని ప్రజలకు మేలు చేస్తున్నామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఈ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ మహిళల పట్ల సంస్కారహీనంగా మాట్లాడారని దుయ్యబట్టారు. ఒక మంత్రి తల్లి పట్ల బీజేపీ నేత సంస్కారహీనంగా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా మా ప్రణాళికలు సాగుతున్నాయని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టారని మండిపడ్డారు. పేదలు, మధ్య తరగతి వారికి మేలు జరిగేలా ఇవాళ మరో 2 పథకాలు ప్రారంభించామని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ గ్యారంటీలకు వారంటీ లేదని హేళన చేసినవాళ్లు అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. పదేళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై ధరల భారం మోపాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కో హామీ అమలు చేస్తుంటే బీఆర్ఎస్ భయపడుతోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతి పదవి మొదలుకుని మహిళలకు ఎన్నో కీలక పదవులు ఇచ్చింది. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ. గత ప్రభుత్వం మహిళల అభయ హస్తం డబ్బులను కూడా వాడుకున్నది. గతంలో కాంగ్రెస్ పార్టీ రూ.105కే 9 సరుకులు ఇచ్చింది. ఇప్పుడు కూడా పేదలపై ధరల. భారం పడొద్దని రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. పేదల ఇళ్లకు వెలుగులు పంచేలా రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అని అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడంలో తెలంగాణ కీలకపాత్ర పోషించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మరోవైపు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే గ్యారంటీలు అమలు చేశామని, ఇవాళ మరో రెండు పథకాలను ప్రారంభించామని చెప్పారు. ఈ పదేళ్లలో మోదీ సర్కార్ తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. విభజన హామీలు నెరవేర్చని బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతామనే వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు.

కౌంట్‌డౌన్ మనదే.. రాకెట్ మనదే

భారతీయుల ఆకాంక్షలను అంతరిక్షంలోకి తీసుకెళ్లే శక్తులు. 40 ఏళ్ల తర్వాత మరోసారి భారతీయుడు అంతరిక్షంలోకి వెళ్తున్నాడు. అయితే ఈసారి కౌంట్‌డౌన్ మనదే. రాకెట్ మనదే' అంటూ ప్రధాని వారిని కొనియాడారు. గతంలో రాకేశ్‌శర్మ భారత్ తరఫున అంతరిక్షంలోకి వెళ్లిన తొలి వ్యోమగామిగా రికార్డు సృష్టించారు. అయితే ఆయన రష్యా ప్రయోగ కేంద్రం నుంచి వెళ్లిన నౌకలో ఈ ఘనత అందుకున్నారు. ఇక, మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతున్న తరుణంలో.. గగన్‌యాన్ మన అంతరిక్ష రంగాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చనుందని ప్రధాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ రంగంలో భారత నారీ శక్తి కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. మహిళా శాస్త్రవేత్తలు లేకుండా చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్‌లను ఊహించుకోలేమని తెలిపారు. ఈ వ్యోమగాముల బృందం కొద్దికాలం రష్యాలో శిక్షణ పొందారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఎాఖీూ)తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ వారిని సుశిక్షితులను చేసింది. ప్రస్తుతం స్వదేశంలో ఇస్రో వారిని తీర్చిదిద్దుతోంది. 2025లో జరిగే ఈ యాత్ర కోసం వారు నిరీక్షిస్తున్నారని గతంలో ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. వారిని రోదసిలోకి పంపి, మూడు రోజుల తర్వాత భూమికి తీసుకు రావడం ఈ యాత్రలో కీలకాంశమని తెలిపారు. ఈ మిషన్ సాంతం వారు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా చూసేందుకు శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇచ్చారు. అలాగే సాంకేతిక విభాగాల్లోనూ పట్టు సాధించారు.

మరో రెండు గ్యారెంటీలకు శ్రీకారం

ప్రారంభించాలను కున్నాం కానీ ..మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక కోడ్ వల్ల చేవేళ్లలో ప్రారంభించలేక పోయామని సిఎం అన్నారు. అందుకే సెక్రటేరియట్ లో రెండు గ్యారంటీలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. పేదలకు గ్యాస్ సిలిండర్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ దేనన్నారు. ఆనాడు దీపం పథకం కింద మహిళలకు రూ. 400 లకే కాంగ్రెస్ గ్యాస్ సిలిండర్ ఇచ్చిందన్నారు. బీజేపీ వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 లకు పెరిగింది.. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని చెప్పారు. తాము ఇచ్చిన హామీలను నమ్మే ప్రజలు కాంగ్రెస్ కు ఓటేశారు..ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. సోనియా మాటిస్తే తెలంగాణలో తప్పకుండా చేస్తామన్నారు. ఆర్థికంగా నియంత్రణ పాటిస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. నూటికి నూరుశాతం గ్యారంటీలు అమలు చేస్తాం.. ఎవరెన్ని ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా నమ్మొద్దని సూచించారు. దేశంలో తెలంగాణ నమూనా తీసుకొస్తామని తెలిపారు. కట్టెల పొయ్యి నుంచి

మహిళలకు విముక్తి కల్పించాలని ఆనాటి యూపీఏ ప్రభుత్వం భావించి.. రూ.1,500కే దేశంలోని పేదలందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇచ్చింది. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను కేంద్రంలోని భాజపా రూ.1,200కి పెంచింది. పేదలకు గ్యాస్ సిలిండర్ భారం తగ్గించాలని రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతుంది' అని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. బడుగుబలహీన వర్గాల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయబోమన్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై బీఆర్ఎస్ రోజూ దష్ప్రచారం చేస్తోందన్నారు. 200 యూనిట్లు వాడే వారికి మార్చిలోపు జీరో కరెంట్ బిల్లు వస్తుందని చెప్పారు భట్టి. పథకాల అమలులో ఎలాంటి ఆంక్షలు విధించడం లేదన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. అర్హులు మిగిలి ఉంటే మండలాఫీసుల్లో అప్లై చేసుకోవాలి..ఇది నిరంతర పక్రియ అని భట్టి విక్రమార్క చెప్పారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. బడుగుబలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. దేశమంతా ఈ రెండు గ్యారంటీల కోసం ఎదురుచూస్తుందన్నారు. ఎన్ని ఇబ్బందులున్నా హామీల అమలులో వెనకడుగు వేయబోమని తెలిపారు. ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూనే హామీలు అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఈరోజు శుభపరిణామం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

పతాంజలివి అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు

న్యాయస్థానం గతేడాది నవంబర్‌లో పతంజలిని మందలించింది. వివిధ రకాల వ్యాధులను నయం చేస్తుందంటూ 'అసత్య', 'తప్పుదోవ' పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని సూచించింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఎలాంటి ఉల్లంఘనలూ జరగవంటూ అప్పట్లో సంస్థ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి పతంజలిపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది

నేటినుంచి భానుడి భగభగలు

మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని వెల్లడించింది.

బండి సంస్కారహీనుడు అబద్ధాలకోరు

ఆయన గ్రామాల్లోకి వస్తే తరిమికొట్టండి.. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పాద యాత్రలో భాగంగా సోమవారం రోజు కోహెడ మండలంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ వాళ్లు గ్రామీణ ఉపాధి హామీ పథకానికి డబ్బులు ఇచ్చారా, మరుగుదొడ్లు కట్టించారా, రేషన్ బియ్యం ఉచితంగా ఇచ్చారా, అని అవివేకిగా మాట్లాడిన బండి సంజయ్ కుమార్ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ అని తెలుసుకోకపోవడం సిగ్గుచేటని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆహార భద్రత పథకం అమలు చేయడంతో పాటు గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించి ఇస్తే వాటిని కొనసాగిస్తున్న నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏమి చేయలేదని మాట్లాడడం పట్ల బండి సంజయ్ అబద్దాల కోరు అని చెప్పడానికి నిదర్శనమన్నారు. పొన్నం ప్రభాకర్ ని, వారి తల్లి ని ఉద్దేశించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల తాను ఎంతటి సంస్కారహీనుడో అర్థమవుతుందన్నారు. అయోధ్య రామాలయం గురించి గానీ రాముడు అయోధ్యలో పుట్టిన విషయం గురించి గానీ పొన్నం ప్రభాకర్ లేదా ఇతర కాంగ్రెస్ నేతలు ఎవరు ఏనాడూ ప్రశ్నించలేదని అలాగే రామాలయ నిర్మాణం కోసం చందాలు ఇచ్చిన కాంగ్రెస్ నేతలు ఉన్నారన్న

వాస్తవాలను బండి సంజయ్ ఆ పార్టీ నేతలు తెలుసుకోవాలని యం.పి బండి సంజయ్ ప్రజలలో తన ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే అబద్దాలను అనవసరంగా పొన్నం ప్రభాకర్ కి ఆపాదించి తప్పు మీద తప్పు చేస్తున్నారని అన్నారు. కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం ఎన్నికల సమయంలో యువతను వారి యొక్క పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి చీకటి ఒప్పందం మేరకే కేసీఆర్ తో విభేదాలు ఉన్నట్లుగా ప్రజల ముందు నటించి దొంగ దీక్ష చేపట్టి హైడ్రామా చేసి అరెస్టు అయిన బండి సంజయ్ త్వరలోనే కెసిఆర్ ను అరెస్టు చేస్తామని కెసిఆర్ కు కరీంనగర్ జైల్లో గదులు సిద్ధం చేశానని ప్రకటించి జారుకున్నారని తప్ప ఏనాడు తాను ప్రజా సమస్యల గురించి కొట్లాడింది లేదని అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజలతో మమేకమై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొన్నటి బిఆర్ఎస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామీణ స్థాయి నుండి ప్రజా సమస్యలపై గొంతు ఎత్తి పోరాడి, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేసి నేడు సుస్థిరమైన పరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంటే ఎంపీ బండి సంజయ్ మాత్రం పార్లమెంటు ఎన్నికల ముందు ప్రజల ముందుకు వచ్చి చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక అసంబద్ధమైన సంస్కారహీనమైన మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడు, ఈ విధమైన బండి సంజయ్ వైఖరిని జిల్లా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి అభివృద్ధి నిరోధకుడు సంస్కారహీనుడు దివాలా కోరు బండి సంజయ్ గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

భారాస చలో మేడిగడ్డ

ఖర్చులు లాభాల లెక్కలు వేస్తే హాస్పిటల్స్, ఐఐటిలు కట్టోద్దని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. నీళ్లు రాకుండానే తెలంగాణ భూముల ధరలు పెరిగాయా? అని ప్రశ్నించారు. అసలు పనిని తాము చేశామని.. మిగిలిపోయిన కొసరు పని చేయకుండా తమను బద్నాం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించిన కేటీఆర్.. మార్చ్ 1వ తేదీన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆ రోజున ఉదయం 8 గంటలకు 200 మందితో మేడిగడ్డకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా ముఖ్య నేతలందరితో కలిసి దశల వారీగా కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శిస్తామని చెప్పారు. 'ఛలో మేడిగడ్డ' కార్యక్రమానికి కాంగ్రెస్ వాళ్లు వస్తానంటే వాళ్లను కూడా తీసుకెళ్తామన్నారు. అన్ని వాస్తవాలను ప్రజలకు వివరిస్తామని కేటీఆర్ తెలిపారు. దురదృష్టవశాత్తు రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని.. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు కేటీఆర్. బెంగాల్‌లో ఫరక్కా బ్యారేజ్ కూలిందని గుర్తు చేశారు. తెలంగాణలో కడెం ప్రాజెక్టు, సింగూరు, మూసి గేట్లు కొట్టుకుపోయాయని, గుండ్లవాగు ప్రాజెక్ట్ సైతం కొట్టుకు పోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గుజరాత్‌లో మచ్చు ప్రాజెక్ట్ కూలిపోతే 2వేల మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. మేడిగడ్డ బ్యారేజీలో మూడు పియర్స్ కుంగితే సరి చేయొచ్చనని కేటీఆర్ చెప్పారు. మేడిగడ్డలో కాపర్ డ్యామ్ కట్టి రీపేర్ చేయొచ్చన్నారు. మేడిగడ్డపై విచారణ చేయాలని.. బాధ్యులు పై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ పునరుద్ఘాటించారు. తమ మీద ఉన్న కోపాన్ని రైతులపై చూపొద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. చిన్న ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పొలిటికల్ మైలేజి పొందే ప్రయత్నాన్ని మానుకోవాలని హితవుచెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ పేరుతో ఇచ్చిన బిల్డప్ చాలు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ చురకలంటించారు. ముందు చేయాల్సిన పని చేయండని ప్రభుత్వ పెద్దలకు హితవుచెప్పారు. కాగ్ రిపోర్ట్ భగవద్గీత కురాన్, బైబిల్ కాదని గత కాంగ్రెస్ పాలకులే చెప్పారని పేర్కొన్నారు. చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రావడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవసరమైతే అనుమతి తీసుకుంటామని చెప్పారు. తెలంగాణ భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి.. దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని

చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తా మని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి.. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తా మన్నారు. అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే.. అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ అని తెలిపార

బీడీ కార్మికుల ఉపాధి భద్రత కోసం పోరాడుదాం

● ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్

ఖైంసా, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా,బీడీ కార్మికుల ఉపాధి భద్రత కోసం, ప్రత్యామ్నాయ ఉపాధి కోసం ఉద్యమించాలని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ కార్మికులకు పిలుపును ఇచ్చారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ సంవత్సర ముగింపు సభ ఖైంసా పట్టణంలో కె.ఎస్ గార్డెన్ లో రాష్ట్ర అధ్యక్షులు సిఎస్ భూమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీడీ పరిశ్రమను దెబ్బతీయడానికి అనేక కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కోప్టా చట్టం పేరుతో బీడీ పరిశ్రమను దెబ్బతీస్తోందని, ఆయన అన్నారు. బీడీ కార్మికులకు ప్రత్యమ్నయ ఉపాధిని చూపించాలని లేనిచో కార్మికుల కోపాగ్నికి బలికాక తప్పదని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరిస్తోందని, దేశంలో 40 కోట్ల మంది కార్మికులకు పి.యఫ్, ఈఎస్ఐ చట్టాలు అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో మోడీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీడీ కార్మికులకు 4000 జీవన మృతిని వెంటనే అమలు చేయాలని రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఈ సభలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి. భూమన్న, ప్రధాన కార్యదర్శి బి సూర్య శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరిత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ లు మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుండి బీడీ కార్మికుల బియ్యపు ఈఎస్ఐ ఆకు, తంబాకు, బట్వాడా శ్రమ దోపిడీకి, వేధింపులకు వ్యక్తి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర యూనియన్ కు ఉందని వారు తెలిపారు. జీవన భృతి అమలు కోసం ఆందోళన చేసి కార్మికుల పక్షాన నిలబడిందని వారు తెలిపారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి రాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు ఖాజా మొయినుద్దీన్, సునాకారి రాజేష్, మాట్లాడారు. సభలో రాష్ట్ర నాయకులు సుప్రియ, నారాయణ, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్, రాష్ట్ర కోశాధికారి మల్లన్న, గంగాధర్,చిట్టక్కడి.అరుణ ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసు, వెంకట్ జ్యోతి , రంజిత్, పొశెట్టి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన
దూపదీప నైవేద్య అర్చక సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : రాష్ట్ర సచివాలయంలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో సాంకేతిక కారణాల వల్ల వేతనాలు చెల్లింపులో కొంత ఆలస్యమైనా, కొత్త ప్రభుత్వం పెండింగ్ వేతనాలతో సహా మొత్తం చెల్లించిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యావత్ తెలంగాణ అర్చకుల తరఫున ధూప దీప నైవేద్య అర్చక సంఘం మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మంత్రిగారిని శాలువాతో సత్కరించి వేదాశీర్వచనం అందించారు. మంత్రిని కలిసిన వారిలో ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు వాసుదేవ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంబొట్ల ఫణికుమార్ శర్మ, ఇతర సభ్యులు ఉన్నారు.

5వేల చేపపిల్లలు మృతి

ముస్తాబాద్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో మోత్కుల చెరువు లో సుమారు 5 వేల చేప పిల్లలు మృతి చెందడం తో తెర్లుమద్ది గ్రామ మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని ,వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రము ప్రభుత్వం కు విజ్ఞప్తి చేసారు.మంగళవారం జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ ఆదేశాలతో ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ వంశీకృష్ణ ఎంపీటీసీ సంఘటన స్థలాన్ని చేరుకొని చెరువును పరిశీలించారు.ఈ సందర్భంగా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ తెర్లు మద్ది మత్య పారిశ్రామిక సహకార సంఘం ఆర్థికంగా నష్టపోయారని, చెరువులో ఎవరైనా విష ప్రయోగం చేశారా లేక ఏవైనా కలుషిత నీరు చేరి చేపలు మృత్యువాత పడ్డాయా అనే విషయం అధికారుల విచారణ బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. సంఘమును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాంగోపాల్ తేర్లుమద్ది మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఈర్ల పరుశురాములు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజమల్లయ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

కత్తెరసాల మల్లన్న స్వామి దేవాలయ ఈవో ఆధ్వర్యంలో

● ఈవో పై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామ సభ్యులు

చెన్నూర్, ఫిబ్రవరి, 27 (జనం సాక్షి) : కత్తిరసాల మల్లికార్జున స్వామి జాతరను పురస్కరించుకొని దేవాలయ ఈవో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో లడ్డు , కొబ్బరికాయ ప్రసాదాల కొరకు వేలంపాట నిర్వహించారు. మార్చి నెలలో శివరాత్రిని పురస్కరించుకొని కత్తెరసాల మల్లికార్జున స్వామి జాతర నిర్వహించడం జరుగుతుందని ఈ జాతర సమయంలో తప్ప మరే రోజు ఈవో దేవాలయ ప్రాంగణంలో కనబడడం లేదని దేవాలయంలో కనీస వసతులైన భజన కొరకు భక్తులకు మేళ తాళాలు, సౌండ్ సిస్టం లేవని దేవాలయాన్ని పట్టించుకు పోవడం లేదు, అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చి నెలలో ఎండలు ఉంటాయని భక్తుల సౌకర్యార్థం గ్రామ పరిధిలో ఉన్న బోరు మోటర్లు చెడిపోయి ఉన్నాయని వాటిని బాగు చేయించి ఎండోమెంట్ అధికారులు కానీ గ్రామ సెక్రెటరీ కానీ వాటర్ ట్యాంకర్ల ద్వారా కనీసం మంచినీళ్ల సౌకర్యం పారిశుద్ధ్యం లోపించకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ ఆర్డీవోకు వినతి

బెల్లంపల్లి, ఫిబ్రవరి27 (జనంసాక్షి) : మా తాత భూమిని సోమగూడెంకు చెందిన ఒక నాయకుడు మరొకరి పేరుపై దొంగ పట్టా చేయించాడని తమకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయండి అంటూ మంగళవారం బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం ముందు తన గోడును వెళ్ళా బోసుకోవడంతో పాటు ఆర్డిఓ హరికృష్ణ కువినతి పత్రం సమర్పించాడు. బాధితుడు జాడి తిరుపతి మాట్లాడుతూ బెల్లంపల్లి మండలంలోని ఆకనపల్లి శివారులో మా తాత దుర్గం లస్మయ్య పేరుమీద సర్వేనెంబర్ (3 పైకి)లో 2 ఎకరాల75 సెంట్లు భూమి ఉంది. మా తాత లస్మయ్య చనిపోయాక సోమ గూడెం గ్రామానికి చెందిన ఒక ప్రజా ప్రతినిధి దుర్గం లింగయ్య అనే వ్యక్తి మీద అక్రమ పట్టా చేపించాడని, బాధితుడు మొరపెట్టుకున్నాడు. ఆ ప్రజా ప్రతినిధికి అప్పుడు ఉన్న రెవెన్యూఅధికారులు సహకరించడంతో పట్టా మార్పిడి జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. 1956 నుండి 2018 సంవత్సరం వరకు దుర్గం లస్మయ పేరు మీద మీద ఉన్న భూమి 2018 సంవత్సరంలో దుర్గం లింగయ్య పేరు మీదికి ఎలా మారిందని ప్రశ్నించాడు. మాభూమి మాకు ఇప్పించాలని ఐదు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడంలేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయకుంటే ఆర్డీవో కార్యాలయం ముందు తమ కుటుంబ సభ్యులతో ఆందోళన చేస్తామని హెచ్చరించాడు.

మైలార్‌దేవ్‌పల్లిలో గంజాయి పట్టివేత

● ఒక వ్యక్తి అరెస్టు, 5. కేజీల గంజాయి స్వాధీనం

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) : రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మైలార్దేవ్పల్లి ఇన్స్పెక్టర్ మధు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ లోని ఫలక్నుమా ప్రాంతానికి చెందిన షమియోద్దీన్(37) గత కొంత కాలంగా ఇతర ప్రాంతాల నుంచి గంజయిని కొని, చిన్న చిన్న పాకెట్లుగా తయారు చేసి హైదరాబాద్ లో ని పలు పాన్ డబ్బాలలో విక్రయిస్తున్నాడు. ఈ విషయంను విశ్వసనీయ వర్గాల నుంచి తెలుసుకున్న ఎస్ఓటి పోలీసులు ఆదివారం దారికాచి దాడి చేసి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఇతని నుండి 5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.షలు విషయాలను బట్ట బయలు చేసేందుకు కోర్టు అనుమతితో మళ్లీ అదుపులోకి తీసుకొని విచారించనున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సిగరెట్లను కొన్ని పాన్ డబ్బాలు, కళాశాలల క్యాంటీన్ల వద్ద, గంజాయి చాక్లెట్లను ఉత్తర భారతానికి చెందిన లేబర్ అడ్డాల కార్మికులకు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాడిసన్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం

● తెరపైకి డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు

● సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా

హైదరాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి): గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి పేరు తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో గచ్చిబౌలి పోలీసులు డైరెక్టర్ క్రిష్ పేరును చేర్చారు. క్రిష్ పేరు తెరపైకి రావడంతో మరోసారి టాలీవుడ్ ఇండస్ట్రీలో డ్రగ్స్ కలకలం మొదలైంది. మరికొందరు సినీ సెలబ్రిటీల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ స్టేట్‌మెంట్‌లో క్రిష్ పేరు ప్రస్తావించినట్లు పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జరిగే సమయంలో వివేకానందతో పాటు.. రాడిసన్ హోటల్‌లో డైరెక్టర్ క్రిష్ ఉన్నట్లు తెలిపారు. గజ్జెల వివేక్ నిర్వహించిన పలు పార్టీలకు క్రిష్ హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో ఆయన పేరును కూడా చేర్చారు. అయితే, ఆయన డ్రగ్స్ తీసుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. హైదరాబాద్‌లోని స్టార్ హోటల్‌లో డ్రగ్స్‌తో పార్టీలు చేసుకుంటున్న రాజకీయ, వ్యాపార, సినీ పరిశ్రమతో సంబంధమున్న ముఠాను ఎస్‌వోటీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో సీపీ అవినాశ్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో కొకైన్‌తో డ్రగ్ పార్టీ జరుగుతున్నట్టు సమాచారం అందడంతో పోలీసులు హోటల్‌పై దాడిచేశారు. అప్పటికే ముఠా పరారు కావడంతో పార్టీ నిర్వాహకుడైన మంజీర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ డైరెక్టర్ గజ్జల వివేకానంద ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అక్కడాయనకు పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ వాడినట్టు తేలడంతో అదుపులోకి తీసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంతో సయ్యద్ అబ్బాస్ అలీ జెఫ్రీ, నిర్భయ్, కేదార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఆరుగురి కోసం వేట ప్రారంభించారు. నిందితుల నుంచి కొకైన్ వాడిన కవర్లు, డ్రగ్స్‌కు ఉపయోగించిన పేపర్లు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివేకానంద బీజేపీ నేత కొడుకు కాగా, కేదార్ అలియాస్ కేదార్‌నాథ్ పలు కంపెనీల్లో డైరెక్టర్‌గా ఉన్నాడు. సినిమా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నట్టు సమాచారం. వీరిద్దరి సెల్‌ఫోన్లను విశ్లేషిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. వారు ముందుగానే ఫోన్లలోని డాటాను డిలీట్ చేశారని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో ఆ సమాచారాన్ని రిట్రీవ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కేసులో మొత్తం పది మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలువుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు.. మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

ప్రభుత్వమంటే రియల్ వ్యాపారం కాదు

● మిషన్ భగీరథపై ఇంతటి విమర్శలా

● ప్రజలకు మంచినీరు అందించే పథకంలో లాభనష్టాలా

● సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి27 (జనంసాక్షి) : ప్రభుత్వమంటే రియల్ ఎస్టేట్ వ్యాపారం కాదు. ప్రజా సంక్షేమంలో లాభ నష్టాలు చూసుకోరు. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కోసం పెట్టే ఖర్చులో కూడా లాభం తీయాలనుకునేవారు వ్యాపారులు అవుతారు తప్ప పాలకులు కారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యా రు. సీఎం మిషన్ భగీరథపై మాట్లాడిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో లాభం వెతికేవాడు ముఖ్యమంత్రి కావడం మన దురదృష్టకరమన్నారు. ప్రజలకు నిరంతరం సురక్షితమైన మంచినీరు అందించాలనే గొప్ప ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చింది. దేశంలో ఎవరికీ సాధ్యం కాని విధంగా వంద శాతం ఇండ్లకు నల్లాల ద్వారా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయడం సాధ్యమయింది. ఇది ప్రభుత్వానికి లాభం తెచ్చే పని కాదు కాబట్టి, ఈ మిషన్ భగీరథ దండుగ అని రేవంత్ రెడ్డి మాట్లాడడం అత్యంత శోచనీయమన్నారు. మిషన్ భగీరథ కోసం మా ప్రభుత్వం రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తే, దాన్ని రూ.50 వేల కోట్లకు పెంచి చెబుతున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ద్వారా ఏం లాభం తెచ్చారని, దానికి తెచ్చిన అప్పుకు వడ్డీ ఎలా కడుతారని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యమైన, భావ దారిద్ర్యమైన ఆరోపణ ఇంకోటి ఉండదని మండిపడ్డారు. అసలు మిషన్ భగీరథ పథకం ఎందుకు తేవాల్సి వచ్చింది? దాని లక్ష్యం ఏమిటి? అనే విషయాలపై కనీస అవగాహన కూడా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాకముందు తెలంగాణ రాష్ట్రంలో మంచినీటి సౌకర్యం కలిగిన జనావాసాల సంఖ్య కేవలం 5,672 అయితే, 2023 పూర్తయ్యే నాటికి 23,930 ఆవాస ప్రాంతాలకు మంచినీళ్లు అందుతున్నాయి. 2014కు ముందు కేవలం 30 శాతం ఇండ్లకు మాత్రమే నల్లాల ద్వారా మంచినీటి సౌకర్యం ఉండేది. అది ప్పుడు వంద శాతానికి చేరుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వందకు వందశాతం నల్లాల ద్వారా మంచినీరు ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిందని సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్ సాక్షిగా వెల్లడిం చిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ పథకాన్ని ప్రజల ఆరోగ్యం కాపాడిన గొప్ప సంజీవనిగా చూడాలి తప్పా అందులో లాభనష్టాలు బేరీజు వేసుకోవడం ఒక ప్రభుత్వాధినేతకు తగదని హితవు పలికారు. ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 48 లక్షల ఎకరాలకు నీళ్లు అందించిందని లెక్కలు, ఆధారాలతో సహా చెప్పినా వీరికి అవగాహన కలుగడం లేదన్నారు. రైతులకు సాగునీరు ఇవ్వడాన్ని, ప్రజలకు మంచినీరు ఇవ్వడాన్ని కూడా లాభనష్టాలతో బేరేజు వేసుకునే ప్రభుత్వం ఒకటి వస్తుందని తెలంగాణ ప్రజలు కలలో కూడా ఊహించి ఉండరన్నారు. ఆసరా పెన్షన్ల ద్వారా కూడా వేల కోట్లు ఖర్చు అవుతుంది. దాని వల్ల లాభం లేదంటారా? అని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీలే మీకు ఉరితాళ్లుగా మారబోతున్నాయి. ముందు ఆ హామీల గురించి మాట్లాడాలని హితవు పలికారు. చివరిగా ఒక మాట.. రేవంత్ రెడ్డి ప్రతి సారి నా ఎత్తు గురించి వ్యాఖ్యానిస్తున్నారు. ÷ళిను కూడా మీ ఎత్తు గురించి మాట్లాడితే సంస్కారవంతంగా ఉండదు. ఎవరెత్తు ఎంత అనేది ప్రజలకు అవసరం లేదు. ప్రజలకోసం ఎవరెంత ఆలోచిస్తున్నారో, ఎవరెంత పనిచేస్తున్నారో మాత్రమే వారికి అవసరమన్నారు.

ఆచార్య బియ్యాల జనార్ధన్‌రావు 22వ వర్ధంతి

వరంగల్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్వర్యంలో ఆచార్య బియ్యాల జనార్దన్ రావు 22వ వర్ధంతి సందర్భంగా కేయూ జంక్షన్ లో నివాళులు అర్పించారు. ప్రొఫెసర్ జనన్న మాటే తెలంగాణ బాటై తెచ్చుకున్న రాష్ట్రంలో ఆయన ఆశలు ఇంకా మిగిలే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ రాజన్న, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేష్, లంక రాజగోపాల్, మాదాసి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరాజ్ పల్లిలో పర్యటించిన శిక్షణ కలెక్టర్ కిరణ్మయి

బోధన్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామంలో మంగళవారం శిక్షణ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. ఈ మేరకు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను, ప్రభుత్వ పథకాల అమలు తీరును, స్థానిక సంస్థల పనితీరును వంటి అంశాలను గ్రామంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి సాయిబాబా, తహశీల్దార్ గంగాధర్, ఎంపిడిఓ ప్రవీణ్ జాదవ్, ఎంపీవో మధుకర్, కార్యదర్శి, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులున్నారు.

బిఆర్ఎస్ కౌన్సిలర్‌లకు విప్ జారీ

ఖానాపూర్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : పట్టణ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ లకు విప్ జారీ చేసినట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ్ గంగన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ విప్ జారి అంశం పట్టణంలో ప్రధాన చర్చనీయాంశమైంది. మునిసిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు కౌన్సిలర్ కావలి సంతోష్, మూడో వార్డు కౌన్సిలర్ జన్నారపు విజయలక్ష్మి, ఐదో వార్డ్ కౌన్సిలర్ పరిమి లత లకు సంబంధించిన విప్ పత్రాలను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు కలెక్టర్ కు సమర్పించినట్లు ఈ ప్రకటనలో వివరించారు.

నేటినుంచి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి

హైదరాబాద్,ఫిబ్రవరి27 (జనంసాక్షి): తెలంగాణలో బుధవారం నుంచి క్రమంగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు తెలిపింది. మార్చి రెండో వారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని, మరో వైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశమూ ఉందని వెల్లడించింది.

బిజెపి నేత ప్రభాకర్‌కు షాక్

లీగల్ నోటీస్ పంపిన దీపాదాస్ మున్షీ

హైదరాబాద్,ఫిబ్రవరి 27(జనంసాక్షి): బీజేపీ నేత ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ షాక్ ఇచ్చారు. ప్రభాకర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. ఇటీవల ఎన్‌వీఎస్ ప్రభాకర్ కాంగ్రెస్ నేతల నుంచి బెంజ్‌కారు లబ్ది పొందినట్లు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె ఎలాంటి ఆధారాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేశారని ఆరోపించారు. ఆరోపణలపై రెండురోజుల్లో ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రూ.10కోట్లకు పరువు నష్టం దావా చేయనున్నట్లు దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జీగా ఉన్న మాణిక్‌రావు ఠాక్రే స్థానంలో దీపాదాస్ మున్షీని డిసెంబర్‌లో కాంగ్రెస్ నాయకత్వం నియమించింది.

సైన్స్ జగతికి మూలం సైన్స్ లేక సాగదు కాలం

ఆదిమ సమాజం నుండి ఆధునిక సమాజం వరకు మానవ పరిణామ క్రమంలో వృద్ధికి అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానానికి కారణము సైన్స్ విజ్ఞాన శాస్త్రంలో జరిగిన అనేక పరిశోధనలు కారణంగా నేడు శాస్త్ర సాంకేతిక రంగాలలో భారతదేశం ప్రపంచంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. సైన్స్ అనేది ప్రకృతిని అర్థం చేసుకోవడానికి మన ఉపయోగించే ఒక పద్ధతి. ఈ పద్ధతి ద్వారా మనం ప్రకృతిలోని నియమాలను తెలుసుకోగలము ఈ నియమాలను ఉపయోగించి మనం కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయగలం. ఉదాహరణకు విద్యుత్ అయస్కాంత తత్వం గురించి మనకున్న జ్ఞానం వలన మనం విద్యుత్ బల్బులు ఫ్యాన్లు మోటర్లు వంటి ఎన్నో సాధనాలను అభివృద్ధి చేయగలిగాము అను శక్తి గురించి మనకున్న జ్ఞానం వలన మనం అను విద్యుత్ కేంద్రాలను నిర్మించగలిగాము. సైన్స్ ద్వారా మనం ప్రపంచంలో ఉన్న సమస్యలను పరిష్కరించగలం ఉదాహరణకి వైద్యశాస్త్రంలో పురోగతి వలన మనం అనేక వ్యాధులను నయం చేయగలిగే వ్యాక్సిన్లు కనుగొనగలిగాము. సైన్స్ ఒక శక్తివంతమైన సాధనం దేనిని సరిగా ఉపయోగించుకుంటే మనం ప్రపంచాన్ని మరింత మెరుగైన ప్రదేశం గా మార్చగలం.

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాం. 1928 ఫిబ్రవరి 28 ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నాడు. 1930 వ సంవత్సరంలో భౌతిక శాస్త్ర విభాగంలో సివి రామన్ గారికి నోబుల్ శాంతి బహుమతు లభించింది ఈ బహుమతి ఆసియా ఖండంలోని మొట్టమొదటిసారిగా సివి రామన్ రావటం భారతదేశంలో భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగానికి గర్వకారణం. 1986లో నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషన్ ఫిబ్రవరి 8న నేషనల్ సైన్స్ డే గా గుర్తించాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. సివి రామన్ గారి,ఈ అద్భుతమైన ఆవిష్కరణకు గుర్తుగా భారత ప్రభుత్వం 1987లో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం గా ప్రకటించింది.

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలలో శాస్త్రీయ ప్రదర్శనలు,

సదస్సులు, పోటీలు, సెమినార్లు మొదలైనవి ఉంటాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో శాస్త్రీయ అవగాహనను పెంపొందించడానికి ప్రయత్నిస్తారు. 2024 జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్ 2024 జాతీయ సైన్స్ దినోత్సవం థీమ్"ప్రపంచ సంక్షేమం కోసం విశ్వ విజ్ఞాన శాస్త్రం. ఈ థీమ్ ద్వారా ప్రపంచ సంక్షేమం కోసం శాస్త్రీయ పరిశోధనల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని భావిస్తున్నారు. భారతదేశ శాస్త్రీయ పురోగతికి ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ రోజు భారతీయ శాస్త్రవేత్తల సేవలను గుర్తు చేసుకోవడానికి మరియు యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఒక అవకాశం.

సైన్సు కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యతను ఇస్తుంది. సైన్స్ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు మానవ జీవన విధానాన్ని మెరుగుపరచడానికి దారితీస్తుంది ఉదాహరణకు కృత్రిమ మేధస్సు వైద్యము రవాణా మరియు విద్యావంట రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి సహాయపడుతుంది. సైన్స్ వాతావరణ మార్పు పేదరికం మరియు వ్యాధులు వంటి సవాలను పరిష్కరించడానికి మనకు సహాయపడుతుంది ఉదాహరణకు శాస్త్రవేత్తలు పునరుత్పాదక ఎందన వనరులు అభివృద్ధి చేయడానికి మరియు కొత్త వ్యాధి నివారణలకు కనుగొనటానికి పనిచేస్తున్నారు. సైన్స్ జ్ఞానం పెంపతులలో ఎంతో ఉపయోగపడుతుంది. సైన్స్ మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత బాగా అర్థం చేసుకోవడానికి మనకు సహాయపడుతుంది ఈ జ్ఞానం మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు మన జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. సైన్స్ మరియు సాంకేతికత ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి సైన్స్ కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి పునాది అందిస్తుంది అయితే సాంకేతిక శాస్త్రీయ పరిశోధనలకు కొత్త సాధనాలను అందిస్తుంది. సైన్స్ యొక్క భవిష్యత్తు చాలా ఉజ్వలంగా ఉంది శాస్త్రవేత్తలు కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి మరియు మన జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేస్తూనే ఉన్నారు సైన్స్ యొక్క సహాయంతో మనం మరింత మెరుగైన ప్రపంచాన్ని నిర్మించగలం.

సైన్స్ అనేది మానవజాతి అభివృద్ధికి ఎంత దోహదపడిన ఒక శక్తివంతమైన సాధనం అయితే ఈ శక్తిని యుద్ధం కోసం ఉపయోగించడం వల్ల శాంతికి బంధం కలిగే అవకాశం ఉంది. సైన్స్ యుద్ధంలో ఉపయోగించే అధునాతన ఆయుధాలను అభివృద్ధికి దోహదపడుతుంది ఈ ఆయుధాలు మరింత శక్తివంతమైన మరియు వినాశనకరమైన విగా మారడంతో యుద్ధంలో మరింత మంది ప్రజలను మరణించే అవకాశం ఉంది. సైన్స్ పర్యావరణ పరిరక్షక దోమతోపడుతుంది ఇది యుద్ధం వల్ల కలిగే నష్టాలను తగ్గించడానికి సహాయపడుతుంది. ద్వారా మానవుడు ఆవిర్భావం పరిచేసిన వివిధ రకాలైనటువంటి సాంకేతిక వస్తువులు పరిజ్ఞానాన్ని మానవ అభివృద్ధికి మాత్రమే ఉపయోగించాలి కానీ యుద్ధానికి మానవ వినాశనానికి ఉపయోగించకూడదు. ప్రకృతి పరిరక్షణకు ఉపయోగపడాలి ప్రకృతి లేకుండా ఎలాంటి సాంకేతిక శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి అనేది ఉండదు కాబట్టి జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా భారతదేశంలో ఉన్న యువత అందరూ కూడా శాస్త్ర సాంకేతిక పరిశోధనలు చేస్తూ సైన్స్ ను ఉపయోగించుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్తులు కావాలని కోరుకుంటూ అదే సమయంలో ప్రకృతిని కూడా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని తెలియజేస్తూ యువత దేశాభివృద్ధిలో భాగస్తులు అవుతారని అవుతారని కోరుకుందాం.

పూసపాటి సైదులు
రసాయన శాస్త్ర
ఉపాధ్యాయులు
మోడల్ స్కూల్ మునగాల
9885973102

తేజస్వి జన విశ్వాస యాత్ర!

ఈ నెల 20 నుంచి బీహార్ లో మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ జన విశ్వాస యాత్ర కొనసాగుతున్నది. బీహార్ లో ఈ యాత్ర లో తేజస్వి మాట్లాడుతున్న తీరు చాలా అద్భుతం గా పేర్కొనవచ్చు!ఇక్కడ పీఎం నరేంద్ర మోడీ ని 34 ఏండ్ల యువకుడు తేజస్వి గట్టి టక్కర్ ఇస్తున్నాడు. బీజేపీ భగావో!(బీజేపీ ని తరమండి) అనే నినాదం తో ఆయన రోడ్ షో లు నిర్వహిస్తున్నారు. ఒక వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ యాత్ర దేశంలో సునామిలా ఉన్నది.రాహుల్ వెంట బీహార్ లో తేజస్వి, యూపీ లో మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కలిసి పాల్గొన్న పరిస్థితి ని చూసి బీజేపీ ఆగం ఆగం అవుతున్న పరిస్థితి ఉన్నది. ఒక వైపు దేశంలో రైతుల ఆందోళన రెండు వారాలుగా కొనసాగుతున్న పరిస్థితి ఉన్నది. మరో వైపు బీహార్ లో తేజస్వి యాదవ్ జోష్ చూస్తే ఆయన బీహార్ రాజకీయాల్లో నిలబడాలని, కృతనిశ్చయం తో ఉన్నారు. ఒక వైపు ఈడీ, సిబిఐ వేధింపులను విచారణలను ఎదురుకుంటూనే, ఎంతో ధైర్యంగా బీజేపీ కి నిద్ర పట్టని పరిస్థితి తేజస్వి తెచ్చాడు. ఒక రకంగా చెప్పాలంటే ప్రస్తుతం తేజస్వి కాలం కనిపిస్తున్నది.అతని ర్యాలీ లలో పాల్గొంటున్న జనం ను చూస్తే తప్పని సరిగా పార్లమెంట్ ఎన్నికల్లో ఎవ్వరు, ముఖ్యంగా ప్రభుత్వం ఒడి లోని జాతీయ, ప్రాంతీయ మీడియా బీజేపీ కి అనుకూలంగా చేస్తున్న ప్రచారం ను సైతం త్రోసి రాజని, ఈ సారి ఊహించని మార్పు రాబోతున్నది, అనేది చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

బీజేపీ ఆర్థిక శక్తి!

నిజానికి దేశంలో బీజేపీ ఆర్థిక శక్తి ముందు, కాంగ్రెస్ సహా ఎవరు కూడ ఎన్నికల్లో అంత ఖర్చు పెట్టే పరిస్థితి లేదు!ఎలక్టోరోల్ బాండ్స్ ద్వారా 6,500 కోట్లు, ఇతర మల ద్వారా వేలాది కోట్లు బీజేపీ కి ఫండింగ్ జరిగింది, అంటున్నారు. ఎన్నికల్లో బీజేపీ లో సగం ఖర్చు చేసే పరిస్థితి కూడ ఇతర పార్టీ లకు లేదు. బీజేపీ ఒక క్యాష్ రిచ్ రాజకీయ పార్టీ గా, గత పది ఏండ్లలో అభివృద్ధి చెందింది.పీఎం నరేంద్ర మోడీ ఆకర్షణ తో పాటు పుష్కల మైన నిధులు, ఈ రెండూ బీజేపీ కి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎసెట్ గా ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.బీహార్ లో ఒక ప్రజల వైపు నిలబడి పోరాడుతున్న యువకుడు తేజస్వి అనే పేరు వచ్చేసింది. బీహార్ లో ఇప్పటికే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 100 కిలోమీటర్ ల న్యాయ యాత్ర చేసి వెళ్లగా తేజస్వి తన 2600 కిలోమీటర్ల విశ్వాస యాత్ర కొనగిస్తున్నారు. ఇప్పటికే 16 సభల్లో మాట్లాడిన తేజస్వి మార్చ్ 3 న గాంధీ మైదాన్ లో సభ ను తేజస్వి ఏర్పాటు చేస్తున్నారు. ఇండియా కూటమి నేతలు ఈ సభలో పాల్గొనే అవకాశం ఉన్నది. భారీ జనం ను చూసిన తేజస్వి అభాద పెహ్వాన్లు తిప్పినట్లు, చేతులు ఊపుతూ, నమస్కారాలు పెడుతున్నారు. ప్రజల ఆశీర్వాదం లు కోరుతున్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో లో బీజేపీ ని తేజస్వి ఆపగలిగితే, బీజేపీ కన్నా ఎక్కువ సీట్లు ఇండియా కూటమి సాధించగలిగితే, ఆయనే ఒక స్టోరీ అయిపోతాడు అంటే అతిషయోక్తి కాదు! యువత, పెద్ద ఎత్తున మహిళలు తేజస్వి ప్రజల విశ్వాసం కోసం, తలపెట్టిన ఈ విశ్వాస యాత్రలో పాల్గొనడం ఇప్పుడు బీజేపీ కి సవాల్ గా మారింది. అటు యూపీ లో రాహుల్ వెంట మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, ప్రియాంకా గాంధీ సభలు, న్యాయ యాత్రలో విజయవంతం కావడం,పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తో సీట్ షేరింగ్ పూర్తి కావడం కూడ బీజేపీ కి సవాల్ అయిపోయింది. ఎన్నటికీ కలిసి పని చేయరు, అనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ తోనూ కాంగ్రెస్ సీట్ల షేరింగ్ పూర్తి కావడం, బెంగాల్ లో టిఎంసి, తమిళనాడు లో డిఎంకే, లాంటి పార్టీ లు, అటు ఉద్దవ్ టాక్రే శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ మధ్యన సీట్ షేరింగ్ పై చర్చలు కొనసాగడం బీజేపీ కి ఊపిరి పీల్చుకొనీయడం లేదు!

మార్పు కోరుతున్న దేశం

దేశం మార్పు కోరుతున్నది అనడానికి బీహార్ లో తేజస్వి యాదవ్ విశ్వాస యాత్రకు వస్తున్న రెస్పాన్స్, అటు యూపీ లో రాహుల్ గాంధీ న్యాయ యాత్ర లో అఖిలేష్ యాదవ్ పాల్గొన్నపుడు జనం లో వచ్చిన స్పందన చాలా విధాలుగా స్పష్టం చేస్తున్నది.దేశం కు ఇప్పుడు కావలసింది ముందు యువతకు ఉద్యోగాలు, అధిక ధరలు తగ్గించడం, వైద్యం, విద్య సౌకర్యం, సామాన్యునికి రవాణా సౌకర్యం మెరుగు, అసమానతల ను తగ్గించడం, ప్రజాస్వామ్యం పునరుద్ధరణ, రైతుల ప్రధానమైన ఎమ్మెస్పి కి చట్ట బద్ధత, రుణ మాఫీ, స్వామినాథన్ సిఫార్సులు సంపూర్ణంగా అమలు చేయడం, మహిళకు భద్రత, రక్షణ, పేదరికం నిర్మూలన కోసం కృషి, ప్రైవేటీకరణ రద్దు, ప్రభుత్వ రంగంకు చేయూత ఇలా పలు సమస్య లు పరిష్కారం చేసే ప్రభుత్వం కావాలి!

అదాని, అంబానీలకు దోచి పెడుతున్నారు

సామాన్యుడి కష్టార్జితం ను, దేశ సంపదను అదాని, అంబానీ ల లాంటి వాళ్లకు దోచి పెట్టే వారు అవసరం లేదు! కేవలం ప్రజలను కులం, మతం పేరిట విడదీసి నిరంతరం మందిర్, మస్జీద్, చర్చ్ అంటూ రాజకీయాలు చేసే వారు , ప్రజల మనోభాలను తప్పుదారి పట్టించి తమ పబ్బం గడుపుకేనే వారు అవసరం లేదు. గిట్టని వారి ఇండ్ల మీద, ఆస్తుల మీద బుల్డోజర్లు నడిపి బతుకు తెరువులు నాశనం చేసిన వారు అవసరమా? పట్టపగలు యూనివరిసిటీ క్యాంపస్ లో జొరబడి యువతి పైన దాష్టికం చేసిన వారి రాజకీయ పార్టీ ఈ దేశం కు అవసరమా?నిక్కచ్చిగా మాట్లాడే రాహుల్ గాంధీ,బీహార్ లో తేజస్వి యాదవ్ లాంటి నేతలు దేశానికీ అవసరం, మార్పు కోరే యువత అంతా ఒక్కటి అయ్యే సమయం ఆసన్నం అయ్యింది! సమయం లేదు, మార్పు బాట పిలుస్తున్నది! కలిసి పని చేద్దాం! అంటూ కేక వేస్తున్నది!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

భారతదేశం గర్వించదగిన గొప్ప సైన్స్ శాస్త్రవేత్త సీవీ రామన్

నా మతం సైన్స్,నేను సైన్స్ నే పూజిస్తాను.ప్రేమిస్తాను నా బతుకు అంత సైన్స్ అన్న మహానుభావుడు సి.వి.రామన్.ఎన్నో ఆవిశ్కరనలకు మూలం సైన్స్,ప్రపంచము గర్వించే లా మన భారతీయ సైన్స్ ఎదగాలి.మన ప్రయోగాలు చూసి ఇతర దేశాల వారు మన నుండి స్ఫూర్తి ని పొందాలి.ఈ మాటలు అన్ని రామన్ చెప్పిన సత్యములు.అతను ఒక విజ్ఞాన శాస్త్ర ఘని,ధృవతార. సి.వి.రామన్ నవంబర్ 7, 1888 న జన్మించాడు. భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడు. 1930 డిసెంబరులో రామన్‌కు నోబెల్ బహుమతి వచ్చింది. 1954లో భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

చంద్రశేఖర్ వెంకటరామన్ 1888 నవంబర్ 7 వ తేదీన తిరుచినాపల్లి సమీపంలోని అయ్యన్ పెటాయ్ అనే గ్రామంలో జన్మించాడు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. వారిది మధ్య తరగతి కుటుంబం. వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవారు. విశాఖపట్నంలో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. సి.వి.రామన్ చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్ర విషయాల పట్ల అమితమైన ఆసక్తిని ప్రదర్శించేవారు. ఆయన తండ్రి భౌతిక అధ్యాపకులవడం, అతనిని భౌతికశాస్త్రం వైపు మరింత కుతూహలం పెంచుకునేలా చేసింది. చిన్నతనం నుంచి తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ (ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించి) పూర్తి చేశాడు. 1907లో ఎం.యస్.సి (ఫిజిక్స్)లో యూనివర్సిటీకి ప్రథముడిగా నిలిచారు. తన 18 వ ఏటనే కాంతికి సంబంధించిన ధర్మాలపై ఈయన పరిశోధనా వ్యాసం లండన్ నుంచి వెలువడే ఫిలసాఫికల్ మేగజైన్‌లో ప్రచురితమైంది. ఆయనలోని పరిశోధనాభిరుచిని పరిశీలించిన అధ్యాపకులు ప్రోత్సహించి ఇంగ్లాండు వెళ్ళి పరిశోధన చేయమన్నారు. కానీ ప్రభుత్వం నిర్వహించిన వైద్య పరీక్షలో ఒక వైద్యుడు ఆయన ఇంగ్లాండు వాతావరణానికి సరిపడదని తేల్చడంతో అతను ఇంగ్లాండు ప్రయాణం విరమించుకున్నాడు. నన్ను అన్‌ఫిట్ అన్న ఆ డాక్టరుకు నేనెంతో రుణపడి ఉన్నాను. అని తర్వాత రామన్ పేర్కొన్నారు. ఎమ్మే చదివి ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేశారు. 1907లో ఉద్యోగరీత్యా కలకత్తాకు బదిలీ అయ్యారు. అక్కడ ఇండియన్ సైన్స్ అసోసియేషన్‌కు రోజూ వెళ్ళి పరిశోధనలు చేసుకునేవారు. రామన్ ఆసక్తిని గమనించిన కలకత్తా విశ్వవిద్యాలయం ఉపకులపతి అశుతోష్ ముఖర్జీ బ్రిటీష్ ప్రభుత్వానికి లేఖ రాస్తూ రామన్ సైన్స్ పరిశోధనలను పూర్తి కాలానికి వినియోగించుకుంటే బాగుంటుం దని సూచించారు. కానీ, బ్రిటీష్ ప్రభుత్వంఅంగీకరించలేదు. ఉద్యోగానికి రాజీనామా చేసి పరిశోధనలు కొనసాగించాడు.

ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఉద్యోగంలో చేరే ముందు అమ్మాళ్‌తో పెళ్ళయింది. ఒకసారి కలకత్తాలో ప్రయాణం చేస్తున్నప్పుడు బౌబజారు స్ట్రీట్ వద్ద ఇండియన్ అసోసియేషన్ ఫర్ కల్టివేషన్ ఆఫ్ సైన్స్ అనే బోర్డు చూసి పరుగు పరుగున వెళ్ళాడు. ఆ సంస్థ గౌరవ కార్యదర్శి డాక్టర్ అమృతలాల్ సర్కార్‌ను కలిసి పరిశోధన చేయడానికి అనుమతిని పొందాడు. పరిశోధనలపై ఉన్న ఆసక్తి వలన తెల్లవారుజామున ఐదున్నరకే ఐసిఎస్‌కు వెళ్ళేవారు. తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగం, తిరిగి సాయంకాలం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పరిశోధన, ఆదివారాలు, సెలవు దినాలు పరిశోధనలోనే గడిచేవి.అతని తల్లి పార్వతి అమ్మాళ్‌కు సంగీతంలో మంచి అభిరుచి ఉండేది. ఆమె వీణను అద్భుతంగా వాయించేది. అందుకే రామన్ తొలి పరిశోధనలు వయోలిన్, వీణ, మృదంగం వంటి సంగీతవాయిద్యాల గురించి సాగాయి. విజ్ఞాన పరిశోధన తృష్ణ వలన తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి కలకత్తా యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసరుగా చేరారు. 1921లో లండన్‌లో తను అధ్యయనం చేసిన సంగీత పరికరాల శబ్ద రహస్యంపై ఉపన్యాసాలు ఇచ్చాడు. అప్పుడు శ్రోతల్లోని ఒకరు ఇలాంటి అంశాలతోరాయల్ సొసైటీ సభ్యుడవు కావాలనుకుంటున్నావా అంటు అన్నప్పుడు ఆయనలో పరిశోధనలపై మరింత ఆసక్తి పెరిగింది. శబ్దశాస్త్రం నుంచి తన పరిశోధనలను కాంతి శాస్త్రం వైపు మార్చాడు. తన తిరుగు ప్రయాణంలో ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండింటికి నీలిరంగు ఉండటం ఆయనను ఆలోచింపచేసింది. అప్పటిదాకా అనుకుంటున్నట్లు సముద్రపు నీలి రంగుకు కారణం ఆకాశపు నీలిరంగు సముద్రం మీద ప్రతిఫలించడం కాదు. సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించేటప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే కారణం అని ఊహించాడు. కలకత్తా చేరగానే తన ఊహను నిరూపించడానికి ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాలు కాంతి పరిక్షేపణం గురించి పరిశోధనలు చేశారు. అందుకు యువశాస్త్రవేత్తలైన కె.ఆర్.రామనాథన్, కె.యస్ .కృష్ణన్ ఆయనకు అండగా నిలిచారు. 1927 డిసెంబరులో ఒకరోజు సాయంత్రం కె.యస్.కృష్ణన్ రామన్ వద్దకు పరుగెత్తుకొని వచ్చి కాంప్టన్ (భౌతిక శాస్త్రవేత్త)కు నోబెల్ బహుమతి వచ్చిందని ఆనందంతో చెప్పగానే రామన్ ఎక్సలెంట్ న్యూస్ అని సంతోషపడ్డారు. కాంప్టన్ ఫలితం ఎక్సరేయిస్ విషయంలో నిజమైనపుడు, కాంతి విషయాలలో నిజం కావాలి కదా అనే ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచనే రామన్ ఎఫెక్టుకు దారితీసింది. తగినంత అధునాతనమైన పరికరాల్లేకపోయినా, రామన్ తన ఆలోచనకు ప్రయోగ రూపంలో జవాబు లభిస్తుందని నమ్మకంగా ఉన్నాడు.అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్టు అంటే పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఈ దృగ్విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞులసదస్సులో చూపించాడు. అందుకే బ్రిటీష్ ప్రభుత్వం 1929లో నైట్‌హుడ్ బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్యమైనదని, అందులో 200 రూపాయలు కూడా ధరచేయని పరికరాలతో ఆ దృగ్విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులందరూ రామన్‌ను అభినందించారు. ఈయన పరిశోధన యొక్క విలువను గుర్తించి 1930లో నోబెల్ బహుమతి ప్రదానం చేశారు. ఆ మహనీయుని సేవలను భారత ప్రభుత్వం గుర్తించి 1954లో 'భారతరత్న' అవార్డు బహుకరించిన సమయంలో సందేశాత్మక ఉపన్యాసం ఇస్తూ 'విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగశాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి' అన్న మాటలు నేటికి ఆలోచింపచేసేవి. ఆయన నాజీవితంలో ఒక విఫల ప్రయోగం. ఎందుకంటే నేను నా మాతృభూమిలో నిజమైన సైన్స్ నిర్మాణం చేయగలననుకున్నాను. అంటూ చివరి వరకు భారతదేశంలో సైన్స్ అభివృద్ధికై పాటుపడ్డ ఆ మహనీయుడు 1970 నవంబర్ 21 న భౌతికంగా కన్నుమూసినా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించుకొని ఆయనను చిరంజీవిగా మనమధ్యే నిలిపేలా కొన్ని సంస్థలు ఆయన పేరు మీద టాలెంట్ టెస్ట్‌లు, సైన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాయి. విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా చేస్తున్నాయి. 1928లో ఫిబ్రవరి 28న ఈయన రామన్ ఎఫెక్టును కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఫిబ్రవరి 28వ తారీఖును నేషనల్ సైన్స్ డే గా జరు పుకొంటారు..శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశం మరింత అభివృద్ధి సాధించాలి.రామన్ ని ఆదర్శంగా తీసుకోవాలి .వారి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.సైన్సు దినోత్సవం ని జరుపుకుంధాం.వారి సేవలను స్మరించుకుంధాం.

(ఫిబ్రవరి 28 న జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా)

కామిడి సతీష్‌రెడ్డి,
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

మాటల మహత్యం

మనసులోని భావాన్ని తెలిపేది మాట
మాటకు ఉన్నది గొప్ప శక్తి
మాట్లాడడం ఒక కళ
మాట్లాడే మాట మనిషి గురించి తెలుపుతుంది!!!
మాటల్లో మనిషి మంచి చెడు తెలిపేది మాటలు
ఎదుటివారిని మెప్పిస్తుంది మాట
ఎదుటివారిని నొప్పించగలదు మాట
మనుషుల మధ్య మాధ్యమం మాట!!!
మనుషులను ఒక్కటి చేసేది మాట
మనసులోని భావాలు మాటలు
మంచి సంస్కారం తెలిపేది మాట
మంచి మాటలు ఒక మాధుర్యం!!!
సాహిత్యం తెలిపేది మాటలు
మాట అంటే ఒక నమ్మకం
మనిషి ప్రవర్తన తెలిపేది మాట
మాటల తో మానవ సంబంధాలు!!!

దేవులపల్లి రమేశ్.
నంగునూర్, సిద్దిపేట
9963701294

కొసరు మురిపించు

అసలు కన్నా
వడ్డీ ముద్దు అనిన తీరున
వృద్ధి అయి వర్ధిల్లు!
ఎపుడూ వచ్చే జీతం కన్న
ఎప్పుడో వచ్చే బోనసుపై మక్కువ
పెట్టుబడికన్నా లాభముపై ప్రేమ ఎక్కువ!
కొనిన దానికన్నా
కొసరు మురిపించు
చేసిన ఖర్చును మరిపించు!
కన్న పిల్లలతో
తీరని ప్రేమ
వారు కన్న పిల్లలతో తీరు!!

జగ్గయ్య.జి
9849525802

సాహసమే ఊపిరిగా సాగిపో ముందుకు...!

కష్టాలు కన్నీళ్లు
కలతలు కలహాలు
చింతలు చీకాకులు
వివాదాలు విడాకులు
సహజమే సంసారమన్నాక...
భయపడకండి...
కలవరపడకండి...
కంగారు పడకండి...
ధైర్యంగా ఉండండి...
నిప్పంటుకున్న
తారాజువ్వ ఏంచేస్తుంది..?
రివ్వుమని నింగి కెగురుతుంది
కోరలుచాచే కోడెనాగు
తోకత్రొక్కితే ఏంచేస్తుంది..?
కస్సుమంటుంది కాటు వేస్తుంది
గట్టిగా నేలకేసి
కొట్టిన బంతి ఏం చేస్తుంది..?
అంతే వేగంగా గాలిలో పైకి లేస్తుంది
చీకటిగదిలో బంధించి
కొరడాలతో కొట్టిన పిల్లి ఏంచేస్తుంది..?
మీద మీద పడి రక్కుతుంది
రక్తాన్ని రుచి చూస్తుంది
దెబ్బతిని తప్పించుకున్న
బెబ్బులి ఏంచేస్తుంది..? కసితో
తిరిగి వేటగాన్నే వేటాడుతుంది
తిన్నగా తీరం దాటిన
తీవ్ర తుఫాన్ ఏం చేస్తుంది..?
విలయతాండవం చేస్తుంది
విధ్వంసాన్ని సృష్టిస్తుంది
పచ్చని పొలాల్ని
పొట్టన పెట్టుకుంటుంది ఆపై
చితికిన అన్నదాత బ్రతుకు
చిరిగిన ఓ ఇస్తరాకౌతుంది
ఆస్తిఉన్న అస్థిపంజరమౌతుంది
బ్రద్దలవడానికి సిద్ధంగా వున్న
అగ్నిపర్వతం ఏం చేస్తుంది..? పైకి
ఎర్రని లావాను ఎగజిమ్ముతుంది...
అడవిలో ఆకలితో వున్న
ఆడసింహం ఏం చేస్తుంది ?
అమాయకపు జింకపిల్లలే
ఆహారంగా ఆశతో వెదుకుతుంది
కారుచీకట్లో చిక్కుకున్న
ఏ మనిషైనా ఏం చేస్తాడు ?
చిరుదీపం వెలిగిస్తాడు చీకటిని
చీల్చి చిరునవ్వులు చిందిస్తాడు
కష్టాలు కలవర పెట్టే వేళ
ఏ మనిషైనా ఏం చేస్తాడు ?
జీవితంలో తగిలిన
ఎదురు దెబ్బలు
గుండెల్లో గుచ్చుకున్న
గునపాలు గుర్తుచేసుకుంటాడు
గుణపాఠాలను నేర్చుకుంటాడు
గతం గతః అనుకొని
కృంగిపోక కుమిలిపోక...
రానున్న మృత్యువుకు భయపడక
రామబాణంలా దూసుకుపోతాడు...
అందుకే ఓ మిత్రమా ఇక భయమెందుకు..?
సాహసమే ఊపిరిగా సాగిపో ముందుకు...!

పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
9110784502

పారదర్శకతతో కూడిన వైద్య సేవలు అందించాలి

ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్

తుక్కుగూడలో మిత్ర హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

మహేశ్వరం, ఫిబ్రవరి27(జనం సాక్షి)

పారదర్శకతతో కూడిన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కుగూడలో మార్కెట్ రోడ్డు, బస్టాండ్, లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన నిర్వాహకులు డాక్టర్ సిహెచ్ అనూజ్ గౌడ్ నూతనంగా ఏర్పాటుచేసిన మిత్ర హాస్పిటల్ ను ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, డాక్టర్ అనూజ్ గౌడ్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ వ్యాపార ధోరణితో కాకుండా సేవా

దృక్పథంతో పనిచేయాలని సూచించారు. తుక్కుగూడ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో మిత్ర హాస్పిటల్ తీర్చిదిద్దడము అభినందనీయమని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు ఉండాలని సూచించారు. నిర్వాహకులు డాక్టర్ సి.హెచ్. అనూజ్ గౌడ్ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో మిత్ర హాస్పిటల్ ను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. మా ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులచే అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. కార్డియాలజీ జనరల్ ఫిజీషియన్, సర్జరీలు, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ వంటి తదితర విభాగాలకు చెందినటువంటి నిపుణులైన వైద్యులచే సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతోఅత్యాధునిక పరికరాలచే రోగ నిర్ధారణ చేసి,పరీక్షించి రోగులకు పారదర్శకతతో కూడిన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హాస్పిటల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.

శేరిలింగంపల్లిలో చెరువులను..ప్రభుత్వ భూములను పరిరక్షించండి!

'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చెరువులను, శిఖం భూములను, ప్రభుత్వ భూములను పరిరక్షించడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రావాలని... అది వారి కనీస బాధ్యత అనే విచక్షణను మరిచిపోవద్దని జనం కోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి మండల తాసిల్దార్ వెంకారెడ్డికి మంగళవారం ఆయన పలు వినతులతో కూడిన మెమోరాం దను అందజేశారు. అనంతరం శేరిలిగంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో సామాన్యుడి దరిచేరని అభివృద్ధిని సాకుగా చూపిస్తూ లేక్ బ్రిజ్, లేక్ వ్యూల పేరుతో కేవలం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నిర్ణయాలను చేపడుతూ ఎక్కడికక్కడ చెరువు భూములను, ప్రభుత్వ భూములను, శిఖం భూములను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని కసిరెడ్డి దుయ్యబట్టారు. గత కొన్ని దశాబ్దాల చరిత్రను పరిశీలిస్తే రెవెన్యూ కార్యాలయం పరిధిలో అధికారులు ఎప్పుడూ వివాదాస్పదంగానే వ్యవహరించారని... వేళ్ళ మీద లెక్కపెట్టే సందర్భాలు తప్ప గత కొన్నేళ్లుగా వందల ఎకరాల ఎంతో విలువైన ప్రభుత్వభూమి, చెరువుల భూమి, శిఖం భూమి అన్యాక్రాంతం అయిపోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని 'జనం కోసం' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆరోపించారు. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపించే శిఖం భూమి, చెరువులోని అంతర్గత భూమి అన్నివైపుల నుండి ఆక్రమణకు గురవుతూ చూస్తుండగానే అన్యాక్రాంతం అయిపోతుందన్నారు. చెరువు భూములను యదేచ్ఛగా ఆక్రమించేసి అక్రమ నిర్మాణాలు కడుతుంటే చెరువులకు ఉన్న క్యాచ్ మెంటేరియా తగ్గిపోయి నేటి వనరుల కొరత ఏర్పడుతుందని, తద్వారా భవిష్యత్ తరాలకు అభివృద్ధి చెందిన శేరిలింగంపల్లి మాట దేవుడు ఎరుగు... బీడు భూముల శేరిలింగంపల్లిగా చరిత్రలో నిలిచిపోతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. చెరువుల్లో, శిఖం భూముల్లో, వివాదాస్పదమైన ప్రభుత్వ భూముల్లో జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటి ముప్పడిగా అనుమతులు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పు పట్టిన కసిరెడ్డి ప్రజలు కట్టే పనులను జీతంగా తీసుకుంటూ సదరు ప్రజలకే పంగనామం పెట్టడం శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులకు అలవాటుగా మారిందని..పద్ధతి మార్చుకోకపోతే లెక్కలు అప్పజెప్పాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శేరిలింగంపల్లి పరిధి నల్లగండ్ల పెద్ద చెరువులో చోటు చేసుకుంటున్న ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు ఓ పేరుగాంచిన ప్రైవేటు సంస్థకు సంబంధించినవని, కోట్లల్లో ముడుపులు దండుకుంటున్న రెవెన్యూ అధికారులు కబ్జాల వైపు కన్నెత్తి చూడకపోవడం వారి బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా మారిందని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అభివర్ణించారు. తూతూ మంత్రంగా ఏర్పాటుచేస్తున్న హెచ్చరికల బోర్డులు భూ ఆక్రమణ దారుల కబ్జాలనుండి ప్రభుత్వ భూమిని కాపాడలేకపో తున్నాయని, హెచ్చరిక నోటీసుల విషయంలో అధికారుల మౌనంపై ఉన్నతాధికారుల దర్యాప్తును నిజాయితీగా కొనసాగించి నల్లగండ్ల చెరువు రక్షణకై కఠిన చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరు మీద చుక్క నీరు లేకుండా చేసి 8 ఏండ్లు దాటిపోయింది. ఓవైపు అభివృద్ధి పనుల తాత్సారంతో చుక్కనీరు లేకపోగా పెద్ద పెద్ద సంస్థల నిర్మాణాలు చెరువును ఆక్రమిస్తూ వాటి డ్రైనేజీని సైతం చెరువులోకి వదలుతూ 'లేక్ బ్రీజ్'ల పేరుతో కోట్లలో వ్యాపారాలు చేసుకుంటున్నాయని కసిరెడ్డి దుయ్యబట్టారు. గురుతర బాధ్యతతో వ్యవహరించాల్సిన జీహెచ్ఎంసీ అధికారులు కళ్లు మూసుకొని, వారికి అందాల్సిన మూటలు అందగానే ఏకంగా చెరువుల్లోనే ఇష్టారీతిన అనుమతులు ఇచ్చి భూముల పరిరక్షణ రెవెన్యూ శాఖ అధికారులకు సంబంధించిందని అబద్ధాలను ముందు పెట్టి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇటు జిహెచ్ఎంసి అధికారులు, అటు రెవెన్యూ విభాగం అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి చెరువులో నిర్మాణాలు జరుగుతుంటే చూస్తూ మిన్నకుండి పోయారని దుమ్మెత్తి పోశారు. కాగా మంగళవారం నల్లగండ్ల చెరువు విషయంలో శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్ కొంత సానుకూలంగా స్పందించారని, ఆయన నిజాయితీగా చర్యలు చేపడితే తప్ప నమ్మలేని దుస్థితి నెలకొందని కసిరెడ్డి వాపోయారు. ఈ కార్యక్రమంలో జనం కోసం సంస్థ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



రాత్రి అయితే చాలు పంట పొలాల్లో కేబుల్ వైర్లు దొంగతనం

దౌల్తాబాద్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి):

దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో రాత్రి అయితే రైతులు తమ పొలం నుండి ఇంటికి వెళ్లడానికి భయపడుతున్నారు. పొట్టకూటికోసం వ్యవసాయం చేసి పంటలు పండిస్తేనే మాకు జీవనం ఉంటుంది. అయితే ఎవరికి తెలియని రీతిలో దొంగలు మోటార్ కేబుల్ ను దొంగతనం చేస్తున్నారు. ఇలాగే గతంలో చాలాసార్లు జరిగింది. మళ్లీ ఇప్పుడు తిప్పమల్ల భీమలు దగ్గర ఆరు పైపుల కేబుల్, అర్జున్ మల్లప్ప దగ్గర 8 పైపుల కేబులు, నందిపాడు వెంకటప్పదగ్గర ఒక పైపు కేబుల్, బండమీది శీను దగ్గర నాలుగు పైపుల కేబుల్, చిన్న పాపల నరసింహులు దగ్గర పది పైపుల కేబుల్ బర్రె ఎంకప్ప దగ్గర 5 మీటర్ల కేబులు పిల్లి అనుమప్ప దగ్గర మూడు మీటర్ల కేబులు బర్రెలలప్ప దగ్గర నాలుగు మీటర్ల కేబులు మొత్తం ఒక అల్లపురం గ్రామంలోనే 150 మీటర్ల కేబుల్ దొంగతనం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ కేబుల్ వైర్ల దొంగతనాలపై అధికారులు స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు అన్నారు.

జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

నాచారం ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :

ఖైరతాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డిని మంగళవారం కలిసి ఉప్పల్ నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ నియోజకవర్గంలో నీటి సమస్య రాకుండా చూడాలని, ప్రతి డివిజన్‌కు కోటి రూపాయలు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మొదలగు పనులకు సంబంధించిన అన్ని విషయాలు చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, గ్రేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సాయిజన్ శేఖర్, జల మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఆర్ఎంపి, పిఎంపీ డాక్టర్ల సంఘం

కాప్రా, ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సంఘం మంగళవారం ప్రొఫెసర్ కోదండరాంను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం. 429 ను జారీ చేసి ఆర్ఎంపి, పిఎంపిలకు పారామెడికల్ సర్వీసెస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రైనింగ్ కాలం పూర్తి కాకముందే డాక్టర్ వైయస్సార్ హఠాన్మరణం చెందారు. ఆయన తదనంతరం వచ్చిన ముఖ్యమంత్రులు బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడంతో మధ్యంతరంగా పారామెడికల్ సర్వీసెస్ ట్రైనింగ్ కార్యక్రమం ఆగిపోయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాటి టీఆర్ఎస్ ప్రభుత్వము తూతూ మంత్రంగా జీవో ఎంఎస్ నెం: 428 జారీ చేసి నిధులు కేటాయించకుండా ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లను మోసం చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ఆర్ఎంపి, పిఎంపీల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందపరిచిన విధంగా పారామెడికల్ సర్వీసెస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆర్ఎంపి, పిఎంపిలను ఆదుకోవాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కోదండరాం సానుకూలంగా స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో నామ మాత్రపు ఫీజు తీసుకొని ఆర్ఎంపీ,

పీఎంపీలు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పీఎంపి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యానిర్వహణ అధ్యక్షుడు పబ్బా చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగభూషణం, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి మల్లేశం, పల్లెపాటి శ్రీనివాస్, ఘట్కేసర్ మండలం అధ్యక్షుడు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఆదుకోవాలి

శ్రీ శంకర ఫౌండేషన్స్ వ్యవస్థాపకురాలు సుధా జోషి

జవహర్ నగర్ ఫిబ్రవరి 27 జనం సాక్షి.

జవాహర్ నగర్ మున్సిపల్ దివ్యాంగులను మంచి మనస్సుతో ఆదుకోవాలని వారికీ చేయూత నివ్వాలని శ్రీ శంకర ఫౌండేషన్ వ్యవస్థపకురాలు సుధా జోసి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 28వ డివిజన్‌లో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివక్రిష్ణ ఆధ్వర్యంలో భాగ్య అనే దివ్యాంగురాలు గత ఐదు సంవత్సరాల నుండి జీవనోపాధి లేక ఇబ్బంది పడుతూ ఉంటే జీవనోపాధి కోసం పాన్ షాప్‌తో పాటు కిరాణ సరుకులు ఇప్పించడం జరిగిందని ఈ షాప్‌ను సుధా జోసి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. ప్రతినెల 25 మంది దివ్యాంగులకు నిత్య అవసర సరుకులు ఇస్తున్నరన్నారు మంచి మనసుతో దివ్యాంగురాలికి జీవన ఉపాధి కల్పించినందుకు సుధా జోసి బృందనికి ధన్యవాదాలు తెలిపిన వికలాంగుల నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ కుమార్, మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోదా సంపత్ కుమార్, కాంగ్రెస్ యువజన నాయకుడు ఆరూరి ప్రశాంత్, ప్రముఖ యువ న్యాయవాది గుర్రపు, రజిత, మల్లిక, రుక్మిణి, రాము జవహర్ నగర కమిటీ సభ్యుడు వికలాంగుల కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్లలలో పనిచేసే మహిళలను కార్మికులుగా గుర్తించాలి

- ఇఎస్ఐ, పిఎఫ్, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కాప్రా, ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

ఇండ్లలో పనిచేసే మహిళ కార్మికులతో మంగళవారం ఈసీఐఎల్‌లోని కమలానగర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జి శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇండ్లలో పాచిపని చేసి జీవనోపాధి పొందుతున్న మహిళలను, కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ పిఎఫ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇండ్లలో పనిచేసే కార్మికులు అంటేనే చులకనా భావంతో చూస్తున్నటువంటి పరిస్థితి ఉందని, వారు కూడా ఆత్మాభిమానంతో జీవిస్తున్నారు అన్నారు. వారికి ఎలాంటి రక్షణ భద్రత, ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కొన్ని సందర్భాలలో వారిని దొంగలుగా చిత్రించి పోలీసు కేసులు పెట్టి, అనేక చిత్రహింసలకు గురి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. ఉదయం పొద్దున 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తూనే ఉండాల్సినటువంటి పరిస్థితి అనేక ఇళ్లలో పని చేయడం వలన అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉన్నదని అన్నారు. వీరంతా పొట్ట చేత పట్టుకొని ఇతర జిల్లాల నుండి వచ్చి ఉపాధి అవకాశాలు లేక,

పాచి పనులు చేస్తూ, జీవనాధారం చేసుకుంటూ ఉన్నారు. కావున వీరికి ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి, వారికి గుర్తింప కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని ప్రజాపాలనలో ఉన్న ప్రభుత్వ పథకాలు అన్నిటిని కూడా వీరికి ముందు వరుసలో ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. అనంతరం స్నేహ ఇంటి పని వారాల సంక్షేమ సంఘము పేరుతో కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా జి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా టి.కవిత, కె.కళ్యాణి, ఎం.రేణుక, ఆర్.వినోద ప్రధాన కార్యదర్శిగా ఆర్ లావణ్య, సహాయ కార్యదర్శిలుగా ఎం.పావని, ఈ.లక్ష్మి, ఓ.సులోచన, జె.లక్ష్మి, ఆర్.భార్గవి, టి.జయలక్ష్మి, ఏం.రేణుక, కోశాధికారిగా కె.అంజలి ఎన్నికైనారు.

మేక్ ఇన్ ఇండియా' స్ఫూర్తితో ఆర్వీఎంటీ ఆవిష్కరణలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :

ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న రఘు వంశీ మెషిన్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఆర్వీఎంటీ) ఆత్మ నిర్భర్ భారత్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంతో పూర్తి స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజిన్‌ను ప్రారం భించడం గర్వకారణంఅని ఆర్వీఎంటీ ఎండీ వంశీ వికాస్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్వీఎంటీ హైదరాబాద్ కేంద్రంలో ఇంజిన్ ప్రత్యక్ష పరీక్షను ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, రక్షణ శాఖ మం త్రి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, డీఆర్ డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి సమక్షంలో ఈ ప్రయో గం జరిగిందన్నారు. అసెంబ్లీ, టెస్ట్ ల్యాబ్‌ను ఆయ న ప్రారంభించారన్నారు. దేశంలోనే తొలిసారిగా స్వదేశీ మైక్రో టర్బోజెట్ ఇంజన్ అభివృద్ధి, ప్రపంచ స్థాయిలో అత్యాధునిక ఏరో స్పేస్, రక్షణ సాంకే తికతల రూపకల్పన, తయారీ, అమలులో కంపెనీ సామర్థ్యాన్ని తెలిపిందన్నారు. రఘువంశీ గ్రూప్ సీఓఓ అరవింద్ మిశ్రా మాట్లాడుతూ ఇది ఏరోస్పే స్ ఆవిష్కరణలకు గ్లోబల్ హబ్‌గా మారాలనే భారతదేశ నైపుణ్యం, సంకల్పానికి నిదర్శనం అన్నారు.

ఆర్థిక అక్షరాశ్యతపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

శామీర్ పేట్ (జనం సాక్షి):

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాశ్యత పెంపొందించుకోవాలని రిజర్వ్ బ్యాంకు ప్రతినిధులు అన్నారు. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేట్‌లో గ్రామ పంచాయతీ నుండి వై ఎస్సార్ చౌరస్తా వరకు భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ఆర్థిక అక్షరాశ్యతపై ప్రజలకు అవ గాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వసంత కుమారి,జడ్పీటీసీ అనిత,కెనరా బ్యాంక్ మేనేజర్ సాగర్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ వాణి, ప్రధానోపా ధ్యాయులు వేణు, కార్యదర్శి మౌనిక, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌కు వినతి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 27(జనం సాక్షి)

గౌతమ్ నగర్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు సిసి రోడ్లు, డ్రైనేజీ ఇతర సదుపాయాల కోసం నిధులు మంజూరు చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు వినతిపత్రం అందజేసి కాలనీలలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే జోనల్ కమిషనర్ రవి కిరణ్‌కు నిధులు మంజూరు చేయాలని ఆదేశించినట్లు కార్పొరేటర్ సునీత యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ మాల్యాల బాలస్వామికి ఎక్సలెన్సీ అవార్డు

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

వనపర్తి జిల్లా నాగవరం చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాల్యాల బాలస్వామి ఎక్సలెన్సీ అవార్డు 2024ను అందుకున్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ ఆడిటోరియంలో అతిథి మాసపత్రిక ఎడిటర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమనికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వికాస్ ఫార్మసీ కళాశాల చైర్మన్ రాందాస్‌ల చేతుల మీదుగా 'అతిథి జాతీయ తెలుగు మాసపత్రిక ఎక్సలెన్సీ అవార్డు-2024ను సీనియర్ జర్నలిస్టు వనపర్తి జిల్లాకి చెందిన మాల్యాల బాలస్వామి అందుకున్నారు. అతిథి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా మాసపత్రిక ఎడిటర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నత అధికారులు, ప్రొఫెసర్లు, వివిధ విద్యాసంస్థల ప్రముఖులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28 ఫిబ్రవరి 2024

ప్రభుత్వ ఆదేశించిన కదలని

రెవెన్యూ యంత్రాంగం

- ధరణి సాకుతో రెవెన్యూ అధికారుల కాలయాపన
- గుంట భూమి లేకున్నా పట్టాదారు పాసు పుస్తకం ఇవ్వబడును
- పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు రైతుబంధు, రైతు బీమా సైతం ఫ్రీ..
- ఇది కొల్చారం రెవిన్యూ అధికారుల పని తీరు

కొల్చారం ఫిబ్రవరి 27 జనం సాక్షి

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకి రైతుబంధు ఇస్తామని గతంలో భూములు లేకుండా రైతుబంధు ద్వారా చాలామంది లబ్ధి పొందారని అలాంటి వాటి పేర్లన్నీ రికార్డుల నుంచి తొలగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. అయినప్పటికీ కొల్చారం మండల రెవెన్యూ సిబ్బంది పనితీరులో మార్పు కనిపించడం లేదు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. గతంలో పలుసార్లు దినపత్రికలలో, టీవీ ఛానల్లో రంగంపేటలో ఒక వ్యక్తి గుంట భూమి లేకుండా రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతున్నాడని అనేకసార్లు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించలేదు ఇప్పటికీ రైతుబంధు ద్వారా డబ్బులు అతని ఖాతాలో.. జమవుతున్నాయి. కలెక్టర్ ఆదేశించిన ముఖ్యమంత్రి ఆదేశించిన తమ పనితీరులో మార్పు ఉండదని అవినీతికి అమ్ముడు అవుతావని నిరూపిస్తున్నారు కొల్చారం మండల రెవెన్యూ అధికారులు. రెవెన్యూ అధికారుల పనితీరుకు నిలువుటద్దంగా నిలుస్తున్న

వివరాలు ఇలా ఉన్నాయి

ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములను సైతం రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలు పాటు బీలో పెట్టిన రెవెన్యూ అధికారులు.. గుంట భూమి లేకున్నా పట్టాదారు పాసు పుస్తకం జారీ చేసిన సంఘటనలు కొల్చారం మండలంలో సర్వసాధారణంగా మారాయి. తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు పట్టా పాస్బుక్కులు ఇవ్వని రెవెన్యూ అధికారులు భూమి లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకం ఇవ్వడమేమిటని రైతులు ప్రశ్నిస్తున్న రెవెన్యూ అధికారులు తమ తప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.. కొల్చారం మండలం రంగంపేటలో సర్వే నంబర్ 231లో సుమారు 200 కు పైగా ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ ప్రభుత్వ భూమిలో గుంట భూమి లేని రైతులకు సైతం కొందరికి రెవెన్యూ అధికారులు బై నెంబర్తో పట్టా పాస్ బుక్కులు జారీ చేశారు. సర్వే నంబర్ 231/321లో గుంట భూమి లేని గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి 20 గుంటలు సాగులో ఉన్నట్లు పట్టా పాస్ పుస్తకం జారీ చేశారు. ఆ రైతుకు 11

విడతలుగా సుమారు రూ.55 వేల రూపాయలు రైతుబంధు కింద డబ్బులు వచ్చాయి. రైతుబంధు డబ్బులు రావడంతో పాటు రైతు బీమా కూడా వర్తిస్తుంది గుంట భూమి లేని వ్యక్తికి పట్టా పసుపుస్తకం జారీ చేయడం ఏమిటి రైతుబంధు రైతు బీమా వర్తింపజేయడం ఏమిటంటే గ్రామంలోని రైతులు బాటంగా ప్రశ్నిస్తున్న రెవెన్యూ అధికారులు తమ సప్పును సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం లేదు పైగా ఇది తన హయాంలో జరిగిన పని కాదంటూ రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకునే ప్రయత్నం తప్పులు సరిదిద్దాల్సిన అధికారులే ఇలా చేతులు దులుపుకోవడంలో అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్న అధికారుల పనితీరులో మార్పు రావడం లేదు.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమ తప్పును సరిదిద్దుకొనడంతో పాటు గుంట భూమి లేకుండా రైతుబంధు పట్టాదారు పాసుపుస్తకం పొందిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదుచేసి రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం డబ్బులు రికవరీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ర్యాలీ

ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలి

బ్యాంకు అధికారి ఎల్డీఎం కౌశల్ కుమార్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27(జనం సాక్షి):

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన ర్యాలీని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గైడ్లైన్స్ ప్రకారం జిల్లాలోని వివిధ బ్యాంకు అధికారులు నాగర్ కర్నూల్ జడ్పీ గ్రౌండ్లో అవగాహన ర్యాలీని ప్రారంభించి బస్టాండ్ మీదుగా నల్లవెల్లి రోడ్డు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ద్వారా జడ్పీ గ్రౌండ్కు చేరుకున్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారి ఎల్డీఎం కౌశల్ కుమార్ పాండే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచన ప్రకారం ప్రతి సంవత్సరం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ పాటశాలలు ,కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాలను తెరిచి అందులో వారు పొదుపును చేసుకుని భవిష్యత్తులో వాళ్ల అవసరాల్లో కు ఉపయోగపడే విధంగా ఆర్థిక అక్షరాస్యత పాటించాలని కోరారు. పొదుపు చేయడం విద్యార్థి దశ నుండే అలవాటు కావాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని తమ యొక్క అకౌంట్ వివరాలను గాని ఓటీపీలను గాని ఎవరితోనూ పంచుకోవద్దని పబ్లిక్ ప్రదేశాల్లో ని పబ్లిక్ బ్యాటరీ చార్జెస్ ఉపయోగించరాదని తద్వారా తమ వ్యక్తిగత వివరాలు సైబర్ నేరస్తులకు చేరుతాయని ఇలాంటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ఫోన్ కాల్ చేసుకుంటామని అడిగితే వాళ్ల వివరాలు తెలుసుకోకుండా ఫోన్ ఇవ్వొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి జీ వి రమేష్, ఏపీజీవీబీ ఆర్ఎం రంజిత్, ఎస్బిఐ ఎడిఎంఎం వివి సత్యనారాయణ, ఎస్బిఐ మేనేజర్ రాజేష్ బేరి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణ రెడ్డి ,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కార నిలయాలు శిశు మందిరాలు

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

సంస్కార వంత మైన విద్యను అందిస్తూ శిశు మందిర పాఠశాలలు సంస్కార నిలయాలుగా బాసిల్లు తున్నాయని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీహర్షవిద్యాభారతి మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని కోట కొండలో వారు శిశు మందిర పాఠశాల నూతన భవన నాన్ని ప్రారంభించి పాఠశాల వార్షకోత్సవానికి ముఖ్య అతితులుగా పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధాన ఆచార్యులు జి.మహిపాల్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష లింగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏ మీడియం చదివినా సంస్కారం అలవరుచుకోవాలన్నారు. అప్పుడే జీవితంలో ఎదుగుతారనీ అన్నారు. అలాంటి సంస్కార వంతమైన విద్యను అందిస్తూ విద్యార్థులను తీర్చి దిద్దుతున్న శిశు మందిర నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ పాండు రెడ్డి, కుంటి ఎల్లప్ప, కే.శ్రీనివాస్, బాల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో పకడ్బందీగా అమలుచేయాలి

- అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు వర్తిస్తాయి
- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

ఫిబ్రవరి, 26న ఎన్నికల కమిషన్ ద్వారా మహబూబ్నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణకు ప్రకటన జారీ చేయడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)తక్షణం అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని పకడ్బందీగా అమలు చేసేందుకు మంగళ వారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు, జిల్లా అధికా రులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వెబెక్స్ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్నగర్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు నియ మావళి(మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ని పకడ్బందీగా అమలు చేయాలని 24/48/72 గంటల్లో తీసుకో వాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక అధికారి ఎలాంటి పక్షపాతం లేకుండా, పారదర్శకంగా ఎన్ని కల విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ను సమర్థంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అని, ఎన్నికల కమిషన్ విడుదల చేసిన మార్గదర్శకాలను చదవి వాటిని తూచ తప్పకుండా అమలు చేయాలన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన తొలి 24 గంటల్లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం లోపల, బయట ఎలాంటి రాజకీయ సంబంధిత పోస్టర్లు, చిత్రాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు, క్యాలెండర్లు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ విషయంలో నోడల్ అధికారిగా ఆర్డీవో బాధ్యత వహించాలని చెప్పారు. కోడ్ అమల్లో ఉన్నప్పుడు స్థానిక సంస్థలకు సంబంధించి ఏవైనా సమావేశాలు నిర్వహించాలనుకుంటే తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి నుంచి రాతపూర్వకంగా అనుమతి తీసుకోవాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దు అన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్ఎస్ టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అందరూ బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే ఆరి.పి.యాక్ట్ 129 ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా ఎన్నికల అధికారి ద్రుష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఏవిధమైన ఎన్నికల కోడ్ ను అమలు చేయడం జరిగిందో అదే మాదిరి ఎన్నికల నియమావళిని ఎమ్మెల్సీ ఎన్నికలకు అమలు చేయాలని ఆదేశించారు. ఈ వెబ్ ఎక్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి, పోలీస్ అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ పతనం

- ఆరు నెలల్లో టిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తా
- మాజీ ఎమ్మల్యే మైనపల్లి హనుమంతరావు

తూప్రాన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి):

అరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ నామ రూపాలు లేకుండా చేయడమే లక్ష్యం అని దాని కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేస్తామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మంగళవారం మనోహరబాద్ తూప్రాన్ మండలాల పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 300 మంది పార్టీలో చేరారు. పదెండ్లల్లో బీఆర్ఎస్ పార్టీ చేసిన అక్రమాలు అన్యాయాలు వచ్చే అరు నెలల్లో కక్కిస్తమని ఆయన అన్నారు. మెదక్ ఎంపి టికెట్ వచ్చిన రాకున్నా కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీనీ బొంద పెట్టే వరకు నిద్రపోనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా నిర్వహిస్తార న్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి తో పాటు చెట్ల గౌరరం మాజీ ఉప సర్పంచ్ శ్రీహరి గౌడ్ మాజీ ఎంపీటీసీ ర్యకల కృష్ణ గౌడ్, నరేన్ రెడ్డి జావేద్ పాషా దర్మేందర్ రంగు గణేష్, చుట్టూ ప్రక్కల గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, గడ్డి స్వప్న వెంకటేశ్ గౌడ్, బక్క రమేష్, మద్దూరి నాగరాజు, మల్లారెడ్డి రఘు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి:సిఐ చంద్ర శేఖర్

మక్తల్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ లోక్ అదాలత్ మార్చ్ 09వ తేదీ వరకు ఉన్నందున మక్తల్ సర్కిల్ పరిధిలోని బాధితులు రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు, భూ తగాదా, చిట్‌ఫండ్, రోడ్డు ప్రమాద, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, మరియు వివిధ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని తెలిపారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని, రాజీమార్గమే రాజ మార్గమని సిఐ పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరుగకుండా కేసులు పరిష్కారం చేసుకోవాలని కోరారు. క్షణికావేశంలో భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య జరిగిన వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని, అలాగే ఒకే గ్రామంలో నివాసం ఉండేవారు కేసులతో గొడవలు పెంచుకోవద్దని రాజీమార్గం ద్వారా సఖ్యతగా ఉండాలని, జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సిఐ కోరారు.

అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

షీటీమ్ ఏఎస్సై శ్రీ దేవి

మక్తల్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి)

మక్తల్ పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో షి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ స్కూల్లో, బస్టాప్‌లో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లూ అయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, షి టీం పోలీసులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కారు దిగి కమలానికి దగ్గరవుతున్న

తండ్రి, తనయుడు

- నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో మారుతున్న సమీకరణలు
- ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ వేడెక్కుతున్న రాజకీయం
- ఎంపీ రాములు నిర్ణయంపై పెరుగుతున్న ఆసక్తి
- ఈ పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్‌కు అంత వీజీ కాదు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):

నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు, ఆయన కుమారుడు కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్ కారు దిగి కమలం గూటికి చేరడం దాదాపు ఖాయం అయినట్లే అని తెలుస్తోంది. ఈ అంశం పై సర్వత్రా చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కొందరు, ఇంకొందరు బిఆర్ఎస్ పెద్దలే ఆయన్ను బుజ్జగించి పార్టీ మారకుండా చూస్తారని, మరికొందరు బిజెపిలో చేరి బిఆర్ఎస్ కు పెద్ద షాక్ ఇస్తారని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అచ్చంపేట , నాగర్ కర్నూల్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పార్లమెంటరీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్ ముఖ్య అతిథిగా హాజరైనప్పటికి నాగర్ కర్నూల్ సిట్టింగ్ ఎంపీ పోతుగంటిరాములు, ఆయన తనయుడు కల్వకుర్తి జడ్పిటిసి భరత్ ప్రసాద్ లను ఆహ్వానించలేదు. దీంతో రాములు కు బిఆర్ఎస్ పార్టీతో విభేదాలున్నాయని బహిర్గతం అయ్యింది. తొలుత కాంగ్రెస్ పార్టీ లో చేరుతారనే ఊహాగానాలు వినిపించినా కాంగ్రెస్ పార్టీలో టికెట్ కోసం ఇప్పటికే డాక్టర్ మల్లు రవి, డాక్టర్ మంద జగన్నాథం, సంపత్ కుమార్ లు హోరాహోరీగా ప్రయత్నాలు చేసుకుంటున్నారు. దాదాపుగా మల్లురవి కే కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్న తరుణంలో ఎంపీ రాములు, ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే అవకాశాలు చాలా తక్కువ అని కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీ కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా కేంద్రంలో వచ్చేది బిజెపి పార్టి మాత్రమే అని, బిజెపిలో యువతకు ప్రాదాన్యత లభిస్తుందని దీనికి తోడు జిల్లా లో ఆపార్టీ ముఖ్య నేత ఒకరు మా పార్టీలోకి వస్తే భరత్ ప్రసాద్ ను తప్పని సరిగా గెలిపించుకుని తీరుతామని బరోసా ఇవ్వడం తో దాదాపుగా బిజెపి వైపే మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఇప్పటికే తన వర్గీయులతో, కార్యకర్తల తో అభిప్రాయాలు తెలుసుకుంటున్నారని, మరోవైపు బిజెపి పెద్దలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తండ్రి మరియు తనయుడు నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటిస్తారని వారి అనుచరులు చెబుతున్నారు.

ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం, అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం ఇప్పటికే కాంగ్రెస్‌లో చేరడంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేటలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లో అచ్చంపేట నుండి ఓటమి పాలైన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉంచాలని అధిష్టానం ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మొత్తంమీద పార్లమెంట్ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్ది నాగర్ పార్లమెంట్‌లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. నాగర్ కర్నూల్ రాజకీయాలు వేడెక్కబోతున్నాయని సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఏది ఏమైనా ఈ పార్లమెంట్ ఎన్నికలు బిఆర్ఎస్‌కు అంత వీజీ కాదని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి ఎవరు..?

ఎంపి రాములు బిఆర్ఎస్ పార్టీని వీడనుండడంతో ఆయన స్థానంలో ఆ పార్టీ తరపున ఎవరు పోటీ చేస్తారనే అంశం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత కలిగిస్తోంది. మొన్నటి దాకా ఆ పార్టీలో ఉన్న మాజీ

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శ

తొగుటబీ ఫిబ్రవరి 27 జనం సాక్షి:

మండలంలోని గోవర్ధనగిరి తాజా మాజీ సర్పంచ్ తోయేటి ఎల్లంను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. తోయేటి ఎల్లం మాతృమూర్తి రోశమ్మ ఇటీవల మరణించగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం గోవర్ధన గిరిలో ఎల్లం ముదిరాజును ఆయన పరామర్శించారు. రోశమ్మ చిత్ర పటానికి నివాళి అర్పించి, ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆమె మరణంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు దోమల కొమురయ్య, చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, ఎం చంద్రారెడ్డి, సుతారి రమేష్, పాత్కుల వెంకటేశం, దుబ్బాక కనకయ్య, నంట పరమేశ్వర్ రెడ్డి, పరమేష్, మంతూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఉపాధి హామీ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ధన్వాడ మండల కేంద్రంలోని నూతన తహసిల్దార్ కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించి మైనర్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కిస్టాపూర్ నర్సరీని కలెక్టర్ తనిఖీ చేశారు. నర్సరీ లోని మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని ప్రతిరోజు నీరు పట్టించాలన్నారు. వానాకాలం ప్రారంభం నాటికి మొక్కలు నాటే విధంగా ప్రణాళిక ప్రకారం నర్సరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా గ్రామ సమీపంలోని ఏర్పాటు చేసిన కందకాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిందూజ, ఎంపీడీవో సాయి ప్రసాద్, ఉపాధి అధికారులు పాల్గొన్నారు.

మార్చి 1 న పునః ప్రారంభానికి సిద్ధమైన బ్రిడ్జి

కృష్ణ ఫిబ్రవరి 27 జనం సాక్షి:

కృష్ణ నదిపై నిర్మించిన బ్రిడ్జి మరమ్మత్తుల పూర్తి కావడంతో మార్చ్1 నుండి ప్రారంభించినందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. నిజం కాలంలో నిర్మించిన బ్రిడ్జి పగుళ్ళు రావడంతో జనవరి 17 నుంచి బ్రిడ్జిపై రాకపోకలు నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు. కాగ ప్రస్తుతం మరమ్మతులు పన్నులు పూర్తికావడంతో పాటు క్యూరింగ్ కూడా పూర్తిస్థాయిలో చేపట్టారు. అట్టకేలకు బ్రిడ్జి మరత్తులు పూర్తి కావడంతో ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. 40 రోజులుగా ఈ బ్రిడ్జ్ ప్రయాణాలు నిలిపి వేయడంతో ప్రయాణితలతో పాటు రైతులు, ఉద్యోగాలు, విద్యార్థులు కొంచెం ఇబ్బందులు గురి అయ్యారు. బ్రిడ్జి పూర్తి కావడంతో ఆనందంగా ఉందని కూడా స్థానికులు వాహనదారుల అభిప్రాయపడుతున్నారు.

దర్జాలేని దర్జీ బతుకులు

విస్తరిస్తున్న రెడీమేడ్ రంగం..

ప్రభుత్వ ప్రోత్సాహకాలు కరువు..

నేడు ప్రపంచ టైలర్స్ దినోత్సవం..

సమాజంలో సామాన్యుడు మొదలు అత్యున్నతస్థానం అలంకరించే అమాత్యు లు, అధికారులు, సినీ కళాకారుల వరకు దర్జీ వృత్తిదారులతో సంబంధాలు ముడిపడి ఉంటాయి. కానీ వారి నుంచి దర్జీలు ఆర్జించగలిగేది ప్రశంసలు మాత్రమే. దర్జీలకు వయస్సు మళ్లిన తర్వాత బతుకు బరువు కావడంతోపాటు సానుభూతి మాత్రం మిగులుతుందన్న ఆవేదన వ్యక్తం అవుతుంది.

భీమదేవరపల్లి ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ రూరల్. విక్రమ్ టైలర్

ప్రభుత్వాలెన్ని మారినా ప్రోత్సాహకాలు లేకపోవడంతో దర్జీల జీవితాలు దర్గాకు దూరం అవుతున్నాయి. ప్రత్యేకించి ప్రస్తుతం ఫ్యాషన్ రంగం విస్తరించడం, అందుకు ధీటుగా రెడీమేడ్ షోరూంల ఏర్పాటుతో టైలర్స్ ఆర్థికాభివృద్ధికి దూరం అవుతున్నారు. ఏండ్ల తరబడి తమ హక్కుల కోసం, ప్రభుత్వ ఆదరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్న టైలర్స్ తో పాటు అదే వృత్తికి అనుబంధంగా ఉన్న కార్మికులు, మహిళలు నిరాశ చెందుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో పది వేలకు పైగా స్త్రీ, పురుషులు, యువత టైలరింగ్ నే నమ్ముకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు.

కార్పొరేట్ పోటీ..

ఫ్యాషన్ పై యువత మోజు..

నేడు అన్ని వయస్సుల వారికి రెడీమేడ్ దుస్తులు అందుబాటులోకి వచ్చాయి. ఫ్యాషన్ రంగం విస్తరించింది. టీషర్టు, జీన్స్ ప్యాంట్లు, షాట్లు రకరకాల దుస్తులు మార్కెట్లోకి వచ్చాయి. యువత ఆసక్తిని ఆదాయవనరులుగా మార్చుకునేందుకు పెద్ద బ్రాండెడ్ కంపెనీలు నగరాలతో పాటు చిన్నచిన్న పట్టణాలు, గ్రామాలకు సైతం ఇబ్బడిముబ్బడిగా వెలిశాలు: దీంతో సామాన్యుడు సైతం స్టైల్ పట్ల ఆకర్షితుడై రెడీమేడ్ వైపు మక్కువ చూపడంతో టైలరింగ్ షాపుల మెట్లు ఎక్కేవారు క్రమేణా తగ్గి పోతున్నట్టుగా పలువురు టైలర్స్ వెల్లడిస్తున్నారు. అదేవిధంగా మహిళలు సైతం నేడు పంజాబీడ్రెస్, లెగిన్ ప్యాంట్లు, మగవారితో సమానంగా జీన్స్, టీషర్ట్స్ వినియోగంపై ఏ మాత్రమూ వెనుకడుగు వేయకపోవడంతో అంతా రెడీమేడ్ ప్రపంచంగా మారుతోంది. దీంతో ఆరు నెలల పని ఉంటే, మరో ఆరు నెలలు పనిలేక ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఉందని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు దుస్తులు తయారీకు సంబంధించిన మెటీరియల్ ధరలు పెరుగుదలకు అడ్డు అదుపులేకుండా పోయింది. ఈ కారణంగా కుట్టుకూలీ ఎక్కువ చేయాల్సిన దుస్థితి దర్జీ కళాకారులకు ఎదురైంది. టైలరింగ్ షాపులను కూడా వ్యాపార సంస్థల కింద పరిగణించి విద్యుత్తు చార్జీలు వసూలు చేస్తున్నారు. ప్యాంట్, షర్టు జత కుట్టు కూలీ చెప్పుకునేందుకు రూ.600 అయినా అవి తయారు చేసేందుకు రూ. 400లకు పైబడి ఖర్చు అవుతోంది. జత దుస్తులు ఇస్త్రీ చేయిస్తే రూ.22 తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. ఇక షాపు అద్దెలు, కరెంటు బిల్లులు చెల్లించి మిగిలేది కూలీ గిట్టుబాటే. రెక్కాడితేకాని డొక్కాడని దర్జీలు వృద్ధాప్యంలో కంటిచూపు కొరబడి అనారోగ్యానికి గురవడం సహజం. దీంతో సం బంధం లేని వృత్తులైన ఆటోడ్రైవర్లు, వాచ్మె న్లుగా, పెయింటర్స్ పనికి పోవాల్సిన పరిస్థితి ఉందని గోడు. వెళ్లబోసుకుంటున్నారు.

మహిళలకు స్వయం ఉపాధి..

సామాన్య కుటుంబాలకు చెందిన మహిళలు

ఎందరో ఆర్థిక ఇబ్బందులు తీర్చుకునేందుకు. స్వయం ఉపాధిగా టైలరింగ్ ఎంచు కుంటున్నారు. ఇంటి పనులు చక్కదిద్దుకొని ఆదాయవనరులు పెంపా దించుకునేందుకు గృహిణుల కు టైలరింగ్ దోహదపడుతోంది. టైలరింగ్ చాలామంది మహిళలు స్వయం ఉపాధిగా మలుచుకుంటున్నారు.

కుట్టు మిషను ఆవిర్భావం ఇలా..

167 ఏండ్ల క్రితం సూది దారం ఉపయోగించి చేతితో దుస్తులు కుట్టుకునేవారు. జర్మనికి చెందిన విలియమ్స్ హెరావ్ తన భార్య దుస్తులు కుట్టుకునేందుకు పడుతున్న అవస్థలు గమనించాడు. 1846లో తన దేశంలో 11 నెలలు ఎంతో కష్టపడి ఫిబ్రవరి 28వ తేదీన కుట్టుమిషన్ ను కనిపెట్టారు. అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా కుట్టుమిషన్లు వినియోగ లలోకి వచ్చాయి. అందువల్లనే ఫిబ్రవరి 28న ప్రపంచ వ్యాప్తంగా దర్జీల దినోత్సవం జరుపు కుంటారు.

డిమాండ్లు..

దర్జీలు ప్రభుత్వ ఆదరణ కోసం ఎదురు చూస్తున్నారు. టైలర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి. నివాసస్థలా లతో పాటు ఇండ్లు నిర్మించుకునేందుకు నిధులు కేటాయించాలి. చేనేతల మాదిరిగానే 50 ఏండ్ల కు పింఛన్లు, పిల్లల చదువులకు ఫీజుల చెల్లిం పుల్లో రాయితీలు, టైలరింగ్ఎప్పులకు విద్యుత్తు ఛార్జీలు విధింపులో రాయితీ కల్పించాలని దర్జీ కళాకారులు కోరుతున్నారు.

దుస్తులు కుడుతున్న దర్జీలు జీవనభృతి వర్తింపజేయాలి

27 సంవత్సరాలుగా టైలరింగ్ వృత్తిని నమ్ముకునే జీవితం సాగిస్తున్నాను. రెడీమెడ్ దుస్తులతో మా వ్యాపారానికి తీవ్రంగా గండి పడింది. రెండున్నర దశాబ్దాలుగా పని చేస్తున్నా మిగిలిందేమీ లేదు. పని ఉన్న సమయంలో వచ్చిన డబ్బులతోనే కుటుంబ అవసరాలు తీరుతాయి. పని లేకుంటే అప్పులు చేయాల్సిందే. బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులకు ఇచ్చినట్టు టైలరర్లకు కూడా జీవనభృతిని వర్తింపజేయాలి. పిల్లలకు విద్యలో రాయితీ, ఆనారోగ్య సమస్యలకు వైద్యంలో రాయితీ అందించాలి..

కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

మూడు దశాబ్దాలుగా టైలర్గా పని చేస్తున్నాను.రెడీమేడ్ దుస్తులతో గిరాకీ తగ్గింది. పని ఉన్నప్పుడు రోజుకు రూ.300 వరకు సంపాదిస్తున్నా.టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయడం లేదు.అర్హులైన పేదవారికి ఇండ్లు కట్టించి ప్రభుత్వం ఆదుకోవాలి.బ్యాంకు రుణాలు అందిస్తే టైలరింగ్ రంగం రాబోయే రోజుల్లో కొంత మెరుగ్గా ఉంటుంది. టైలర్లకు సంక్షేమ పథకాలేవీ లేకపోవడం బాధాకరం...

విక్రం టైలర్ గంజి రాజమౌళి.

తెలంగాణలో మంచి నీటి ఎద్దది వచ్చే ప్రమాదం ఉంది

తెలంగాణ శాసనమండలి చైర్మన్

నల్గొండటౌన్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాటాడుతూ గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో అల్ టైమ్ అత్యధిక రికార్డ్ స్థాయిలో ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచింది.గత పదియేండ్లు అత్యధిక వర్షపాతం నమోదు అవ్వడం వలన ప్రాజెక్టులు, చెరువులు , కుంటలు, జలకళతో నిండు కుండల కనిపించాయి. పంటలు సంవృద్ధిగా పండినవి. కానీ ఇప్పుడు దురదృష్ట వశాత్తు వర్షాలు లేవు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయి. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. శ్రీశైలం ,నాగార్జున సాగర్ ప్రాజెక్టుల్లో నీరు లేక పోవడంతో ఆయకట్టు కింద క్రాఫ్ హాలిడేలు ప్రకటించారు. ప్రస్తుతానికి అన్న దాతలు బోర్ల కింద ,బావుల కింద వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలలు ఎండిపోయాయి. బావులు ఎండిపోయాయి.పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయి. కర్ణాటక రాష్ట్రం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది.కావున తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 నుండి 20 టీఎంసిల నీటిని తీసుకువచ్చి, ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నాను. కనీసం ఒక్క తడికైనా నీటిని అందించాలని కోరుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడాలి. పంటలను కాపాడాలి.మార్చి నెల తర్వాత తెలంగాణలో మంచి నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల బాధలను ముందు గానే అర్థం చేసుకోవాలి.ఆ దిశగా చర్యలు చేపట్టాలి.బి ఆర్ యస్ పార్టీ అధిష్టానం ఎవరికీ పార్టీ టికెట్ ఇచ్చిన వారికి సహకరిస్తాం. రాజకీయాల్లో గెలుపోటములు సహజం. సమన్వయంతో పని చేస్తే ఫలితాలు వస్తాయి. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుంది.నా కుమారుడు నల్గొండ లేదా భువనగిరి నుండి ఎక్కడ ఇచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటాం అని అన్నారు.

ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలి

- ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- సుబేదారి హైస్కూల్లో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ సుబేదారిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరస్యత- అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆన్లైన్ లావాదేవీల పైన తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత అంశంపై మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత- అవగాహన పుస్తకాన్ని కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీని ప్రారంభించిన అనంతరం పాఠశాల నుంచి అదాలత్ కూడలి నుండి హంటర్ రోడ్డు మీదుగా పాఠశాల వరకూ విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీగా సాగారు.లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రఘునాథ్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం.హరి ప్రసాద్, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నెహ్రూ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల్ భవిష్యత్ పై పల్లా దృష్టి

- ప్రభుత్వ పాఠశాల్లో ఎగ్జామ్స్ కిట్ల అందజేత
- టెన్త్ స్టూడెంట్స్ 10/10 జీపీఏ సాధించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్ష

జనగామ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి): విద్యా, వైద్యం ప్రధాన ధ్యేయంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముందుకు వెళ్తున్నారు. ఓ వైపు నీలిమా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలందిస్తూనే మరో వైపు అనురాగ్ యూనివర్సిటీ ద్వారా విద్యనందిస్తున్నారు. ఇందులో భాగంగానే జనగామ నియోజవర్గ పరిధి సర్కారు స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు దృష్టి సారించారు. వారిని ప్రోత్సహించడంలో భాగంగా తన వంతుగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను అందిస్తు అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని, త్వరలో జరగబోయే పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు. విద్యార్థులు కష్టపడి కాదు..ఇష్టపడి చదవాలి: జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే విద్య వల్లనే సాధ్యం..విద్యార్థులు కష్టపడి కాదు, ఇష్టపడి చదవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండాలని, తన వంతుగా పరీక్షలకు ఉపయోగపడే విధంగా మంగళ వారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజక వర్గం లోని జనగామ, బచ్చన్న పేట, తరిగొప్పుల, నర్మెట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు.అనంతరం విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడారు. బంగారు భవితకు పునాది అయినటువంటి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని రాబోయే రోజుల్లో మీరు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే పల్లా కోరారు.

ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి

జిల్లా ఎస్ పి చందన దీప్తి

నల్గొండటౌన్, ఫిబ్రవరి 27(జనంసాక్షి) అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్టమైన చర్యలు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పని చేయాలి.అని జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు త్వరితంగా పరిష్కరిస్తూ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు.అవసరమైతే సంబంధిత న్యాయమూర్తు లను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన,సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించ కుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగ కుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,దేవరకొండ డిఎస్పీ గిరిబాబు,డి.సి.ఆర్బి డిఎస్పి సైదా, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మి నారాయణ,సి.ఐ లు మరియు యస్.ఐ లు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు డిగ్రీ కాలేజీలో కలెక్షన్ కింగ్ ?

- ఎమ్మెల్యే కష్టాన్ని ఫణంగా పెడుతూ విద్యార్థులకు సౌకర్యాలు అంటూ లక్షల్లో వసూళ్లు
- ప్రభుత్వ డిగ్రీ కాలేజీని నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ కు మేలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) : పినపాక నియోజకవర్గానికి ఉన్న ఏకైక డిగ్రీ కాలేజీలో అవినీతి రాజ్యమేలుతోంది. పర్యవేక్షించే అధికారులు, పట్టించుకునే నాథుడు లేకపోవడం, ఐదు సంవత్సరాలకు పైగా ఉన్న పరిచయాలు, స్వచ్ఛంధ సంస్థలు అందించే సాయాలు అక్రమాలు చేయడానికి కల్పతరువుగా మారాయి. డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ క్యాంప్ అంటూ లక్షల్లో డబ్బులు, క్వింటాల్లో బియ్యం వసూలు చేశారంటే విద్యార్థులకు తమ చేతనైన సౌకర్యాలు కల్పించాలని దాతలు ఎంత తాపత్రయ పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఆ సాయం చేయాలనే తపన మరొకరి జేబులు నింపు కోవాలనే కక్కుర్తి కలిగిన కలెక్షన్ కింగ్ అడ్డగోలు పనులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థ పూర్తి నిర్వీర్యం అవుతోంది. ప్రైవేట్ కళాశాల మేలు అనుకునేలా ప్రవర్తిస్తూ వారి రుణం తీర్చుకుంటున్నారనే ఆరోపణలు వినివస్తున్నాయి. ఈ నియోజకవర్గ ప్రజలకు డిగ్రీ విద్యను చేరువ చేయాలని కృషి చేసిన ప్రస్తుత శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు కష్టాన్ని భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నిర్వహణ తీరును చూసి 'శ్రీ'నివాస 'శ్రీ' నివాస అని లెంపలేసుకుంటున్నారు.

వసూళ్ల దందా..

'జనం సాక్షి' దినపత్రిక మణుగూరు డిగ్రీ కాలేజీపై రాస్తున్న వరుస కథనాలను చదువుతున్న దాతలు నాలిక కర్చుకుంటున్నారు. స్వచ్ఛంధ సంస్థలు తలలు పట్టుకుంటున్నాయి. పిల్లలకు మేలు చేయాలనే సంకల్పంతో తమకు తోచిన సాయం చేస్తే అది కూడా గద్దలా తన్నుకుపోయి కబుర్లు చెబుతున్న సదరు డిగ్రీ కాలేజీ కలెక్షన్ కింగ్ ను చూసి ఈసడించుకుంటున్నారు. ఇటీవల ఎన్ఎస్ఎస్ క్యాంప్ అంటూ అశ్వాపురం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న పిల్లలకు భోజనాల కోసం అంటూ వసూల్ రాజా చేసిన కలెక్షన్ ఏకంగా 10లక్షల పైమాటే అని సమాచారం. పలు చోట్ల బహిరంగంగా 6 లక్షలు వసూల్ చేశా అని చెప్పిన సదరు సారు. ఆంతరంగికుల వద్ద 10 లక్షలు పైగా ప్రయోజనం కలిగింది అన్నట్లు సమాచారం. అంత వసూలు చేసినా ఒక్కపూట అన్నం ముద్ద కూడా పెట్టకపోగా, పక్క మండలాలయిన అశ్వా పురం, పినపాక మండలాల్లో ఏకంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖుల వద్ద నుంచి కరపత్రం అందించి ప్లీజ్ సార్ పాపం పిల్లలు అంటూ వేలకు వేలు గుంజారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అశ్వాపురం మండలంలో ఓ ఆశ్రమ పాఠశాల టీచర్తో కుమ్మక్కై ఒక గదిలో పిల్లల కోసం దాతల నుంచి వసూలు చేసిన దాదాపు 3 క్వింటాళ్ల బియ్యం దాచినట్లు తెలుస్తోంది. ఇక కాలేజీలో ఎవరైనా వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం ఇచ్చే స్పీకర్లు, కంప్యూటర్లు, ప్రతీ సంవత్సరం యూనివర్శిటీ నుంచి నాలుగు విడుతలుగా వచ్చే మెయింటెనెన్స్ అంతా పక్కదారి పడుతున్నాయని ఆరోపణలున్నాయి.

బూడిదలో పోసిన పన్నీరులా నియోజకవర్గ పెద్ద కష్టం..

పూర్తి ఏజన్సీ నియోజకవర్గమైన పినపాకలో విద్యార్థులు ఇంటిర్మీడియట్ అనంతరం ఇతర ప్రాంతాలకు డిగ్రీ చదువు కోసం వెళ్లాల్సి వస్తుండటంతో భవిష్యత్ లో ఉత్పన్నమయ్యే సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గతంలో ఇక్కడ తన హయాంలోనే కళాశాల మంజురు చేయించారు. అనంతరం సింగరేణి షేప్ నిధులు వినియోగిస్తూ నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారు. కానీ ఎమ్మెల్యే సంకల్పానికి తూట్లు పొడుస్తూ సదరు కలెక్షన్ కింగ్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలతో కుమ్మక్కై మేలు చేకూరుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అధికారి అయి ఉండి ఎవరి దగ్గర ఎటువంటి డబ్బులు డొనేషన్ రూపంలో వసూలు చేయరాదు. అలాంటి కార్యక్రమాలకు పాల్పడితే సరెండర్ చేయడం లేదా సస్పెండ్ చేయడం వంటివి జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ కళాశాల వద్దు ప్రైవేటే ముద్దు అనుకునేలా ప్రవరిస్తూ దాతలకు జిల్లా పెద్దలు వస్తున్నారంటూ కరపత్రం అందించి లక్షలకు లక్షలు వసూళ్ల పర్వానికి తెరలేపాడని తెలుస్తోంది. కలెక్షన్ కింగ్ తీరుతో వస్తున్న చెడ్డ పేరు సాటి ఉపాధ్యాయుల కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేస్తున్న చందంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు.

రూ. 500 గ్యాస్ కావాలంటే ఇవి ఉండాల్సిందే

గైడ్‌లైన్స్ విడుదల చేసిన సర్కార్

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 27(జనంసాక్షి):
మహాలక్ష్మి పథకంలో భాగంగా మరో స్కీమ్ అమలుకు శ్రీకారం చుట్టింది తెలంగాణ సర్కార్ (Telangana Government). రూ. 500 గ్యాస్ సిలిండర్ స్కీమ్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ క్రమంలో రూ. 500 గ్యాస్ పథకానికి సంబంధించి గైడ్‌లైన్స్ విడుదల చేశారు. ఈ నిబంధనల ప్రకారం.. పథకం అమలు ఎలా చేస్తారు? ఎవరు ఈ పథకానికి అర్హులు? వంటి కీలక వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..

మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చే స్కీమ్‌కి సంబంధించిన జీవో జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం.సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం మూడు క్రైటీరియాలను ప్రకటించింది ప్రభుత్వం.సబ్సిడీ సిలిండర్ కోసం ప్రజాపాలనలో అప్లై చేసిన వారి లిస్ట్ ఆధారంగా 39.5 లక్షల లబ్ధిదారులను గుర్తించారు.ఈ పథకానికి అర్హులుగా తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. మూడు సంవత్సరాల వినియోగాన్ని పరిగణలోకి తీసుకొని.. దాని యావరేజ్ ఆధారంగా సంవత్సరానికి సిలిండర్స్ కేటాయిస్తారు. వినియోగదారులు తొలుత మొత్తం డబ్బు చెల్లించి సిలిండర్ తీసుకోవాలి. ఆ తరువాత వినియోగదారుల ఖాతాలోకి తిరిగి సబ్సిడీ అమౌంట్ జమ చేస్తారు. గ్యాస్ సబ్సిడీని ప్రభుత్వం నేరుగా OMC సంస్థలకు ఇవ్వనుంది. సంస్థల నుంచి DBT ద్వారా వినియోగదారులకు నగదు చెల్లింపు చేస్తారు.జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో ఈ పథకాన్ని మానిటరింగ్ చేయనుంది ప్రభుత్వం.భవిష్యత్తులో వినియోగదారుల నుంచి కేవలం రూ. 500 చెల్లించేలా ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం.48 గంటల్లోనే వినియోగదారుల అకౌంట్‌లోకి సబ్సిడీ అమౌంట్ ట్రాన్స్ఫర్ అయ్యేలా ఏర్పాట్లు చేశారు.

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి

అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖా అధికారులకు ఏర్పాటు చేసిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలిసారిగా పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు హాజర వుతున్నందున, విద్యార్థులలో పరీక్షల వ్యవస్థ పై విశ్వాసం కలిగేలా పరీక్షల నిర్వహణ ఉండాల న్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుండి 10,148 మంది, ప్రయివేటు పాఠశాలల నుండి 6,429 మంది, ప్రయివేటుగా 279 మంది, మొత్తంగా 16,577 మంది పరీక్షలు వ్రాయనున్నట్లు, వీరిలో 8,532 మంది బాలురు, 8,045 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 97 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసి, 97 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 98 మంది శాఖా అధికారులు, 1,983 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 53 జోన్లుగా, 6 రూట్లుగా విభజించి, 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 97 సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించాలన్నారు. కనీస మందులతో ఏఎన్ఎం, పారా మెడికల్ సిబ్బంది అందుబాటు లో ఉండాలన్నారు. వాటర్ బాయ్ నుండి చీఫ్ సూపరింటెండెంట్ వరకు పరీక్షల విధుల్లో ఉన్న వారందరూ ఐడి కార్డులు ధరించాలన్నారు. 18 మార్చి నుండి పదో తరగతి పరీక్షలు జరుగ నున్నట్లు, ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రా ల వద్ద త్రాగునీరు, కనీస మౌళిక సనుపాయాల కల్పన చేయాలన్నారు. ఇన్విజిలేటర్లు పరీక్షకు ఒక గంట ముందుగా చేరుకోవాలన్నారు. ఉదయం 9.35 నిమిషాల తర్వాత పరీక్షకు అనుమతించ వద్దని ఆయన తెలిపారు. విద్యార్థు లు, అధికారులు, సిబ్బంది అందరికి ప్రిస్కింగ్ చేపట్టి, తనిఖీలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలో విధుల నిర్వహణ అధికారులకు సంబంధించి బంధువులు ఎవ్వరు పరీక్షలు వ్రాయట్లేదని ధ్రువీకరణ తీసుకోవాల న్నారు. ఇన్విజిలేటర్లకు లాటరీ పద్ధతి ద్వారా గదుల కేటాయింపు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతిం చవద్దని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రంలోని ప్రతి పేజీలో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్ వ్రాయించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండా లన్నారు. గోడ గడి యారం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రశ్నాపత్రాలు సిసి కెమెరాల నిఘాలో తెరవాలన్నారు. ఎక్కడ ఎటువంటి చిన్న తప్పిదం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకో వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, విద్యా శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనా, మండల విద్యాధి కారులు శ్రీనివాసరావు, రాములు, ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, నారాయణ, చీఫ్ సూపరింటెం డెంట్లు, శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగవ రోజు కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలు

పెన్ పహాడ్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :
మండల పరిధిలోని చేదెళ్ల గ్రామంలో గత మూడు రోజులుగా గత మూడు కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులు సమర్పించుకున్నారు, అదేవిధంగా తెలుగు రాష్ట్రాల కబడ్డీ క్రీడలు రెండవ రోజు కొనసాగుతున్నాయి ఈ క్రీడలు క్రీడాకారులకు దేహ దారుఢ్యం మానసిక కోల్లాసం పెంపొందిస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారామరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దేశ గాని రాజీవ్ గాంధీ, కోశాధికారి జాల సైదులు, కార్యదర్శులు గొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, నాయకులు బిజీగా గోపి, కీర్తి వెంకట రావు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, దొంతగాని రాంబాబు, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, మడ్డి అంజిబాబు, వరి కళ్ళు శ్రీను, వెన్న సైదిరెడ్డి, గొట్టిపర్తి గోపయ్య, పందుల నాగరాజు, గొల్ల గోపుల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు చాలా కీలకమైనవి పొరపాట్లకు తావివ్వరాదు..

నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ వి.పి. గౌతమ్ సమీక్ష

ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
ఎన్నికల నోడల్ అధికారులు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు చాలా కీలకమైనవని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చేపట్టా లని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది డాటా నమోదు పూర్తి చేయాలన్నారు. అన్ని విభాగాల వారికి శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఎన్నికలకు కావాల్సిన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేయాలన్నారు. రూట్ అధికారులు, సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. పోలీస్ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇవ్వాలన్నారు. కేంద్రీకృత రిషిప్షన్ ఏర్పాటుచేస్తున్నట్లు, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటు ఉండాలని, పోలింగ్ కేంద్రం బయట ఎన్ని పోలింగ్ కేంద్రాలకు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలో కార్యాచరణ చేయాలన్నారు. ఇవిఎం లు, ఎన్నికల సిబ్బంది రవాణాకు పటిష్ట ప్రణాళిక చేయాలన్నారు. వాహనాలకు జిపిఎస్ సిస్టం అమర్చి, వాటిని ట్రాక్ చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. గత ఎన్నికల్లో ఓటర్ టర్నోవర్ తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్వే చేపట్టి, ఓటింగ్ పెరిగేలా ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఖర్చు నియంత్రణ పై పర్యవేక్షణ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ఎస్టి, వివిటిల ఏర్పాటుచేసి, శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా పెయిడ్ న్యూస్, ప్రకటనల ఖర్చును వ్యయ నియంత్రణ కమిటీకి ఎప్పటికప్పుడు పంపాలని, ప్రెస్ మీట్స్ నిర్వహణ, సమాచార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లా కంట్రోల్ రూమ్ ను 24%ఈ%7 నిర్వహించాలని, ఫిర్యాదులు, సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలుచేయాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి

జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండటౌన్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అని జిల్లా యస్పి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నూతన వాహనాలను సమకూర్చడంలో మరియు ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారి కి తెలియజేశారు వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవా లని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని తెలియజేశారు.

నాడు మాట ఇచ్చారు.. నేడు నెరవేర్చారు..

వేపకుంట్ల గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల..

రఘునాథ పాలెం ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
త్రాగడానికి నీరు అల్లాడుతున్న రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామ ప్రజల ఇబ్బందులను గ్రామ కాంగ్రెస్ నాయకులు ,మండల యస్సీ సెల్ అధ్యక్షుడు అర్వికట్ల ప్రేమ్ కుమార్,బండి నాగేశ్వర రావు, ఆర్వికట్ల సుధీర్,చల్లగుండ్ల శ్రీనివాసరావు. ఉప్పెర్ల రామయ్య ఆధ్వర్యంలో గత పదిహేను రోజుల క్రితం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి త్రాగు నీటి ఎద్దడిపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందదానికి సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను తీర్చాలని ఆదేశించారు.మంత్రి తుమ్మల ఆదేశానుసారం నేడు వేపకుంట్ల గ్రామంలో 7.5 హార్స్ పవర్ బోర్ మోటార్,పైపులను అమర్చడం జరిగింది దీనితో గ్రామ ప్రజలు అడిగిన వెంటనే మా దాహార్తిని తీర్చిన మంత్రి తుమ్మల కి,అధికారులకు రుణపడి ఉంటామని, గ్రామ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు

మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి,27 (జనంసాక్షి):
మిర్చి కొనుగోలు విషయమై రైతులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ మంగళ వారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, మిర్చి కొనుగోళ్ళను తనిఖీ చేశారు. మిర్చి రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంత మేర దిగుబడి వచ్చింది, ఎంత ధర వస్తుంది అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యమైన మిర్చికి ధర తగ్గిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. జెండా పాట రూ. 21,400 వేలు ఉందన్నారు.ధాన్య కొనుగోలులోలా మిర్చి కొనుగోలులో తేమ శాతంపై చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యత పేరుపై రైతులను ట్రేడర్లు నష్టపరిస్తే చర్యలు తప్పవని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, పిడి ఎంఐపి రమణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్, ఏఇఓ షిరణ్మయి అధికారులు తదితరులు ఉన్నారు.

పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

రెండు నెలలలో కోటి నలబై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా మోసం
నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షలు ఫ్రిజ్
బాధితుల ఖాతాలోకి రిఫండ్ అయిన ఆరు లక్షలు
ఫోన్‌కాలర్ నుంచి వచ్చిన ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దు
సైబర్‌నేరగాళ్ల మాయలో పడి మోసపోతే. సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయండి :పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మంజిల్లా బ్యూరో,ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
ఇటీవల ఆన్‌లైన్ మోసాలకు సంబంధించి కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సైబర్ మోసగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అమాయకులను బురిడీ కొట్టిస్తూ అనేక రకాలుగా నేరాలకు పాల్పడుతున్నారనితెలిపారు. ఈ ఏడాది ఇప్పటికే 292 ఫిర్యాదు వచ్చాయని తెలిపారు. కోటి నలబై లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా బాధితులు మోస పోయినట్లు తెలిపారు. ఇందులో నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా 25 లక్షల వరకు ఫ్రిజ్ చేసినట్లు తెలిపారు. పోగొట్టుకున్న నగదు తిరిగి బాధితుల ఖాతాలోకి ఆరు లక్షల రూపాయలు వెళ్లినట్లు తెలిపారు.పెరిగిపోతున్న టెక్నాలజీకి తగ్గట్టుగానే ఖాతాల్లోని డబ్బులు దోచుకోవడమే కాకుండా... ఫోన్లలోని రహస్య సమాచారాన్ని సైతం తస్కరిస్తారని పెర్కొన్నారు. కేవలం అవగాహనలేమి కారణంగా వ్యక్తిగత గోప్యత, భద్రత కోల్పోతున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే ...మాత్రం వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా మీ ఖాతాలో తిరిగి మీ నగదు పొందే అవకాశం వుంటుందని సూచించారు.తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీఎస్‌సీఎస్‌బీ) ఆధ్వర్యంలో 24/7 ఈ కాల్‌సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సెంటర్‌కు వచ్చే కాల్స్‌ను మేనేజ్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీ సాఫ్ట్‌వేర్‌ను పోలీసులు ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చే కాల్స్ నేరుగా అక్కడ పనిచేసే సిబ్బందికి వెళు ్తంటాయని తెలిపారు. ఈ కాల్ సెంటర్‌కు ఆయా బ్యాంకుల రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్‌లు అనుసంధానమై ఉంటాయని. సైబర్‌నేరాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, తమ వైపు నుంచి తక్షణ చర్యలు తీసుకునేందుకు రిస్క్‌మేనేజ్‌మెంట్ టీమ్స్‌ను అందుబాటులో ఉంటాయని తెలిపారు. దీంతో కాల్‌సెంటర్ నుంచి సమాచారం వెళ్లగానే.. ఆయా బ్యాంక్ రిస్క్ మేనేజ్‌మెంట్ టీమ్స్ అప్రమత్తమై బ్యాంకు ఖాతాల ఆధారంగా డబ్బు ఎక్కడికి వెళ్లిందనే విషయాన్ని గుర్తించి, ఆ ఖాతాలను ఫ్రీజ్ చేస్తారని తెలిపారు. నేరగాళ్లు ఆ ఖాతాల్లో నుంచి డబ్బు డ్రా చేయకుండా ఉంటే.. అందులో ఉండే నగదు కూడా ఫ్రీజ్ అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అప్లికేషన్స్ మోసాలు, ఆన్‌లైన్ జాబ్ మోసాలు, కస్టమర్ కేర్ మోసాలు, క్రెడిట్ , డెబిట్ కార్డ్ మోసాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో, ఆధార్ ప్రామాణీకరణ మోసాలు ఇలా అనేక రకాలుగా మోసం చేసినట్లు తెలిపారు. ఇప్పటికి సైబర్ క్రైమ్ పోలీసులు అనేక కార్యక్రమాల ద్వారా యువతకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

కుక్క దాడిలో.. చిన్నారికి తీవ్రగాయాలు..

తుంగతుర్తి ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
మండల పరిధిలోని కాశితండాలో మంగళవారం కుక్క చేసిన దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కాశీతండాకు చెందిన షేక్.సలీం కుమార్తె షేక్.మఫిజ పాఠశాల నుంచి వచ్చి ఆరు బయట ఆడుకుంటుండగా అకస్మాత్తుగా కుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానిక ఏరియా ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకురావడంతో సిబ్బంది చికిత్స అందించారు. ఇప్పటికైనా అధికారులు కుక్కలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

సుజాతనగర్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి):
సుజాతనగర్ ఎంపీపీ భూక్య విజయలక్ష్మి పై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఎట్టకేలకు నెగ్గింది ఈనెల 7వ తేదీన కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ను కలిసి సుజాతనగర్ ఎంపీపీ పై ఆరుగురు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానాన్ని అందజేశారు మంగళవారం సుజాతనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అవిశ్వాస తీర్మానంలో మొత్తం 8 మందిలో ఆరుగురు ఎంపీటీసీలు డిఆర్ఓ రవీంద్రనాథ్ ఎంపీడీవో వెంకటలక్ష్మి సమక్షంలో అవిశ్వాస తీర్మానం జరిగింది వైస్ ఎంపీపీ బానోత్ అనిత గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం సీతంపేట ఎంపీటీసీ భూక్య పద్మ సుజాతనగర్ ఎంపీటీసీ బత్తుల మానస సర్వారం ఎంపీటీసీ భానోత్ విజయకుమార్ కోమటపల్లి ఎంపీటీసీ మూడు గణేష్ కో ఆప్షన్ సభ్యులు మీరాభిహాజరయ్యారు ఎంపీపీ గా ఉన్న భూక్య విజయలక్ష్మి ఎంపీటీసీ పెద్దమల్ల శోభారాణి హాజరు కాలేదు దీంతో కోరం పూర్తవక అధికారులు అవిశ్వాసం నెగ్గినట్లుగా ఇంచార్జ్ డిఆర్ఓ రవీంద్రనాథ్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి లు మాట్లాడుతూ తాను ప్రజా ప్రతినిధిగా గెలిచినప్పటి నుంచి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని మండల అభివృద్ధి జరగడానికి సహకరించడం లేదని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు తదుపరి నూతన ఎంపీపీగా ఎవరు ఉంటారనేది ఇంకా నిర్ణయించలేదని వివిధ పార్టీల నిర్ణయం ప్రకారం జరుగుతుందన్నారు.ఎంపీపీ పదవిపై అవిశ్వాసం ఏం జరుగుతుందోనని సుజాతనగర్ మండలంలో వివిధ పార్టీల నాయకులు రాజకీయ విశ్లేషకులు ఉత్కంఠగా ఎదురు చూశారు అవిశ్వాస తీర్మానం జరిగే ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ పెద్దన్నకుమార్ ఎస్సై జుబేదా బేగం పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.

యువత చెడు వ్యసనాలకు గురికావద్దు

- **జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**
- **ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ని ఆకస్మిక తనిఖీ**

ఆళ్లపల్లి ఫిబ్రవరి27(జనం సాక్షి)
యువత చెడు వ్యసనాలకు గురి కావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు.మంగళవారం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులు, తదితర విషయాలపై స్థానిక ఎస్సై రతీష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ.. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని , నేర నియంత్రణలో కీలక భూమిక పోషించాలని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో యువత చెడు వ్యసనాలకు గురికాకుండా వారిలో పరివర్తన తెచ్చే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసించే గిరిజనుల సమస్యలు తెలుసుకోవాలని వెంటనే ఆ సమస్యలు పరిష్కరించేందుకు డిపార్ట్మెంట్ తరఫున కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి చంద్రభాను, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ,ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సుందర్ పిచాయ్‌కు 'జెమినీ' గండం!



గూగుల్ తన బార్డ్ చాట్‌బాట్‌ని ఇటీవల జెమినీగా పేరు మార్చింది. అట్టహాసంగా దీన్ని ప్రారంభించిన ప్పటికీ వరుస వైఫల్యాలు, వివాదాలతో ఈ సెర్చ్ ఇంజిన్ దిగ్గజంలో గందరగోళం చెలరేగింది. ఈ వ్యవహారం ఇప్పుడు కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ మెడకు చుట్టుకున్నట్లు కనిపిస్తోంది.

జెమిని వివాదం నేపథ్యంలో ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ తొలగింపును ఎదుర్కోవాల్సి ఉంటుందని లేదా త్వరలో పదవీ విరమణ చేయవచ్చని అంచనా వేస్తున్నట్లు ప్రముఖ ఇన్వెస్టర్, హెలియోస్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు సమీర్ అరోరా తెలిపారు. ఏఐ చాట్‌బాట్ జెమిని చుట్టూ తిరుగుతున్న వివాదాలపై ఒక యూజర్ తన అభిప్రాయాన్ని అడిగినప్పుడు అరోరా మైక్రో-బ్లాగింగ్ సైట్ 'ఎక్స్' (గతంలో ట్విటర్)లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "నా అంచనా ప్రకారం ఆయన్ను (సుందర్ పిచాయ్) తొలగించాలి లేదా ఆయనే రాజీనామా చేయాలి. ఏఐ విషయంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారు. బాధ్యతలను ఇతరులకు అప్పగించాలి" అన్నారు.

గూగుల్ ఇటీవల తన చాట్‌బాట్ బార్డ్‌ను జెమినీగా రీబ్రాండ్ చేసింది. గ్లోబల్ యూజర్ల కోసం ఈ కృత్రిమ మేధస్సు సాధనాన్ని అధికారికంగా ప్రారంభించింది. 230 కంటే ఎక్కువ దేశాలు, భూభాగాలలో విస్తరించి ఉన్న 40 భాషలలో యూజర్లు ఇప్పుడు జెమిని ప్రో 1.0 మోడల్‌తో ఇంటరాక్ట్ అవ్వొచ్చని టెక్ దిగ్గజం పేర్కొంది.ప్రారంభించిన వారంలోపే జెమినీ ఏఐకి లింక్ చేసిన గూగుల్ కొత్త ఏఐ ఇమేజ్-జనరేటర్ చుట్టూ వివాదాలు తలెత్తాయి. ఏపీ నివేదిక ప్రకారం.. ఈ ఏఐ టూల్ వైఫల్యాన్ని అంగీకరిస్తూ ఫిబ్రవరి 23న గూగుల్ క్షమాపణ చెప్పింది. ఈ ఆందోళనలను పరిష్కరించడానికి చాట్‌బాట్ ఇమేజ్ జనరేషన్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. గూగుల్ సెర్చ్ ఇంజన్, ఇతర వ్యాపారాలను పర్యవేక్షిస్తున్న సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రాఘవన్ ఒక బ్లాగ్ పోస్ట్‌లో యూజర్లకు క్షమాపణలు తెలిపారు. ఇక భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించిన ఒక ప్రశ్నకు జెమినీ ఇచ్చిన సమాధానాల్లో పక్షపాతం ఉందన్న ఆరోపణలపై ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గూగుల్‌కు నోటీసు జారీ చేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం.

గగన్‌యాన్‌కు వెళ్లే నలుగురు వ్యోమగాములు ప్రకటించిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే చంద్రయాన్ ప్రయోగాలు, ఆ తర్వాత ఆదిత్య మిషన్ తో అంతర్జాతీయంగా ఇస్రో పేరు మార్మోగుతోంది. ఈ నేపథ్యంలో గగన్ యాన్ పేరుతో మరో భారీ ప్రయోగానికి ఇస్రో ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా అంతరిక్షానికి వెళ్లే నలుగురు వ్యోమగాముల్ని ఇస్రో ఎంపిక చేసింది. వీరి పేర్లు, ఇతర వివరాలను ఇవాళ వెల్లడించింది.

గగన్ యాన్ ప్రయోగం కోసం ఇస్రో ఎంపిక చేసిన నలుగురు వ్యోమగాముల్లో గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్, గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణన్, గ్రూప్ కెప్టెన్ అంగద్ ప్రతాప్, వింగ్ కమాండర్ శుభాన్షు శుక్లా ఉన్నారు. ఈ నలుగురిని గగన్ యాన్ ప్రయోగంలో భాగంగా అంతరిక్షానికి పంపనున్నట్లు ఇస్రో ఇవాళ వెల్లడించింది. దీంతో దేశవ్యాప్తంగా వీరికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నలుగురిని ప్రధాని మోడీ ఇవాళ స్వయంగా కలిసి అభినందించారు. 2019 జూన్ లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఈ నలుగురు వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు ఇస్రో.. రష్యా అంతరిక్ష సంస్థ రాస్ కాస్మోస్ అనుబంధ సంస్థ అయిన గ్లావ్ కాస్మోస్ తో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం నలుగురు వ్యోమగాములు రష్యాలోని యూరి గగారిన్ కాస్మోనాట్ శిక్షణా కేంద్రంలో ఫిబ్రవరి 2020 నుండి మార్చి 2021 వరకు శిక్షణ పొందారు. మరోవైపు అమెరికన్ స్పేస్ ఏజెన్సీ నాసా కూడా 2024 చివరి నాటికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి మిషన్ కోసం భారతీయ వ్యోమగామికి శిక్షణ ఇస్తుంది.

గగన్‌యాన్ 3 రోజుల మిషన్ కోసం వ్యోమగాములను భూమికి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారతదేశ మానవ అంతరిక్ష ప్రయాణ సామర్థ్యాన్ని చాటి చెప్పనుంది. ఆ తర్వాత భారత సముద్ర జలాల్లో ల్యాండింగ్‌తో వాటిని సురక్షితంగా భూమిపైకి తీసుకురానున్నారు.

నెక్ గుడ్ల ధరలు	ఫామ్‌గేట్	డజన్
హైదరాబాద్	₹ 534	₹ 64
వరంగల్	₹ 536	₹ 64

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్
₹62,840 (24 క్యారెట్లు)
₹57,600 (22 క్యారెట్లు)
చెన్నై
₹58,150 (22 క్యారెట్లు)
₹46,130 (18 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹76,500

వర్ధమాన దేశాలపై కార్బన్ ట్యాక్స్ సరికాదు : సీఈఏ

వాతావరణ మార్పులను ఎదుర్కొనే దిశగా వర్ధమాన దేశాల ఉత్పత్తులపై కార్బన్ ట్యాక్స్ (సీబీఏఎం) వంటి చర్యలు విధించడం సరికాదని ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ వ్యాఖ్యానించారు. వాతావరణ పరమైన మార్పులకు సంబంధించి చర్యలు తీసుకుంటూ వర్ధమాన దేశాలు అటు సంపన్న దేశాల్లో ప్రజల ప్రాణాలు..ఆస్తులు, వ్యాపారాలు క్షేమంగా ఉండేలా కూడా చూసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. దానికి ప్రతిఫలంగా వాటిపై సీబీఏఎం వంటి చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వర్ధమాన దేశాల పట్ల సంపన్న దేశాలు సానుకూలంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ హిత చర్యలకు రుణ సదుపాయంపై ఆర్థిక వ్యవహారాల విభాగం, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాంతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సందర్భంగా నాగేశ్వరన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత్, చైనా వంటి దేశాలకు చెందిన ఉక్కు, సిమెంటు తదితర రంగాల ఉత్పత్తులపై కార్బన్ ట్యాక్స్ విధించాలని యూరోపియన్ యూనియన్ నిర్ణయించింది. ఇది 2026 జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుంది. 2023 అక్టోబర్ 1 నుంచి ట్రయల్ పీరియడ్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఉక్కు, సిమెంటు, ఎరువులు తదితర ఏడు రంగాల సంస్థలు తమ కార్యకలాపాల ద్వారా విడుదలయ్యే కర్బన ఉద్గారాల వివరాలను యూరోపియన్ యూనియన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది.

భారత ఎగుమతులకు యూరప్ కీలకమైన మార్కెట్లలో ఒకటి కావడంతో కార్బన్ ట్యాక్స్ వల్ల భారతీయ ఎగుమతిదారుల లాభాలపై ప్రభావం పడనుంది. 2022-23లో ఈయూతో భారత వాణిజ్యం 134.71 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎగుమతులు 74.84 బిలియన్ డాలర్లు, దిగుమతులు 59.87 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

దక్షిణాసియాలోనే అతిపెద్ద డిఫెన్స్ కాంప్లెక్స్?

భారత రక్షణ రంగానికి తోడ్పాటునందించేలా 'అదానీ డిఫెన్స్' మరో ముందడుగు వేసింది. అదానీ డిఫెన్స్‌కు చెందిన దక్షిణాసియాలోనే అతిపెద్దదైన మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సు ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ రాజా సుబ్రమణి పాల్గొన్నారు. రక్షణ శాఖ, యూపీ ప్రభుత్వ సీనియర్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం ఇటీవల నిర్వహించారు. భారత ఆర్మీ 2019 ఫిబ్రవరి 26న 'ఆపరేషన్ బందర్' పేరుతో పాకిస్తాన్‌లోని బాలాకోట్ ప్రాంతంపై వైమానిక దాడిని నిర్వహించింది. ఈ ఆపరేషన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సును అధికారికంగా ప్రారంభించారు. 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ సదుపాయంలో పెద్దఎత్తున మందుగుండు సామగ్రి, బుల్లెట్లు, క్షిపణులను తయారు చేయనున్నారు. కాన్పూర్‌లో ఈ క్యాంపస్ ఏర్పాటు కోసం అదానీ గ్రూప్‌కు భూమిని కేటాయించిన 18 నెలల్లోనే కార్యకలాపాలను మొదలుపెట్టడం అనేది ముఖ్యమైన అంశమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. 'రూ.3,000 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో మందుగుండు సామగ్రి, క్షిపణి తయారీ కాంప్లెక్సు ప్రాజెక్టును చేపట్టాం. దీనివల్ల 4,000 ఉద్యోగాలు ఏర్పడతాయి' అని అదానీ డిఫెన్స్ సీఈవో ఆశిష్ రాజ్‌వంశీ వెల్లడించారు.

ప్రముఖ యాప్‌లో కాల్‌రికార్డింగ్ ఫీచర్..

స్వీడిష్ కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్ ట్రూకాలర్ ఇండియాలో ట్రాన్స్‌క్రిప్షన్ కాల్ సమ్మరీని అందించే ఏఐ పవర్డ్ కాల్ రికార్డింగ్ ఫీచర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ట్రూకాలర్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ తో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ డివైజ్‌ల్లో పనిచేస్తుందని పేర్కొంది.

కొత్తగా పరిచయం చేసిన ఈ ఫీచర్ ద్వారా ఇన్‌కమింగ్, అవుట్‌గోయింగ్ కాల్స్‌ను నేరుగా ట్రూకాలర్ యాప్‌లో రికార్డ్ చేసుకోవచ్చు. కాల్ వివరాలను హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మార్చుకోవచ్చని కంపెనీ తెలిపింది. ట్రూకాలర్ బ్రాండ్ ప్రీమియం ప్లాన్‌లో భాగంగా ఏఐ ఆధారిత కాల్ రికార్డింగ్ సొల్యూషన్ కోసం నెలకు రూ.75 లేదా సంవత్సరానికి రూ.529 చెల్లించాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ రిషిత్ జున్‌జున్‌వాలా చెప్పారు.

ఆండ్రాయిడ్‌లో రానున్న అద్భుతమైన అప్‌డేట్‌లు

టెక్ కంపెనీలు తమ కొత్త మొబైల్ ఆవిష్కరణలు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ) వేదికగా ప్రపంచానికి పరిచయం చేస్తుంటాయి.అందులో భాగంగానే గూగుల్ ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం కొత్త ఫీచర్‌లను ప్రకటించింది.

గూగుల్ మెసేజ్‌లో 'జెమిని' : గూగుల్ మెసేజ్‌లను టెక్స్ట్ ద్వారా ఇతరులతో కమ్యునికేట్ చేయడానికి వినియోగిస్తుంటారు. అయితే అందులో జెమిని యాక్సెస్ చేసే అప్‌డేట్‌ను గూగుల్ అందిస్తుంది. దాంతో టెక్స్ట్ ఫార్మాట్‌లో ఏదైనా విషయాన్ని చెబితే ఫొటోలు, వీడియోల రూపంలో ఇతరులకు సందేశాలు వెళ్లే అవకాశం ఉంది. ఇది జనరేటివ్ ఏఐ ద్వారా ఎల్ఎల్ఎంలను ఉపయోగించుకుంటూ స్పందిస్తుంది.

ఆండ్రాయిడ్ ఆటో డ్రైవింగ్ కోసం ఏఐ : ఫోన్‌లో స్మార్ట్‌ఫోన్ మిర్రరింగ్ సిస్టమ్ కారు ఆటో డ్రైవింగ్‌కు ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఆ సందర్భంలో ఏదైనా టెక్స్ట్ మెసేజ్ వస్తే కొంత ప్రయాణంలో అంతరాయం కలగొచ్చు. దాంతో కొన్ని సార్లు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను నివారించేందుకు వాట్సప్‌వంటి అధికంగా వినియోగిస్తున్న యాప్‌ల్లో ఇతరులు పంపించే మెసేజ్‌లకు తగ్గట్టు స్పందించేలా ఏఐ సహాయంతో ప్రిడిక్టివ్ రిప్లైలు జనరేట్ అవుతాయి.

అంధుల కోసం కొత్త యాక్సెసిబిలిటీ ఫీచర్‌లు : కళ్లు సరిగా కనిపించని, దృష్టిలోపం ఉన్నవారు మెబైల్ ఫోన్ వినియోగించేలా గూగుల్ చర్యలు చేపట్టింది. వారికి గూగుల్ లుక్‌అవుట్ ద్వారా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాంతో ఏదైనా ప్రదేశానికి వెళితే అక్కడి ప్రదేశాలు, డైరెక్షన్లు, ఇతర వివరాలను వాయిస్ రూపంలో జనరేటివ్ ఏఐ సహాయంతో వినియోగదారులకు అందిస్తుంది.

చేతిరాతతో గూగుల్ డాక్యుమెంట్ : గూగుల్ డాక్స్‌లో చిన్న కామెంట్లను ఉపయోగించి పూర్తినోట్‌ను రాయలేము. కానీ కొత్త ఫీచర్‌తో మార్కప్‌టూల్‌ను వినియోగించి అనోటేషన్ల ద్వారా గూగుల్ డాక్యుమెంటను తయారుచేయవచ్చు.

జాతీయం అంతర్జాతీయం

సామాన్య మహిళలా అక్షతా మూర్తి

భద్రత లేకుండా బెంగుళూరులో పర్యటన

లండన్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి కుటుంబం బెంగళూరు వీధుల్లో పర్యటించింది. ఆయన తన సతీమణి సుధామూర్తి, కుమార్తె, యూకే ప్రథమ మహిళ అక్షతా మూర్తి, మనవరాళ్లతో కలిసి రాఘవేంద్ర మఠ్‌కు వెళ్లారు. సామాన్య ప్రజల వలే రోడ్డుపై దుకాణాల వెంట తిరుగుతూ మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పుస్తకాలను పరిశీలించారు. ఆ సమయంలో వారి దగ్గర్లో ఎలాంటి భద్రతా లేకపోవడం గమనార్హం. ఇప్పుడు దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. బ్రిటన్ ప్రధాని రుషి సునాక్ భార్య అక్షతా మూర్తి అన్న సంగతి తెలిసందే. ఆమె కూడా సామాన్యురాలిలా తిరుగాడారు. ఈ వీడియో సరిగ్గా ఎప్పుడు తీశారో స్పష్టత లేనప్పటికీ.. వారి నిరాడంబరతకు మరోసారి ప్రశంసలు కురుస్తున్నాయి. ఇటీవల ఇలాంటి దృశ్యమే ఒకటి వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఒక పాపులర్ ప్లేస్‌లో ఐస్‌క్రీమ్‌ను ఆస్వాదిస్తూ ఈ తండ్రీకుమార్తె కనిపించారు. నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. అలాగే ఇటీవల అక్షత ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'యాన్ అన్‌కామన్ లవ్: ది ఎర్లీ లైఫ్ ఆఫ్ సుధా అండ్ నారాయణ మూర్తి' పేరిట చిత్రా బెనర్జీ అనే రచయిత ఆ పుస్తకాన్ని రచించారు. గత ఏడాది జరిగిన జీ20 శిఖరాగ్రసదస్సులో భాగంగా తన భర్త, యూకే పీఎం రిషి సునాక్‌తో కలిసి అక్షత మనదేశంలో పర్యటించిన సంగతి తెలిసిందే.

మేడారం గ్రామంలో విషాదం

అనారోగ్యంతో పూజారి సిద్ధబోయిన దశరథం మృతి

ములుగు, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. సమ్మక్క తల్లి పూజారి సిద్ధబోయిన దశరథం అనారోగ్య కారణాలతో మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొద్ది రోజుల క్రితం దశరథం అన్న సిద్ధబోయిన లక్ష్మణరావు సైతం అనారోగ్య కారణాలతో మరణించారు. స్వల్ప వ్యవధిలోనే అన్నదమ్ముల మరణంతో మేడారం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కాగా, దశరథం మృతిపట్ల పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. స్వల్ప వ్యవధిలోనే సోదరులిద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు.

ఖాతాదారులపై ఛార్జీల దాడి

- మొండి బకాయిలపై నిర్లక్ష్యం
- బ్యాంకుల తీరుతో సామాన్యులపై భారం

ముంబయి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : దేశంలో బ్యాంకులకు రుణాలు ఎగవేసిన వారి విషయంలో ఎలాంటి చర్యలు కానరావడం లేదు. కొందరు దేశం విడిచి పారిపోయారు. వారు ఇప్పట్లో తిరిగి వస్తారని కానీ, ఎగవేసిన రుణాలను చెల్లిస్తారన్న ఆశలు మాత్రం కానరావడం లేదు. గత పదేళ్లుగా ఇది చూస్తూనే ఉన్నాం. నల్లధనం తీసుకురాలేదు. ఎగవేతదారులను పట్టి తేలేక పోయాం. ఇకపోతే కాలక్రమేణా బ్యాంకులు సామాన్యలకు దూరం అవుతున్నాయి. రకరకాల ఛార్జీలతో ఖాతాదారులను వేధిస్తున్నారు. ఎటిఎం మొదలు ఎలాంటి పనికైనా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటు న్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించక పోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. కొత్త నిధులు లభిస్తేనే రుణాల మంజూరులో వృద్ధికి దోహదం చేయనుంది. బ్యాంకుల తీరు కారణంగా బ్యాంకుల్లో డబ్బు దాచుకునేందుకు ఎవరూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఖాతాదారులకు అండగా ఉండాల్సిన బ్యాంకులు పనితీరు రానురాను వారినుంచి ముక్కుపిండి ఏ రూపంలో డబ్బులు వసూలు చేయాలో అన్న రీతిలో ఉంటున్నాయి.ఇకపోతే మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్న ట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. పెద్దనోట్ల రద్దు తరవాత ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తతమని భావిసు ్తన్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండిబకాయి దారుల పేర్లను వెల్లడించా లని గతంలో సుప్రీం ఆదేశించిన ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండిబకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగు తోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపు గా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాబై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. 2017 మార్చి 31 నాటికి బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించా మని క్రిసిల్ రేటింగ్స్ చీఫ్ వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిలితమ య్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు.

మహా అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి అజిత్‌పవార్

ముంబయి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : మహారాష్ట్ర అసెంబ్లీలో ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి అజిత్ పవార్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి 5 నెలలకు సంబంధించి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత మరోసారి బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మిగతా బడ్జెట్‌ను ప్రవేశపెడుతామని తెలిపారు. వచ్చే ఏడాది మార్చికల్లా నవీ ముంబై ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తుందని తన బడ్జెట్ ప్రసంగంలో అజిత్ పవార్ పేర్కొన్నారు. రాష్ట్రం కోసం నూతన %మీవీజు% పాలసీని రూపొందిస్తున్నామని చెప్పారు. జల్ జీవన్ మిషన్ కింద 1.47 కోట్ల ఇండ్లకు మంచినీటి కనెక్షన్‌లు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. అందరికీ ఇండ్లు పథకం కింద దివ్యాంగులకు 34,400 ఇండ్లు సమకూర్చనున్నామని వెల్లడించారు.

అదేవిధంగా ఆయోధ్య, శ్రీనగర్ నగరాల్లో మహారాష్ట్ర భవన్‌లు నిర్మించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని అజిత్‌పవార్ చెప్పారు. ఆ రెండు నగరాల్లో భూసేకరణ కోసం రూ.77 కోట్లను కేటాయిస్తున్నామని తెలిపారు. అంతేగాక స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్‌ను నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా అహల్యాబాయ్ హోల్కర్, జ్యోతిబాపూలే, లహూజీ సాల్వే తదితర మహనీయుల స్మారకాలను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదన చేస్తోందని పవార్ చెప్పారు.

టెక్నాలజీతో అమెరికా వైమానిక దాడులు

ముంబయి: 2022 నవంబర్‌లో చాట్‌జీపీటీ లాంఛ్ అనంతరం టెక్ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై హాట్ డిబేట్ సాగుతోంది. లేటెస్ట్ టెక్నాలజీని వివిధ రంగాల్లో వాడేందుకు పలువురు మొగ్గుచూపుతున్నారు. ఇక సైనిక కార్యకలాపాల్లోనూ ఏఐ వాడకం విస్తృతం కానుంది. సైనిక కార్యకలాపాల్లో ఇప్పటికే అమెరికా ఏఐ టెక్నాలజీని వాడుతోందని బ్లూంబర్గ్ రిపోర్ట్ వెల్లడించింది. ఈ నెల ఆరంభంలో మధ్య ప్రాచ్యంలో వైమానిక దాడులకు టార్గెట్లను నిర్దిష్టంగా గుర్తించేందుకు అమెరికా ఏఐ సాయం తీసుకున్నట్టు ఈ రిపోర్ట్ పేర్కొంది. యుద్ధ పరిస్థితుల్లో ఏఐ వాడకాన్ని అమెరికా సైన్యం ప్రారంభించిందని తెలిపింది. వైమానిక దాడులకు లక్ష్యాలను గుర్తించేఉదకు పెంటగాన్ కంప్యూటర్ విజన్ అల్గారిథమ్స్‌ను రంగంలోకి దించాయని ఈ కథనం పేర్కొంది. మధ్య ప్రాచ్యంలో ఈనెల 2న నిర్వహించిన మిషన్‌లో ఏఐ అల్గారిథమ్స్ సాయంతోనే 85కిపైగా వైమానిక దాడులు చేపట్టినట్టు తెలిపింది. లేటెస్ట్ టెక్నాలజీ సాయంతో ఇరాక్, సిరియాలోని రాకెట్స్, మిసైల్స్, డ్రోన్ స్టోరేజ్, మిలీషియా ఆపరేషన్స్‌ను గుర్తించి టార్గెట్స్‌పై విరుచుకుపడింది. రక్షణ విభాగంలో ఆటోమేషన్ పెంచేందుకు 2017లో ఏర్పాటైన ప్రాజెక్ట్ మావెన్‌లో భాగంగా ఎయిర్‌స్ట్రైక్స్‌కు అవసరమైన అల్గారిథమ్స్‌ను అభివృద్ధి చేసినట్టు అమెరికన్ సెంట్రల్ కమాండ్ చీఫ్ టెక్నాలజీ అధికారి మూర్ తెలిపారు.

హిమాచల్‌లో సుఖు సర్కారు

కుప్పకూలిపోవచ్చు: మాజీ సీఎం

ఢిల్లీ, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : హిమాచల్‌ప్రదేశ్‌లో సుఖ్విందర్‌సింగ్ సుఖు నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు ఏ క్షణమైనా కుప్పకూలిపోవచ్చని ఆ రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ అన్నారు. ప్రస్తుతం సుఖు సర్కారు మైనారిటీలో ఉన్నదని వ్యాఖ్యానించారు. అధికార పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి తీరుపై అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. అయితే హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలో బలపరీక్షకు బీజేపీ డిమాండ్ చేయనుందా అని మీడియా ప్రశ్నించగా.. రేపు సభలో బడ్జెట్ ప్రవేశపెడుతారని, బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటామని, అప్పటి పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కానీ, ప్రభుత్వం మెజారిటీ కోల్పోయినట్లు నాకు అనిపిస్తోందని ఆయన చెప్పారు.

ఇవాళ హిమాచల్‌ప్రదేశ్‌లో ఏకైక రాజ్యసభ స్థానానికి ఓటింగ్ జరిగింది. బీజేపీ గెలుపుపై ఆశలు పెట్టుకుంది. అసెంబ్లీలోని మొత్తం 68 మంది సభ్యులకుగాను 67 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనారోగ్య కారణాలతో కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్‌సింగ్ బబ్లూ ఓటింగ్‌లో పాల్గొనలేదు. కాగా రాష్ట్రంలోని ఏకైక రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేత అభిషేక్ మనుసింఘ్వీ, బీజేపీ నుంచి హర్ష్ మహాజన్ పోటీపడ్డారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. బీజేపీకి 25

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28.02.2024

పలు అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు

అర్బన్ మండలానికి రూ 97.10 లక్షలు

వేములవాడకు రూ 1.33 లక్షలు నిధులు మంజూరు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,వేములవాడ (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పిదప రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గములో వివిధ అభివృద్ధి పనులకు కోసం రూ 10 కోట్ల నిధులను మంజూరు చేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి చొరవతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్డీఫ్) నుండి వేములవాడ అర్బన్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల్లో భాగం గా కుల సంఘ భవనలకు,మహిళా సమైక్య భవనాల కు,పాఠశాలల్లో వివిధ అభివృద్ధి పనులకు, ప్రజలకు త్రాగునీరు సౌకర్యార్థం నూతన బోరు బావుల కు,మో టార్లకు గ్రామాల్లోని ఇతర అభివృద్ధి పనుల కొరకు రూ 97.10 లక్షల నిధులు మంజూరు కాగా,వేములవాడ మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల్లో భాగంగా కుల సంఘ భవనలకు,మహిళా సమైక్య భవనాలకు, పాఠ శాలల్లో వివిధ అభివృద్ధి పనులకు,ఇతర అభివృద్ధి పనుల నిమిత్తం రూ 1 కోటి 33 లక్షల నిధులు మంజూరయ్యా యి. నిధు ల విడుదలకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్ ప్రజలు,కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలి పారు.

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న శ్రీధర్‌బాబు, మక్కాన్‌సింగ్..

గోదావరిఖని, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) : శ్రీశ్రీశ్రీ చిర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శివుని విగ్రహ ప్రతిష్టాపనలో మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు.హైదరాబాద్ చీర్యాలలో శ్రీశ్రీశ్రీ చిర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శివుని విగ్రహ ప్రతిష్టాపన జరిగింది.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు,రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ మక్కన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్‌బాబు, శాసనసభ్యులు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాగూర్‌ను దేవస్థానం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాముడి పేరు లేకుండా పోటీ చేస్తారా..!

పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్‌కి డిపాజిట్ గల్లంతే

పొన్నంకు చరిత్ర ఉంది మరి బండి చరిత్ర ఏంటో చెప్పాలి

కాంగ్రెస్ సీనియర్ నేత, కుల సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : కసిఆర్ కుటుంబ దోపిడీపై చర్యలేవి అంతర్గతంగా బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటే పొన్నంపై బండి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ నాయకుడు గజ్జలకాంతం తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బండి సంజయ్ కి డిపాజిట్ గల్లంతవటం ఖాయమని, కాంగ్రెస్ నాయకుడు గజ్జల కాంతం జోష్యం చెప్పారు. మంగళవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.పొన్నం తల్లిని రాజకీయాల్లోకి లాగటం బండి సంజయ్ తన ఓటమిని ముందుగానే అంగీకరించినట్లుగా స్పష్టమవుతుందని ఎద్దేవా చేశారు. విద్యార్థి సంఘం నాయకునిగా, యువజన కాంగ్రెస్ ప్రతినిధిగా, పార్లమెంటు సభ్యునిగా, స్వరాష్ట్రం కోసం అలుపెరగకుండా సొంత పార్టీ పైనే దిక్కార స్వరం వినిపించిన నాయకునిగా పొన్నం ప్రభాకర్ కు చరిత్ర ఉందని, మరి బండి సంజయ్ కి ఎలాంటి చరిత్ర ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం రాముని పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఓట్ల కోసం దొంగ మొక్కులు మొక్కడమే సంజయ్ చరిత్ర అని అన్నారు. ఇక్కడ టిఆర్ఎస్, అక్కడ బిజెపి పార్టీలు కలిసి ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని సర్వ నాశనం చేశాయని ధ్వజమెత్తారు. ఈ రెండు పార్టీల నాయకులు లక్షల కోట్లు అక్రమంగా సంపాదించి, ప్రజల నెత్తి మీద అప్పుల కుంపటిని పెట్టారని మండిపడ్డారు. పైకి విమర్శలు, లోన ఆలింగనాలు అన్నట్లుగా రెండు పార్టీల వ్యవహారం కొనసాగుతోందని విమర్శించారు. ఇందుకు నిదర్శనమే లిక్కర్ స్కామ్ లో వేలకోట్ల అవినీతికి పాల్పడ్డ కెసిఆర్ కూతురు కవితను అరెస్టు చేయడం లేదన్నారు. తెలంగాణలో పదేళ్ల పరిపాలనలో 3 లక్షల కోట్లకు లెక్కలు చూపని కేసీఆర్ మీద చర్య తీసుకోకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలపై కేంద్రానికి చిన్న చూపే ఉందని విభజన హామీలు ఇప్పటికీ అమలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రాలకు, నియోజక వర్గాలకు వచ్చే నిధులను తాను తెచ్చినట్లుగా చెప్పుకునే బండి సంజయ్, వ్యక్తిగతంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంత తెచ్చాడో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం మాటలే తప్ప ఐదేళ్ల కాలంలో నయా పైసా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తేలేదని దుమ్మేత్తారు. మొదట సారి అధికారంలోకి వచ్చే ముందు బీసీ జనాభా గణిస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా జన గణన చేయని ప్రభుత్వం పై ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఏటా నిరుద్యోగ యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి నాయకులు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలోని 14 సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని, దేశంలో పునర్వైభవం సాధించబోతోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మీసాల సాయిలు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు రూ.కోటి ఇన్సూరెన్స్ చారిత్రాత్మకం

సింగరేణిలో మరిన్ని సంక్షేమపథకాలు

గోదావరిఖని, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) : సెక్రటేరియట్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మధ్య బ్యాంకులో సాలరీ ఎకౌంటు ఉన్న సింగరేణి కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద భీమా సౌకర్యంపై ఒప్పందం జరిగింది.కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని దేశంలో మరెక్కడా లేని విధంగా ఈ పథకాన్ని సింగరేణిలో మొట్టమొదటిసారిగా అమలు జరుపుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ సింగరేణిలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, కొత్త ఉద్యోగాలు కల్పిస్తామని, కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకం ఒక చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ఒప్పంద పత్రాలపై సింగరేణి సంస్థ తరపున సంస్థ చైర్మన్ ఎన్.బలరాం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి చీఫ్ జనరల్ మేనేజర్ కె.భాస్కరరావు సంతకాలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తంకుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, సింగరేణి ప్రాంతం నుండి 13 మంది ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

బీజేపీ చరిత్ర పంపిస్తున్న చదువుకోండి

జీవనరెడ్డికి బీజేపీ నాయకురాలు భోగ శ్రావణి హితవు

జగిత్యాలను ఉగ్రవాదులఅడ్డాగా మార్చింది కాంగ్రెస్సేనని వ్యాఖ్య

జగిత్యాల(జనంసాక్షిప్రతినిధి): జాతీయ కాంగ్రెస్ పార్టీ లొ హిందూ నాయకులు హిందువులమని చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితి లొ ఉన్నారని బీజేపీ రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి అన్నారు.మంగళవారం జిల్లా బీజేపీ కార్యాలయం లొ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లొ మాట్లాడుతూ జగిత్యాల జీవనరెడ్డి అంకుల్ కు బీజేపీ చరిత్ర పంపిస్తున్నాచదువు కొని మాట్లాడాలని అన్నారు రాముడు ఆడిన మాట తప్ప లేదని మోడీ హిందువులకు ఇచ్చిన మాట తప్పలేదన్నారు.40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న సినియర్ నాయకులు కొండగట్టు. ధర్మపురి దేవాలయాలు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్ననించారు. అయోధ్య రామ మందిరం గురించి ఖాన్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం విడ్డూరం అన్నారు.దేశమంతా అయోధ్య వైపు చుస్తే సోనియా, రాహుల్ రామమందిరం కార్యక్రమం ను బైకాట్ చేయడం హిందువుల మనోభావాలను దెబ్బ తీయడం కదా అని ప్రశ్నించారు. బీజేపీ చరిత్ర తెలియకుండా మాట్లాడు తున్న పెద్దలు జీవన్ రెడ్డి జగిత్యాల ను ఉగ్రవాదుల అడ్డా గా మార్చారు అన్నారు. కాంగ్రెస్ హయాంలో నే జగిత్యాల లలో నీషేధిత ఉగ్ర పార్టీ ల కార్యకలాపాలు పెరిగిన ఘటనలు ప్రజలకు తెలుసు అన్నారు. ఈ సమావేశం లొ జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆగ్రహం

ముస్తాబాద్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎంపీ బండి సంజయ్ పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ కేవలం సెంటిమెంట్ తో కరీంనగర్ ఎంపీగా గెలిచి గడచిన ఐదేళ్లలో మతం పేరుతో యువతను రెచ్చగొట్టడం తప్ప కరీంనగర్ నియోజకవర్గానికి చేసిందేమిటని ప్రశ్నించారు.గతంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ టెక్స్టైల్ పార్కులు, తెలంగాణ స్వరాష్ట్రం కోసం పార్లమెంటులో కొట్లాడి పెప్పర్ స్ప్రే దాడిని సైతం తట్టుకొని తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేసిన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోనే మీరు సంస్కారం ఏంటో తెలుస్తుందని మండిపడ్డారు.కేవలం మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మానేసి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు రాముడు అవతారమెత్తి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.వంకర భాషను మాట్లాడం మానుకొని పద్ధతిగా ప్రవర్తించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కిషన్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్,పాక్స్ డైరెక్టర్ కొండల్ రెడ్డి ఎస్సీ సెల్ బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, ప్రశాంత్ గూడెం కొండాపూర్ మద్దికుంట చీకోడు గ్రామశాఖ అధ్యక్షులు బాలయ్య రాజు, కొండల్ రెడ్డి. మచ్చ కొండయ్య ,రమేష్ మండల ఉపాధ్యక్షుడు కొమరయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్,సీనియర్ నాయకులు రాంరెడ్డి,బాల్ రెడ్డి, అనిల్,బాలరాజు,నవీన్ గౌడ్, వంశీ గౌడ్,కరుణాకర్, శ్రీనివాస్ గౌడ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎఫ్‌పై 7.6శాతం వడ్డీరేటు ఇవ్వాలని..

సీఎంపీఎఫ్ భవిష్యనిధి బోర్డు ఆర్థిక మంత్రిత్వశాఖకు సిఫార్సు చేసింది:బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి

గోదావరిఖని, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)పై 7.6శాతం వడ్డీరేటు ఇవ్వాలని ప్రత్యేక కరస్పాండెంట్ సీఎంపీఎఫ్ భవిష్యనిధి బోర్డు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేసింది.బొగ్గుశాఖ కార్యదర్శి అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సీఎంపీఎఫ్ఓ (కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) ట్రస్టీ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.7.5 శాతం వడ్డీ రేటు ప్రతిపాదన సీఎంపీఎఫ్ఓ బోర్డుకు వచ్చింది.బోర్డులో విస్తృత పరిశీలన తర్వాత, 7.6 శాతం సిఫార్సు చేయబడింది.గత ఆర్థిక సంవత్సరంలో కూడా వడ్డీరేటు 7.6 శాతం మాత్రమే కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో పెన్షన్ ఫండ్‌ను అధ్యయనం చేసిన తర్వాత, యాక్చురీ నివేదిక రూ.45వేల కోట్ల నష్టం కలిగిందని పేర్కొంది.పెన్షన్ ఫండ్‌ను ఎలా మెరుగుపరచుకోవాలో నిర్ణయించడానికి అదనపు బొగ్గుశాఖ కార్యదర్శి రూపిందర్ బ్రార్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు.జూన్‌లో జరిగే తదుపరి బోర్డు సమావేశంలో కమిటీ నివేదికను సమర్పించనుంది. కాగా, పెన్షన్ ఫండ్‌లో కోల్ ఇండియాకు టన్ను బొగ్గుకు రూ.20 ఇవ్వడంపై కూడా చర్చ జరిగింది. సీఎంపీఎఫ్ చట్టం పథకం తిరిగి రూపొందించబడుతుందని, ఇందుకోసం కమి టీని కూడా ఏర్పాటు చేశారు. పింఛన్ పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.బోర్డు సమావేశం కోల్ సెక్రటరీ,కోల్ ఇండియా చైర్మన్, సీఎంపీఎఫ్ఓ కమిషనర్ అనుబంధ కంపెనీల సీఎండీ,భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి, సీఎంపీఎఫ్ ట్రస్టీ బోర్డ్ సభ్యులు ఆశిష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రాన్స్ పోర్ట్ ఉప కమిషనర్.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : ఇటీవల జిల్లా రవాణాశాఖ ఉప కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పురుషోత్తం మంగళవారం నాడు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.వీరితో పాటు మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు రవికుమార్, చక్రవర్తి లు కలిశారు

బండి రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నాడు

అన్నానంటూ తల్లి జన్మపై మాట్లాడటం దుర్మార్గం. తల్లి ఎవరికైనా తల్లే. అలాంటి మాటలు తప్పు. బండి మాటలను మీరు సమర్థిస్తున్నారా అని నేను బీజేపీ అధ్యక్షుడిని అడుగుతున్నా. నేను అడిగిన ప్రశ్న అభివృద్ధికి సంబంధించినదైతే, అతడు మాట్లాడిన మాట నా తల్లి జన్మ గురించి. రాజకీయంగా డ్రామాలు చేస్తూ యాత్రను కొనసాగిస్తున్నాడు. తాము బీజేపీ యాత్రలు అడ్డుకోవడం లేదని, ప్రజా స్వామ్యంలో యాత్ర చేసే హక్కు ఉందన్నారు. తన తల్లి జన్మ గురించి మాట్లాడుతున్న అతని పట్ల ఒకసారి ఆలోచన చేయాలని పొన్నం ప్రజలకు తెలిపారు. బండి సంజయ్ తనపై చేసిన ఆరోపణలను బీజేపీ కేంద్ర నాయకత్వం ఆలోచించాలని అన్నారు. గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశానో ప్రజలు గమనించాలని అన్నారు. మీరు నియోజకవర్గంలో ఏం చేయలేదని ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని భయంతో కాంగ్రెస్?పై విమర్శలు చేస్తున్నారన్నారు.ఈ క్రమంలోనే గతంలో కేసీఆర్ అన్న మాటలనూ సంజయ్? ఇలాగే వక్రీకరించి రాజకీయంగా వాడుకున్నారని, ఇప్పుడు అమ్మ గురించి సంజయ్ మాట్లాడిన మాటలతో ఆయన రాజకీయ జీవితం అంతరించిపోతుందని విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు.

రామగుండం ఏరియా -1లో క్వార్టర్స్ కౌన్సెలింగ్..

గోదావరిఖని, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) : సింగరేణి రామగుండం ఏరియా -1లో విధులు నిర్వహిస్తున్న అన్ని గనులు,డిపార్ట్‌మెంట్లు, వివిధ క్యాటగిరిలలో పనిచేస్తున్న (ఎన్‌సీడబ్ల్యుఏ) క్యాటగిరి-1 నుండి క్యాటగిరి-5 ఉద్యోగులకు స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో మంగళవారం క్వార్టర్స్ కౌన్సెలింగ్ నిర్వహించారు. క్వార్టర్ కౌన్సెలింగ్‌లో డి,టి-2, ఎస్.టి.2, ఎం.డి టైప్ క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు.మొత్తం 87 క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ చేపట్టారు.క్వార్టర్‌లను అర్హత, క్యాటగిరిని, పదవిని బట్టి ఇచ్చామని అధికారులు తెలిపారు.క్వార్టర్స్ కౌన్సెలింగ్‌ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు,ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, డిప్యూటి పర్సనల్ అధికారి నరేన్ చక్రవర్తి, సీనియర్ పిఒ బంగారు సారంగాపాణి, సంక్షేమాధికారులు హనుమంతరావు,రవీందర్, గణేష్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది మధన్, అన్వేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ద్వారానే అంబేడ్కర్ ఆశయం సఫలీకృతం

ధర్మం గెలువాలంటే వర్గీకరణ జరగాలి: ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కల్వల శరత్..

గోదావరిఖని, ఫిబ్రవరి 27, (జనంసాక్షి) : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎస్సీల జాబితాలో ఉన్న ప్రతి కులానికి విద్య..ఉద్యోగ..సంక్షేమ.. రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాలనే లక్ష్యంతో రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించారని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కల్వల శరత్ అన్నారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఏడు దశాబ్దాలుగా రిజర్వేషన్లు ఎస్సీలలోని మెజారిటీ కులాలకు అందలేదని, ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి అన్ని కులాలకు అందుబాటులోకి తీసుకురావాలని కల్వల శరత్‌మాదిగ అన్నారు.ఏడు దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన పాలకులు ఎస్సీల మధ్య అంతర్గతంగా పెరిగిన అసమానతలను తొలగించే ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు.రిజర్వేషన్లు దోచుకునే వర్గాలకే వత్తాసుపలికారు కానీ,ఎస్సీలలో వెనుకబడిన కులాల వైపు కన్నెత్తి కూడా చూడలేదని అన్నారు.మంద కృష్ణ మాదిగ దండోరా ఉద్యమం స్థాపించిన అనంతరం మాదిగ, ఉప కులాల ప్రజలకు జరిగిన అన్యాయం వెలుగులోకి వచ్చిందని అన్నారు. మొదటి దశలో పెద్ద ఎత్తున పోరాటం చేసి వర్గీకరణ సాధించుకుంటే కొంత మంది స్వార్థపరులు సుప్రీంకోర్టుకు వెళ్లి రద్దు చేయించారని అన్నారు.ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదని, ధర్మమైందని, సమాజం యావత్తు అంగీకరించిందని, కనుక ధర్మం గెలవాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు పోరాటం ఆగదని అన్నారు. ప్రస్తుతం ఉద్యమాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామని,ఈ నిర్మాణంలో పెద్దఎత్తున మాదిగ, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

5న 'ఖని'కి మంద కృష్ణ మాదిగ..

మార్చి 5వ తేదీన మంద కృష్ణ మాదిగ గోదావరిఖనికి వస్తున్నారని శరత్ తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్యకార్యకర్తల సమావేశం పట్టణ కేంద్రంలో జరుగుతుందన్నారు.సమావేశానికి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని చందు, పొట్ల రమేశ్, మడిపల్లి దశరథం, పల్లె బాపు, దాసరి కిషన్, కాంపెల్లి శ్రీనివాస్,కాసిపేట రాజయ్య, మాతంగి కుమార్, ఇరుగురాల శివకుమార్, అడ్లూరి రాములు, పుల్లూరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో నేటినుంచి ఇంటర్ పరీక్షలు

నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించనున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు-1,521 మంది; ఫ్లయింగ్ స్క్వాడ్-75 మంది; సిట్టింగ్ స్క్వాడ్ - 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు.

ఇందూర్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

బోధన్(జనంసాక్షి): బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్లో పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్ డిస్ట్రిక్ గవర్నర్ లక్ష్మి మాట్లాడుతూ, తల్లిదండ్రులు విద్యార్థులను క్రమశిక్షణతో సెంచాలని చక్కని నడవడిక నేర్చాలని చెప్పారు. వారినీ సెల్ ఫోన్, టీవిలకు దూరంగా ఉంచి ప్రేమ, ఆప్యాయలతో పెంచినట్లైతే ఉత్తమ పౌరులుగా రూపొందుతారని వివరించారు. తద్వారా వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని వివరించారు. ఈ సందర్భంగా సంస్థ కరస్పాండెంటన్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారిని భవిషత్తులో ఎదుర్కోనున్న పెను సవాళ్ళకు ధీటుగా తీర్చి దిద్దుతున్నామని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు లయన్ అమర్ నాథ్ రావు, లయన్ నర్సింహ రాజుగ, లయన్ మర్రి ప్రవీణ్, లయన్ బసవే- శ్వర రావు, లయన్ శ్రీనివాస్ రావు, లయన్ నర్సింహ రెడ్డి, లయన్ సూర్యనారాయణ, లయన్ లావణ్యలక్ష్మి, మండల విద్యాధికారి. నాగనాథ్

ఐపీఎల్ 2024కు విరాట్ కోహ్లీ డౌటే!

గత కొన్ని రోజులుగా టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ జట్టుకు దూరంగా ఉంటు న్న విషయం తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న అయిదు టెస్టుల సిరీస్‌కు అతడు దూరమయ్యాడు. అయితే ప్రస్తుతం లండన్‌లో ఉంటున్న విరాట్.. వచ్చే నెలలో ఆరంభమయ్యే ఐపీఎల్ 2024లో ఆడుతాడా? లేదా? అని ఇప్పుడు అందరి మెదడలను తొలుస్తున్న ఏకైక ప్రశ్న. దీనిపై భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో సునీల్ గవాస్కర్ పాల్గొనగా.. 'ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ.. త్వరలోనే ఐపీఎల్ 2024లో ఆడనున్నాడు. బ్రేక్ తర్వాత ఆడుతున్న విరాట్ పరుగుల దాహంతో ఉంటాడా?' అనే ప్రశ్న ఎదురైంది. ఈ ప్రశ్నకు గవాస్కర్ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చాడు. 'ఏవో కారణాలతో విరాట్ కోహ్లీ ఇప్పుడు ఆడట్లేదు. ఐపీఎల్ 2024 అయినా ఆడతాడా?. ఐపీఎల్ కూడా ఆడడేమో' అని సన్నీ అన్నాడు. ప్రస్తుతం లిటిల్ మాస్టర్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ దంపతులు రెండోసారి తల్లిదండ్రులైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 15న లండన్‌లోని ఓ ఆసుపత్రిలో అనుష్క పండంటి మగబిడ్డకు జన్మినిచ్చారు. ఈ విషయాన్ని కాస్త ఆలస్యంగా విరాట్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. తమ కుమారుడికి అకాయ్ అని నామకరణం చేసినట్లు కూడా తెలిపాడు. ప్రస్తుతం కోహ్లీ తన కుటుంబంతో కలిసి లండన్‌లో ఉన్నాడు.మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ఇంకా చాలా సమయం ఉంది. ప్రస్తుతం లండన్‌లో ఉన్న విరాట్ కోహ్లీ.. త్వరలో భారత్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభానికి ముందు బెంగళూరు ఏర్పాటు చేసే సన్నాహక శిబిరంలో అతడు పాల్గొనవచ్చు.

నన్ను నిరంతరం వెన్ను తట్టిన ద్రావిడ్

గెలుపు తరవాత శుభ్‌మన్ గిల్ ఆసక్తికర వ్యాఖ్య

ముంబై, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : నాలుగో టెస్టులో విజయం సాధించి టీమ్‌ఇండియా సిరీస్ సొంతం చేసుకున్న సందర్భంగా భారత యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తనను నిరంతరం ప్రోత్సహించేది ఆయనే అంటూ ద్రవిడ్ చెప్పిన మాటలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశాడు. మీరు కాకపోతే ఎవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు- రాహుల్ ద్రవిడ్ అని అందులో ఉంది. ఈ సిరీస్‌కు ముందు గిల్ గత 12 ఇన్నింగ్స్‌లో కనీసం అర్ధ శతకం కూడా చేయలేక పోయాడు. వరుసగా విఫలమవుతూ వచ్చాడు. అనేక శుభారంభాలను పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. అయినా కోచ్ రాహుల్ ద్రవిడ్ అతడికి అండగా నిలిచారు. అనంతరం వైజాగ్ టెస్టులో సెంచరీ చేసి తిరిగి గాడిన పడ్డ గిల్ ఆ తరువాత మూడో టెస్టులో 90 పరుగులతో పాటు తప్పక గెలవాల్సిన కీలకమైన నాలుగో టెస్టులో ఒత్తిడిని ఎదుర్కొంటూ అర్ధశతకం తో జట్టును గెలిపించాడు. దీనిపై పలువురు ఆటగాళ్లు అతడిని ప్రశంసిస్తు న్నారు. ఈ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ 48 సగటుతో 342 పరుగులు చేశాడు. 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు తర్వాత గిల్ నిలకడగా ఆడలేకపోయాడు. ఈ సంవత్సరంలో 10 ఇన్నింగ్స్‌లో 43 సగటుతో 388 పరుగులు చేశాడు. రాంచీ టెస్టులో 120 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన కీలక దశలో ఒత్తిడిని తట్టుకుని అర్ధశతకంతో జట్టును గెలిపించాడు.

33 బంతుల్లోనే సెంచరీ..

11 ఫోర్లు, 8 సిక్స్‌లతో ఊచకోత

నమీబియా ఆటగాడు జాన్ నికోల్ లోఫ్టీ టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. కేవలం 33 బంతుల్లోనే మెరుపు సెంచరీ చేసి అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఆతిథ్య నేపాల్‌తో కీర్తిపూర్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో ఈ రికార్డును అందుకున్నాడు. అంతకుముందు ఈ ప్రపంచ రికార్డు నేపాల్ జట్టుకు చెందిన కుషాల మల్లా పేరిట ఉంది. ఆసియా క్రీడల మ్యాచ్‌లో మంగోలియాపై కుశాల్ కేవలం 34 బంతుల్లోనే సెంచరీ చేశాడు. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో జాన్ నికోల్ లాఫ్టీ నేపాల్ ఆటగాడి పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం విశేషం. కేవలం 33 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేయడం ద్వారా టీ20 క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్లేయర్ గా జాన్ నిలిచాడు. 11వ ఓవర్ లో క్రీజులోకి వచ్చిన నికోల్ లాఫ్టీ శివాలెత్తాడు. . మైదానం అంతా సిక్స్‌లు, ఫోర్ల వర్షం కురిపించాడు. నేపాల్ బౌలర్లను చీల్చి చెండాడుతూ కేవలం 33 బంతుల్లోనే అద్భుత సెంచరీ సాధించి సరికొత్త చరిత్రను లిఖించాడు. ఓవరాల్ గా 36 బంతులు ఎదుర్కొన్న నికోల్ లాఫ్టీ 8 భారీ సిక్సర్లు, 11 ఫోర్లతో 101 పరుగులు చేసి అవుటయ్యాడు. జాన్ మెరుపు సెంచరీ కారణంగా నమీబియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. 207 పరుగుల కఠినమైన లక్ష్యాన్ని ఛేదించిన నేపాల్ జట్టు 18.5 ఓవర్లలో 186 పరుగులకే ఆలౌటైంది. దీంతో తొలి టీ20లో నమీబియా 20 పరుగుల తేడాతో విజయం సాధించింది.

ఎవరైనా గెలవడానికే ఆడుతారు

ఓటమిపై బెన్‌స్టోక్స్ సమాధానం

రాంచీ, ఫిబ్రవరి 27 : భారత్‌లో టెస్టు సిరీస్ కోల్పోవడంతో బజ్‌బాల్ ఆటపై వస్తున్న విమర్శలను ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ ఖండించాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌లో తొలి టెస్టులో 28 పరుగుల తేడాతో విజయం సాధించిన ఇంగ్లాండ్ వరుసగా మూడు టెస్టుల్లో ఓటమిపాలై సిరీస్ కోల్పోయింది. రాంచీ టెస్టు అనంతరం జరిగిన మీడియా సమావేశంలో దూకుడుగా ఆడటం వల్లే ఓడిపోతున్నారా అని అడిగిన ప్రశ్నకు స్టోక్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. 'దూకుడుగా ఆడటం అంటే ఏమిటి? ప్రతి ఒక్క జట్టు గెలవాలనే బరిలో దిగుతుంది. మా విజయానికి ఉత్తమ మార్గం ఏది అనుకంటే ఆ వ్యూహాన్నే అనుసరిస్తాం. విజయం సాధిస్తే ఎవరూ ఏం మాట్లాడరు. కానీ ఫలితం మరోలా వస్తే విమర్శలు మొదలౌతాయి. మా వ్యూహాల వల్లే ఓడిపోయాం అని ఎవరైనా అంటే నేను దాన్ని ఖండిస్తాను'అని అన్నాడు. కోచ్ బ్రెండన్ మెకల్లమ్ , కెప్టెన్ బెన్ స్టోక్స్ సారధ్యంలో ఇంగ్లాండ్ సిరీస్‌ను కోల్పోవడం ఇదే తొలిసారి. బజ్‌బాల్ వ్యూహంతోనే ఇంగ్లాండ్ జట్టు స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాపై, పాకిస్తాన్‌ను వారి సొంత గడ్డపై ఓడించి సిరీస్‌లు గెలుచుకుంది. గతేడాది యాషెస్ సిరీస్‌లోనూ 2-2తో డ్రాగా ముగించింది. బజ్‌బాల్ ఆటతో సిరీస్ కోల్పోవడం ఇదే మొదటిసారి. కానీ మేము ఇంకా చాలా సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఓడిన జట్టులో కొంత నిరాశే ఉంటుంది. మేము తిరిగి పుంజుకుంటాం' అని స్టోక్స్ అన్నాడు. నాలుగో టెస్టులో ఓటమిపాలైన తర్వాత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఇంగ్లాండ్ 8వ స్థానానికి పడిపోయింది. నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ తక్కువ స్కోరుకే కుప్పకూలడంతో భారత్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

షమీ మోకాలికి సర్జరీ విజయవంతం

భారత స్టార్ పేసర్ మహమ్మద్ షమీ మోకాలికి జరిగిన సర్జరీ విజయవంతమైంది. అతడు కోలుకోవడానికి కనీసం మూడు నెలల సమయం పడుతుంది. దీంతో ఐపీఎల్ 2024కి పూర్తిగా దూరం కానున్న షమీ జూన్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు అందుబాటులో ఉండటం అనుమానమే. నా మోకాలికి జరిగిన ఆపరేషన్ విజయవంతమైంది. తిరిగి మైదానంలో అడుగు పెట్టడానికి ఎదురు చూస్తున్నాను. కానీ కోలుకోవడానికి సమయం పడుతుంది' అని ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపాడు. వరల్డ్‌కప్ 7 మ్యాచుల్లో 24 వికెట్లు పడగొట్టి జట్టు ఫైనల్‌కు వెళ్లడంలో కీలక పాత్ర పోషించిన షమి చివరగా ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్ ఫైనల్‌లో ఆడాడు. అనంతరం గాయం బారిన పడి చికిత్స కోసం ఇంగ్లాండ్ వెళ్లాడు. ఆ తర్వాత పూర్తిగా జట్టుకు దూరమై ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 సిరీస్, దక్షిణాఫ్రికా టూర్, ప్రస్తుతం స్వదేశంలో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌కు అందుబాటులోకి రాలేదు.

జైస్వాల్ దెబ్బకు 92 ఏళ్ల రికార్డు బ్రేక్!

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న 5 టెస్టుల సిరీస్‌ను 3-1తో టీమిండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో కుర్రాళ్లు కలిసికట్టుగా భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించారు. ఇక ఈ సిరీస్‌లో బజ్‌బాల్‌ను ఓ ఆట ఆడేసుకున్నాడు టీమిండియా ఓపెనర్, యంగ్ ప్లేయర్ యశస్వి జైస్వాల్. బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ.. అరుదైన రికార్డులను అన్నీ కూడా తన సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా మరో ఘనత సాధించాడు జైస్వాల్. ఇప్పటిదాకా జైస్వాల్ ఆడింది 8 టెస్టులు. ఇక ఈ మ్యాచ్‌ల్లో అతడు ఏకంగా 971 పరుగులు చేశాడు. ఈ ఫీట్ సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీకి కూడా సాధ్యం కాలేదు. ఈ రికార్డు సాధించి ఆల్‌టైం దిగ్గజ క్రికెటర్ అయిన డాన్ బ్రాడ్‌మాన్ సరసన నిలిచాడు.యశస్వి కంటే ముందు బ్రాడ్‌మాన్ 8 మ్యాచ్‌ల్లో 1210 రన్స్ చేసి.. ఈ లిస్ట్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ఇక జైస్వాల్(971) రెండో స్థానంలో ఉండగా.. సచిన్, కోహ్లీ ఆ తర్వాత వరుసలో ఉన్నారు. అటు ఇంగ్లాండ్‌పై ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన కోహ్లీ(655) సరసన చేరాడు జైస్వాల్.ఇక చివరి టెస్టులో జైస్వాల్ ఈ రికార్డు బద్దలుకొట్టి.. 700కిపైగా స్కోర్ సాధించిన గవాస్కర్ సరసన చేరే అవకాశాలు లేకపోలేదు. ఒకవేళ కుదిరితే.. గవాస్కర్ రికార్డును సైతం బద్దలు కొట్టే ఛాన్స్ ఉంది జైస్వాల్. ఈ రన్ మిషన్.. టీమిండియాకు మరో గంగూలీ రూపంలో దొరికేశాడు.

శరవేగంగా గేమ్‌ఛేంజర్ నిర్మాణం

మార్చి 27న రానున్న అప్‌డేట్



స్టార్స్ బర్త్‌డే వేడుకలు అంటే అభిమానుల కోలాహలం మామూలుగా ఉండదు. అదే రోజు అభిమానులకు తమ చిత్రాల అప్‌డేట్‌లతో ట్రీట్ ఇస్తుంటారు స్టార్ హీరోలు. ప్రచార చిత్రాలు, ఫస్ట్ లుక్, గ్లింప్స్, సింగిల్స్ పేరుతో రకరకాల అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతుంటారు. మార్చి నెలలో రామ్‌చరణ్ పుట్టినరోజు వస్తోంది. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న చిత్రాలకు సంబంధించి హంగామా షురూ కానుంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'గేమ్ ఛేంజర్' నుంచి తాజా అప్‌డేట్ రానుందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. దసరా లేదా దీపావళి పండుగల సమయంలో విడుదల చేసే అవకాశం ఉందని నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఎప్పుడనే విషయంపై చరణ్ పుట్టినరోజున స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్' చిత్రానికి సంబంధించి పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమా గేమ్ ఛేంజింగ్ మూమెంట్ కానుందని, 'ఇందులో రామ్‌చరణ్ మాస్, క్లాస్, రగ్డ్, అఫీషియల్ ఇలా ఒక మనిషి జీవితంలో ఎన్ని రకాలుగా ఉండగలడో అన్ని రకాలుగా ఈ చిత్రంలో కనిపిస్తాడు' అని రచయిత సాయి మాధవ్ బుర్రా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో క్లిప్ ట్రెండ్ అవుతోంది. మరో నటి కారుణ్య గేమ్ ఛేంజర్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ డ్రామాకి సంబంధించిన అప్‌డేట్‌ల కోసం రామ్‌చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న గేమ్ ఛేంజర్ సినిమాను విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుందట. కాగా కియారా అద్వానీ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు? పాటకి ఆస్కార్ వచ్చిన తర్వాత, రామ్ చరణ్ తేజ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ కి వెళ్ళింది. అందుకే శంకర్ కూడా చరణ్ సినిమాని ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేశాడు. మొత్తానికి భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బరువైన ఎమోషన్స్ తో పాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉండబోతున్నాయి.

ప్రియుడితో అక్ష ప్రేమపెళ్లి



'యువత', 'రైడ్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అక్ష పార్దసాని పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడితో ఏడడుగులు వేశారు. బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కౌశల్‌ని ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. గతేడాది వీరి నిశ్చితార్థం జరగ్గా.. ఫిబ్రవరి 26న గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఫొటోలను షేర్ చేసిన అక్ష.. 'మా ప్రార్థనలు ఫలించాయి. మేమిద్దరం ఒక్కటయ్యాం. దేవుడి దయతో పాటు మా ఇరు కుటుంబాల ఆశీర్వాదాలు మాకెప్పుడూ ఉంటాయి' అని ఇన్ స్టాలో క్యాప్షన్ పెట్టారు. దీంతో నెటిజన్లు, సెలబ్రిటీలు నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. వీరి వివాహంలో పెళ్లి కొడుకు ఎంట్రీ ఫన్నీగా ఉండడంతో నెటిజన్లు సరదా కామెంట్స్ పెడుతున్నారు. కౌశల్ సినిమాటోగ్రాఫర్ కావడంతో మండపానికి కెమెరా క్రేన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. దీంతో ఈ వీడియోలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కెమెరా మ్యాన్ అనిపించుకున్నావ్', 'డిఫరెంట్ థాట్ ఇది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. చిన్నతనంలోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన అక్ష.. ఇప్పటి వరకు 75కు పైగా వాణిజ్య ప్రకటనల్లో నటించారు. సినిమాలపై ఆసక్తితో 2004లో 'ముసాఫిర్' అనే చిత్రంతో బాలనటిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. మలయాళ చిత్రం 'గోల్'తో హీరోయిన్‌గా పరిచయమైంది. తెలుగులో 'యువత', 'రైడ్', 'కందిరీగ', 'బెంగాల్ టైగర్', 'డిక్టేటర్', 'రాధా' వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. దక్షిణాది లో మొత్తం 16 కు పైగా సినిమాల్లో నటించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో పలు వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నారు.

మహాభారతంతో మొదలు కానున్న కల్కి కథ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000 సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు. ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం

రాడిసన్‌కు వెళ్లిన మాట వాస్తవమే : క్రిష్

టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో పలువురు సినీ ప్రముఖుల పేరు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే హీరోయిన్ కుషిత కళ్ళపు చెల్లెలు లిషి గణేష్ పేరు వెలుగులోకి వచ్చింది. తాజాగా టాలీవుడ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పేరు కూడా తెరపైకి వచ్చింది. రాడిసన్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ కొకైన్ విక్రయించిన అబ్బాస్ అలీపై కూడా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద అనే వ్యక్తితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివేకానంద నిర్వహించిన పార్టీలో దర్శకుడు క్రిష్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా క్రిష్ పేరు ఉన్నట్లు తేలింది. అయితే దీనిపై క్రిష్ స్పందించారు. 'నేను ఆ హోట్‌లకు వెళ్లిన మాట నిజమే. స్నేహితుల్ని కలవడానికి మాత్రం వెళ్లాను. సాయంత్రం అరగంట ఉండి 6.45 నిమిషాలకు నేను హోటల్ నుంచి బయటకు వచ్చేశాను. ఈ విషయం పోలీసులు కూడా తెలియజేశాను. దీనిపై నన్ను ఒక స్టేట్‌మెంట్ అడిగారు అని క్రిష్ తెలిపారు. అయితే టాలీవుడ్ తారల డ్రగ్స్‌పై పోలీసులు దృష్టి సారించడం కలకలం రేపుతోంది. ఎప్పుడు ఎవరి పేరు బయటకు రానుందో అని ఉత్కంఠగా ఉంది.

ఎలాంటి మోహమాటం లేదు

రుహానీ శర్మ

రుహానీ శర్మ తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట, నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంధవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగారంగ ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించండం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహానీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితం అంతకుమించి అనేలాంటి ఫొటోలను షేర్ చేయగా ఆ ఫొటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28 ఫిబ్రవరి 2024

తెనాలిలో రామాచార్యులు విగ్రహావిష్కరణ

తెనాలి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : బిజెపి అగ్రనేత, అర్చక ఉద్యమ పితామహుడు దివంగత తమిరిశ రామాచార్యులు కాంస్య విగ్రహావిష్కరణ తెనాలి ట్యాంక్ బండ్ పై ఆయన తనయుడు డాక్టర్ అనంతాచార్యులు నేతృత్వంలో మంగళవారం వైభవంగా జరిగింది. త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి రామాచార్యులు విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. టుబాకో బోర్డు మాజీ చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్యకుమార్, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, మేడూరి శ్రీనివాసమూర్తి, డాక్టర్ దక్షిణామూర్తి, పార్టీ నేతలు స్వరూపరాణి, పాటిబండ్ల రామకృష్ణ, వనమా పూర్ణ చంద్రరావు, నరేంద్ర కుమార్, అర్చక సంఘం నేత ఆత్రేయ బాబు తదితరులు ప్రసంగించారు. రామాచార్యులు నీతి నిజాయితీ, వ్యక్తిత్వం కల నిరాడంబరుడు అని వక్తలు కొనియాడారు.

ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి

- లేదంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాలి: హరీష్

హైదరాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి) : కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకంను ఉచితంగా అమలు చేయాలని, లేదంటే మోసపూరిత హామీ ఇచ్చినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో హరీష్ రావు ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'హామీల అమలుపై మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. అధికారంలోకి రాగానే, ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేస్తామని, ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పి.. ఫీజు వసూలు చేసేందుకు సిద్ధమైంది. నో ఎల్ఆర్ఎస్ – నో బీఆర్ఎస్ అంటూ గతంలో ప్రజలను రెచ్చగొట్టి.. ఇప్పుడు ఫీజు వసూలు చేస్తామనడం కాంగ్రెస్ నేతల మోసపూరిత మాటలకు నిదర్శనం. కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గతంలో మేం చేసిన ప్రకటనలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్‌ను ఎలాంటి ఫీజులు లేకుండా అమలు చేయాలి'అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

మార్చి 17లోపు హామీలు నెరవేర్చకపోతే..
కాంగ్రెస్ పార్టీని బొందపెడతాం

- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) : కాంగ్రెస్ హచ్చిన హామీలపై ఉద్యమించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...కేసిఆర్ గొప్పతనం గుంపు మేస్త్రి పనితనాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చి వంద రోజులు కావస్తున్నా వాటిని అమలు చేసే దిక్కే లేదని ధ్వజమెత్తారు. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ నోరు మెదపడం లేదన్నారు. మార్చి 17తో వంద రోజులు పూర్తి అవుతాయని, అప్పుడు కాంగ్రెస్ బొంధలు తొవ్వడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చి ఒక నోటిఫికేషన్ వేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ ఉద్యోగాలను భర్తీ చేస్తూ ఆ ఉద్యోగాలన్ని తామే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ హయాంలో రైతుబంధు కోసం రైతులు ముఖాలు చూసుకునే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంట్ కోతలు, తాగునీటి బాధలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని భర్తీ చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. కేసిఆర్ తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో శాశ్వతంగా నిలిచారని, చరిత్ర పుటల్లో ఉంటారన్నది రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ ను బీఆర్ఎస్ పార్టీని వంద మీటర్ల లోతులో బొంద పెడతామని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ముచ్చటే లేదన్నారు. కాంగ్రెస్ కు అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలు, రైతులు తప్పు చేశామన్న భావనను బహిరంగంగా వ్యక్తపరుస్తున్నారని అన్నారు. తెలంగాణ సాధన కోసం 14 ఏళ్ల పాటు వంద కిలోమీటర్ల స్పీడ్ తో ఉద్యమించి తెలంగాణను సాధించుకున్నామని అన్నారు. కేసిఆర్ నాయకత్వంలో 14 ఏళ్లు ఉద్యమం చేశామన్నారు. సాగు, తాగునీరు, సంక్షేమం, అభివృద్ధి, సూపరిపాలనను అందించిన చరిత్ర కళ్ళ ముందు ఉందన్నారు. అడ్డిమార్ గుడ్డి దెబ్బలతో ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా హామీలు ఇచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తీసుకొస్తానన్న మార్పు ఇదేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కనీసం మిషన్ భగీరథను సక్రమంగా నిర్వహించే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. అధికారంలోకి వస్తారని కాంగ్రెస్ నాయకులే అనుకోలేదని చెప్పారు. అందుకే ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చారని అన్నారు. కృష్ణా జలాలు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించని బీజేపీ, కాంగ్రెస్ లకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత లేదన్నారు. కోటి 24 లక్షల గ్యాస్ కనెక్షన్లు రాయితీ కల్పించాలని, కోటి 5 లక్షల మీటర్ల కనెక్షన్లు ఉన్న ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నారు. అప్పుడేమో ఫ్రీ కరెంట్ అన్నారని, ఇప్పుడేమో కొందరికే అంటున్నారని ఎద్దేవా చేశారు. మహిళలకు చేయూత పథకం కింద రూ.2500 రూపాయలు ఇవ్వాలన్నారు. అధిష్టానం కనుసన్నల్లో ఉండే గంగిరెద్దు ఎంపీలు కావాలా...హక్కుల కోసం గర్జించే కెసిఆర్ సారాధ్యంలోని ఎంపీలు కావాలో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎన్నికలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన ప్రభుత్వంతో పోరాడుతామని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేద్దామని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో గెలిచేందుకు కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని ఎన్నికలకు సన్నధం చేయాలని కేటీఆర్ కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించాలని ఉద్యమకారులు కేటీఆర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, ఆర్కేపురం గాంధీ, ఎమ్మెల్సీ యెగ్గం మల్లేశం, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, వంగెటి లక్ష్మారెడ్డి, దండెం రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీలు పి.కృపేష్, నర్మదా, యాచారం జెడ్పీటీసీ చిన్నోల్ల జంగమ్మ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాముడిని అవమానిస్తే ఊరుకుంటామా ?

- మంత్రి పొన్నం తీరుపై మండిపడ్డ బండి సంజయ్

సిద్దిపేట,ఫిబ్రవరి27(జనంసాక్షి) : తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల వేడి కనిపిస్తోంది. ప్రధాన పార్టీలైనా బీజేపీ, కాంగ్రెస్ పోటాపోటీగా విమర్శలు గుప్పించుకుంటున్నాయి. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య సవాల్, ప్రతి సవాల్‌గా రాబోయే లోక్‌సభ ఎన్నికలు నిలుస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కరీంనగర్‌లో ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్ సునాయాసంగా గెలుస్తుందని, తానే దగ్గరుండి గెలిపిస్తానని మంత్రి పొన్నం అన్నారు. బండి సంజయ్‌ను ఓడగొడతానని పొన్నం సవాల్ విసిరారు. బండి సంజయ్ పొన్నంకు ప్రతి సవాల్ విసిరారు. ఈసారి కూడా తానే గెలుస్తానని, తాను గెలుస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామాకు సిద్ధమా అని బండి సంజయ్ ప్రతి సవాల్ విసిరారు. నా విశ్వాసాలతో రాముడు పేరిట పార్లమెంట్ ఎన్నికల్లో నిలబడతా, నువ్వు నీ వాదనతో నీ అభ్యర్థిని నిలబెట్టు. నేను ఎంపీ ఎన్నికల్లో ఓడితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మళ్లీ రాముడు, హిందూ ధర్మం గురించి మాట్లాడా. ఒకవేల నువ్వు ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటావా.? నేనేక్కడ తప్పు మాట్లాడలేదు. వాల్లది వాల్లు.. వాళ్ల అమ్మని అవమానించుకుంటున్నారు. వాళ్ల అమ్మకి పాదాభివందనం కూడా చేస్తాం. ఆపితే అగే వాళ్లం కాదు.. ఉరుకునే వాళ్లం కాదు. నేను నా వ్యాఖ్యలకు వందశాతం కట్టుబడి ఉన్నా అని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 17కు 17 స్థానాలు గెలవడం ఖాయం. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ హవా కొనసాగుతున్నది. కరీంనగర్ అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధం. మా ప్రభుత్వం 27 మంది బీసీలను మంత్రులను చేసింది. రేషన్ బియ్యం కూడా నేరుగా లబ్దిదారులకు ఇచ్చే విధానాన్ని తీసుకురావాలని మోదీని కోరారు. ప్రజాహిత యాత్ర ఎవరికి వ్యతిరేకం కాదు. రాముడు, తల్లి అంశాలపై కాంగ్రెస్‌ది అనవసర రాద్దాంతం. బీఆర్ఎస్ ఇదే విధానం అవలంభించి ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుంది. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరిస్తున్నాం అని బండి సంజయ్ పేర్కొన్నారు.

పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదు

- నీ సవాలుకు పొన్నం కాదు, నేను స్వీకరిస్తున్నా..
- కరీంనగర్ పార్లమెంట్‌లో ఓటమి భయంతో మాట్లాడుతున్నావ్
- రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు సరికాదు...
- క్షమాపణ చెప్పకుంటే ఊరుకునేది లేదు
- ఏఐసీసీ జాతీయ ఓబిసి కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) : మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదని ఏఐసీసీ జాతీయ ఓబిసి కోఆర్డినేటర్ రుద్ర సంతోష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి తెచ్చిన బహుజన వర్గాల బిడ్డ పొన్నం ప్రభాకర్ అన్న గురించి మాట్లాడే స్థాయి నీది కాదు బండి సంజయ్ అని రుద్ర సంతోష్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో విరజిల్లుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో, అత్యంతగా ప్రజలతో మమేకమౌతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ని చూసి ఓర్వక పోవడం బండికి సిగ్గుచేటన్నారు. అలాగే మధ్యే 'బిసి కుల గణన" పై అసెంబ్లీలో తీర్మానం చేయదాంతో బిసిల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి శ్రీ పొన్నం ప్రభాకర్ అని చెప్పుకొచ్చారు. వారి గురించి మాట్లాడే స్థాయిగాని, సవాలు చేసేంత శక్తి కానీ నీది లేదు. నీ స్తోమత కూడా అది కాదు. గల్లీల్లో తిరిగిన వ్యక్తివి కుల, మతాలను రెచ్చగొట్టి ఢిల్లీ కి వెళ్ళగానే కండ్లు మీదికి పోయినట్టు మాట్లాడుతున్నావ్ బండి సంజయ్. అధిష్టానం గనుక ఆదేశిస్తే, నిన్ను ఓడించి మా కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల సత్తా చూపుతామని అన్నారు.

కాంగ్రెస్ నుంచి ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదు

- వస్తే తగు విధంగా స్పందిస్తానన్న ప్రభాకర్

హైదరాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి) : తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి నుంచి తనకు ఎలాంటి లీగల్ నోటీసులు రాలేదని మాజీ బీజేపీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... తనకు ఎలాంటి నోటీసులు అందలేదన్నారు. నోటీసులు అందితే న్యాయవాదులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. లీగల్ సెల్ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని ఆరోపణలు చేస్తున్నారని.. వాటికి నిజాలు చూపెట్టాలన్నారు. బీజేపీ పరువును కించపరిచేలా కాంగ్రెస్ ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ లీగల్ సెల్ రంగంలోకి దిగబోతోందన్నారు. తెలంగాణలో రెవెన్యూ, ఇరిగేషన్, ఐటి పరిశ్రమ శాఖలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోపించిందన్నారు. ఇరిగేషన్ శాఖ, పురపాలక శాఖలో అక్రమాలు బయటకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో అవినీతి యదేచ్ఛగా నడుస్తోందని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఇంచార్జ్‌లు మానిక్ రావ్ ఠాక్రే, మాణిక్యం ఠాగూర్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేశారన్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఒక్కరోజు కూడా వారిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో సూట్‌కేసులు , బ్రీఫ్ కేసులు నడుస్తున్నాయని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారు.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 56 పరీక్షా కేంద్రాలు

- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్ల మూసివేత

కరీంనగర్,ఫిబ్రవరి27(జనంసాక్షి) : కరీంనగర్ జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 28న ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలతో ప్రారంభమై మార్చి 16వరకు జరిగే పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌ను అమలు చేయడంతోపాటు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్ష ముగిసే వరకు మూసివేస్తారు. ఎలాంటి పొరపాట్లు, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒక డీఈసీ స్క్వాడ్, ఒక హెపీసీ స్క్వాడ్, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్, పోలీసు, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ల నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, మోడల్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 33,549 మంది ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 16,590 మంది ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాస్తుండగా 16,959 మంది విద్యార్థులకు సెకండ్ ఇయర్ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 56 మందిని చీఫ్ సూపరింటెండెంట్లను, 56 మంది డిపార్టుమెంట్ అధికారులను నియమించారు. ఉదయం 8.15 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతిస్తారు.. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించరు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇద్దరు ప్రిన్సిపాల్స్, ఒక జూనియర్ లెక్చరర్, ఒక హెచ్‌పీసీ మెంబర్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ పరీక్షలను నిరంతరం పర్యవేక్షిస్తుంది. ఇన్విజిలేటర్లుగా జూనియర్ కళాశాలల లెక్చరర్లతోపాటుగా 170 మంది జిల్లా విద్యాశాఖ నుంచి ఉపాధ్యాయులను నియమించారు. జిల్లా కేంద్రంలో 35 పరీక్షా కేంద్రాలు,, ఇతర ప్రాంతాల్లో 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే ఈసారి జరిగే ఇంటర్మీయట్ పరీక్షలకు దాదాపు రెండు వేల మంది విద్యార్థులు పెరిగారు.ఏడు పరీక్షా కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించింది. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని డిఇవో జగన్‌మోహన్ తెలిపారు కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ, విద్యా శాఖ, ఎన్‌పీడీసీఎల్, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగేందుకు, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం జరుగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. టెలి మానస్ అనే కార్యక్రమం ద్వారా బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సైకాలజిస్టులను ఏర్పాటు చేసింది. విద్యార్థులు టోల్‌ఫ్రీ నంబర్లు 14416, 1800-914416కు ఫోన్ చేస్తే సలహాలు, సూచనలు ఇస్తారు. హాల్ టికెట్లలో ఏమైనా తప్పులుంటే డీఐఈవో కార్యాలయంలో సంప్రదించాలి.

కర్నాటకతో మాట్లాడి నీటిని విడుదల చేయించాలి

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన

నల్లగొండ,ఫిబ్రవరి27(జనంసాక్షి) : గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోనే ఆల్‌టైమ్ అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని.. ప్రస్తుతం దురదృష్టవశాత్తు వర్షాలు లేవని.. తీవ్ర వర్షాభావ పరిస్థితులు వచ్చాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్గొండలోని నివాసంలో ఆయన మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ కింద, ఏఎంఆర్‌పీ, ఆయకట్టు కింద క్రాఫ్ హాలీడేలు ప్రకటించారని.. కొందరు అన్నదాతలు బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటాయని.. బావులు ఎండిపోయాయన్నారు. పొట్ట దశలో ఉన్న పంటలు అన్ని ఎండిపోతున్నాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. తెలంగాణ కాంగ్రెస్ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే 15 టీఎంసీలు నీటిని తరలించి.. ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కర్ణాటకతో మాట్లాడాలని.. పంటలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మార్చి తర్వాత తెలంగాణలో మంచినీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ÷రాజకీయ పార్టీలు ప్రజల బాధలను ముందుగానే అర్థం చేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నడుం బిగించి వెంటనే సాగు నీటిని విడుదల చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా ఎవరిని నిలబెట్టినా సహకారం అందిస్తానన్నారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమేనని.. సమన్వయంతోనే పని చేస్తేనే ఫలితాలు వస్తాయన్నారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను పార్టీ నిర్ణయిస్తుందని.. ఎవరు గెలిచే అవకాశం ఉంటే వారికే టికెట్లు ఇస్తారన్నారు.

వైకాపా నుంచి ప్రాణహాని ఉంది

- రక్షణ కల్పించాలని రేవంత్ సర్కార్‌కు దస్తగిరి వినతి
- వచ్చే ఎన్నికల్లో పులివెందుల నుంచి పోటీచేస్తానని వెల్లడి
- కేసులో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరు

హైదరాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి) : ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పులివెందుల నుంచి పోటీ చేస్తానని.. సీఎం జగన్‌ను ఢీకొడతానని వివేకా కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి సవాలు చేశారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దస్తగిరి అప్రూవర్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇటీవలే ఆయన బెయిల్ పైన విడుదల అయ్యారు. ఈ కేసు విచారణలో భాగంగా హైదరాబాద్ లోని నాంపల్లి కోర్టుకు దస్తగిరి హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వం నుంచి తనకు ప్రాణహాని ఉందని చెప్పారు. ఏపీలో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు సంచలనాత్మకం అయినదని, దాన్ని నీరుగార్చేందుకు ప్రభుత్వం తనను ప్రలోభాలకు గురి చేస్తుందని దస్తగిరి ఆరోపించారు. తనను భయభ్రాంతులకు గురిచేయాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిం చిందని దస్తగిరి అన్నారు. జగన్ మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, మనోహర్ రెడ్డి అందరూ తనను బెదిరించిన వారిలో ఉన్నారని అన్నారు. వివేకా కేసులో సీబీఐ దర్యాప్తు అధికారి రాం సింగ్ పై తప్పుడు ఆరోపణలు చేసేలా తనపై ఒత్తిడి చేశారని అన్నారు. వివేకా కేసు విషయంలో ఏపీలో రాజకీయంగా వైసీపీపై ఎఫెక్ట్ పడుతుంది కాబట్టి.. ఓట్లు పడని పరిస్థితి ఉంటుందని అన్నారు. అందుకే కేసు నీరుగార్చేందుకు.. తనకు రూ.20 కోట్ల డబ్బులు ఆశ చూపారని దస్తగిరి ఆరోపించారు. దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్య రెడ్డి ఓ డాక్టర్ తరహాలో జైలులోనికి ప్రవేశించి తనను ప్రలోభాలకు గురిచేశారని అన్నారు. నాంపల్లిలోని సీబీఐ కోర్టుకు వచ్చారు. తనను అరెస్టు చేయాలని ఆర్డర్స్ వచ్చాయని.. అందుకు నాంపల్లి కోర్టుకు వచ్చి రీకాల్ పిటిషన్ వేశానని అన్నారు. న్యాయమూర్తి కూడా దాన్ని అంగీకరించారని దస్తగిరి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి తనకు సెక్యూరిటీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని దస్తగిరి కోరారు. మార్చి 12కు కేసు వాయిదా పడినందున అప్పుడు మళ్లీ కోర్టుకు వస్తానని అన్నారు. యర్రగుంట్ల, వేముల పోలీసులు పెట్టిన అట్రాసిటీ, దాడి కేసుల్లో బెయిలు మంజూరు కావడంతో జైలు నుంచి దస్తగిరి బయటకు వచ్చారు.

కెటిఆర్ డిజాస్టర్ రాజకీయ నేత : బండ్ల

హైదరాబాద్,ఫిబ్రవరి27(జనంసాక్షి): కేటీఆర్ రాజకీయ పరంగా డిజాస్టర్ అని కాంగ్రెస్ నేత, సినీ నిర్మాత బండ్ల గణేశ్ పేర్కొన్నారు. వందల యూ ట్యూబ్ ఛానెల్స్ పెట్టి రేవంత్‌ని తిట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ కాల్ చేస్తే ఆ పార్టీ అభ్యర్థులు పారిపోతున్నారన్నారు. మేం ఆరు గ్యారంటీలతో పాటు స్వేచ్ఛ అనే 7వ గ్యారెంటీ ఇచ్చామన్నారు. మీ హయాంలో ముఖ్యమంత్రికి చెప్పు చూపిస్తే ఎన్‌కౌంటర్ చేయించే వాళ్లని.. రాళ్లతో కొట్టి చంపించే వాళ్లన్నారు. కేటీఆర్‌ని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తే 3 సీట్లు కూడా రాకపోయేవని బండ్ల గణేశ్ అన్నారు. ఈ మేరకు బండ్ల గణేశ్ మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రెచ్చిపోయారు. గాంధీ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తండ్రి పేరు అడ్డు పెట్టుకునే కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారన్నారు. కేసీఆర్ కొడుకుగా తప్ప కేటీఆర్‌కి ఏ గుర్తింపూ లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పోరాట యోధుడని.. బీఆర్ఎస్ పెట్టిన చిత్ర హింసలు, మానసిక క్షోభను అధిగమించి మరీ ముఖ్యమంత్రి అయ్యారని బండ్ల గణేశ్ పేర్కొన్నారు. కేటీఆర్ చుట్టూ వైపై లాగా ఈగో ఉంటుందన్నారు. రేవంత్ సీఎం కావడంతో కేటీఆర్ భాధపడుత